# అన్నమాచార్యుల ఆధ్యాత్మ సంకీర్తనల్లో

# ఆత్మనివేదన

వేములకొండ విజయవల్లీదేవి

యమ్. ఫిల్. డిగ్రీకోసం తెలుగు విశ్వవిద్యాలయమునకు
సమర్పింపబడిన లఘు సిద్ధాంత వ్యాసము

1988

## అ ం కి త ం

సప్తగిరులపై అవతరించి పిలిచిన పలికే నా ఆరాధ్య దైవమైన పద్మావతీ సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి పాదారవిందాలకు నా ఈ వ్యాసరచన అంకితం.

—విజయవల్లీదేవి.

## హామీ పత్రము

"అన్నమాచార్యుని ఆధ్యాత్మ సంకీర్తనలో ఆత్మనివేదన"
అనే లఘు సిద్ధాంత వ్యాసాన్ని నేనే స్వయంగా వ్రాశాను,
దీన్ని ఏ యితర పట్టంకోసంగాని, డిప్లొమాకోసంగాని,
మరేయితర బిరుదుకోసంగాని యింతకు ముందు ఏ
విశ్వవిద్యాలయానికీ, ఏ యితర సంస్థలకీ సమర్పింప
లేదని యిందు మూలంగా తెలియజేస్తున్నాను.

— వేములకొండ విజయవల్లీదేవి.

## ధ్రు వీ క ర ణ

ఈ లఘు సిద్ధాంత వ్యాసాన్ని కుమారి వేములకొండ విజయవల్లీదేవి నా పర్యవేక్షణలో రచించారనీ, ఈ పరిశోధన ఆమె స్వయంకృషి ఫలితమేననీ, ధ్రువీకరిస్తున్నాను.

3-11-1988

రాజమండ్రి

పర్యవేక్షకులు


Dr. P. Leelavathamma,
M. A., Ph. D.
Lecturer, Telugu University.
RAJAHMUNDRY-533 103.
East Godavari Dist-(AP)

## కృతజ్ఞతలు

ఈనాటి నా ఈ ఉన్నతస్థితికి కారకులైన తల్లిదండ్రులకు ముందుగా నా కృతజ్ఞతలు. ఎం.ఫిల్. చేయడానికి అవకాశమిచ్చిన తెలుగు విశ్వవిద్యాలయ కులపతులు శ్రీ దోనప్పగారికి, కుల సచివులు శ్రీ టి.డి. ప్రసాదరావుగారికి, పీఠాధ్యక్షులు ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావుగారికి, నా అభిరుచిమేరకు అన్నమాచార్య సంకీర్తనలపై పరిశోధనాంశాన్ని నిర్ణయించి, మార్గదర్శకత్వం నెరపిన డా. వేన్నా లీలావతమ్మగారికి,

నా పరిశోధనాకాలంలో తగిన సలహా సూచనలిచ్చి ప్రోత్సహించిన డా.ఆర్.తిరుమలరావుగారికి,

క్షేత్ర పర్యటనకోసం వేంకటేశ్వరా విశ్వవిద్యాలయానికి వెళ్ళినప్పుడు విషయవిభజనలో తమ అమూల్య సలహాలనందించిన డా. సర్వోత్తమరావుగారికి,

పరిశోధనలో తగు సలహాల నిచ్చిన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రీడర్‌గా పనిచేస్తున్న డా. మలయవాసినిగారికి, తిరుపతి అన్నమాచార్య ప్రాజెక్టులో పనిచేస్తున్న డా.కేసర్ల వాణిగారికి,

నా పరిశోధనకు అవసరమైన గ్రంథసౌకర్యాన్ని కల్పించిన తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయాధికారిణి శ్రీమతి తారాబాయిగారికి, అసిస్టెంట్ శ్రీ రాజుగారికి, ఇతర విశ్వవిద్యాలయ సిబ్బందికి

నా పరిశోధనలో ఉపకరించిన ఆయా గ్రంథాలయ రచయితలకు, కోరిన వెంటనే ఆత్మనివేదనమీద తమ అభిప్రాయాలనిచ్చిన విజయనగరం మహారాజా కళాశాల అధ్యాపకులు డా. వెంకటాచారిగారికి, సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పేరాల భరతశర్మగారికి,

తమ పుస్తకాలనిచ్చి సహకరించిన శ్రీ ముదివర్తి కొండమాచార్యులుగారికి, డా. ఆచార్య భావనగారికి, అభినయా ఆర్ట్స్ అకాడమీవారికీ,

ఇంకా పరిశోధనలో నాకు అన్ని విధాల సహకరించిన మిత్రులు ఎందరో — వారందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| I | ఉపోద్ఘాతం | 1 | 5 |
| 1.1 | పదశబ్ద నిర్వచనం | | |
| 1.2 | పదకవిత్వం ఆవిర్భావం | | |
| 1.3 | పదకవులు | | |
| 1.4 | పదకవుల్లో ఆత్మనివేదన ఎక్కువగా ఉండడానికి అవకాశాలు. | | |
| II | అన్నమాచార్యుని జీవితచరిత్ర | 6 | 11 |
| 2.1 | అన్నమాచార్యుని జననం - బాల్యం | | |
| 2.2 | తిరుపతియాత్ర - వివాహం | | |
| 2.3 | రాజాశ్రయం | | |
| 2.4 | అన్నమయ్య సంతతి - సాహిత్యసేవ | | |
| III | ఆత్మనివేదన - వివరణ | 12 | 20 |
| 3.1 | ఆత్మనివేదన - నిర్వచనాలు - అభిప్రాయాలు | | |
| 3.2 | ఆత్మనివేదన - వైవిధ్యం | | |
| 3.3 | ఆత్మనివేదన - లక్షణాలు | | |
| IV | అన్నమాచార్యుల అధ్యాత్మ సంకీర్తనల్లో ఆత్మనివేదన | 21 | 118 |
| 4.1 | వైయక్తిక ఆత్మనివేదన | | |
| 4.1.1 | స్వవిషయాలపట్ల ఆత్మనివేదన | | |
| 4.1.2 | సన్నివేశపూర్వక ఆత్మనివేదన | | |
| 4.1.3 | ఆత్మనిందాపూర్వక ఆత్మనివేదన | | |

సమాజంపట్ల ఆత్మనివేదన

సమాజాన్ని గూర్చి ఆవేదన

సమాజాన్నిగూర్చి భగవంతునికినివేదించటము

సమాజంకొరకు భగవంతుని ప్రార్థించటం

సమాజానికి ఉద్బోధకావించటము

అన్నమయ్య ఆధ్యాత్మ సంకీర్తనలో ఆత్మనివేదనా పద్ధతులు 119 141

సింహావలోకనం 142 145

ఉపయుక్త గ్రంథాలు.

# ఉపోద్ఘాతం

## ఉ పో ద్ఘా త ం

1. పదశబ్ద నిర్వచనం:-

పదశబ్దానికి 'పద్యగతౌ పద్యతే అనేనఇతిపదమ్' అని వ్యుత్పత్తి. అంటే పొందబడింది అని ఈ శబ్దానికి అర్థం.

'పదం వ్యవస్థితి త్రాణస్థాన లక్ష్మాంఘ్రి వస్తుష్వ' అని అమరంలో చెప్పబడింది. పదశబ్దానికి చిహ్నం, కళాస్థానభేదం, అడుగు, వస్తువు, ఉద్యోగం, రక్షణ అనే అర్థాలున్నాయి. పాదం, పద్యపాదం, అడుగుపెట్టిన గుర్తు, వాక్యం, సుబంత తిఙంతాలు, అనే అర్థాలను సూర్యారాయాంధ్ర నిఘంటువు పేర్కొన్నది.

'అర్థయుతమైన అక్షరాలతోకూడింది పద'[1] మని భరతుని నిర్వచనం.

2. పదకవిత్వం, ఆవిర్భావం:-

కవిత్వం మార్గ, దేశి అని రెండు విధాలు. అందులో దేశివిభాగమైన మధుర కవితారీతిలో చేరింది పదకవిత. పదం అంటే సామాన్యార్థంలో పాట అనే వాడుక.

పదకవితలు చాలవరకు భక్తిభావాన్ని ప్రతిపాదిస్తాయి. పదకవితల్లో కవుల ఆత్మీయత ప్రతిబింబిస్తుంది. పదకర్తలు తమ ఆనందాన్ని, వేదనను ఎటువంటి ఒత్తిడి లేకుండా వెల్లడించడానికి పదాలు మంచి సాధనాలని చెప్పవచ్చు.

పదసాహిత్య ఆవిర్భావాన్నిగూర్చి కె. రామలక్ష్మి ఆరుద్రగారు —

"ఏ సజీవనాగరిక సమాజంలోనయినా పాటే ముందు ప్రభవిస్తుంది. తరువాత తెలివి పెరిగిన కట్టడి కవిత్వం పుట్టుకొస్తుంది. ఏమీ తెలియని అనాగరిక సమాజంలోని జనంకూడ పాటలుకట్టి పాడుకోగలరు. ఏకాంతంలోనూ, గుంపులోనూకూడా పాటలు పాడుకోవడం మానవ సహజం. కూనిరాగంతీయని మనిషి ఉండడు! ఈవిధంగా సామాన్య జనులలోనుండి ఉద్భవించింది పదసాహిత్యం"[2] అని తెలియజేశారు.

---

1. నాట్యశాస్త్రం - అధ్యాయం-32.
2. తెలుగుపాట - అన్నమయ్యబాట - సప్తగిరి- జనవరి 1982 — పుట.17.

3. పదకవులు:-

ఈ పదసాహిత్యాన్ని కవితాప్రక్రియగా స్వీకరించి నిద్రాణమైఉన్న మానవ సమాజాన్ని మేల్కొలిపి ప్రజల్లో కొత్త చైతన్యాన్ని కలిగించి వారిని సత్యమైన, శాశ్వతమైన లక్ష్యం వైపు పురోగమించేటట్లు చేసేవారే పదకవులు. అలాంటి కవుల రచనల భావాల్లో వారికి తెలియకుండానే జాతీయమైన, సార్వజనీనమైన అంశాలు చోటుచేసుకొంటాయి. ఆంధ్రావనిలో అవతరించిన అలాంటి మహాకవుల్లో అగ్రగణ్యుడు తాళ్ళపాక అన్నమాచార్యులు.

డా. ఎస్. గంగప్పగారు ——

"పద్యకవిత పండితులకు మాత్రమే పరిమితమైఉన్నరోజుల్లో పదకవులు పామరులకోసం పదరచన చేశారు. పామరులు ఆడిపాడుకొనే పదాన్నే స్వీకరించి దానిని నానారీతుల ముస్తాబు చేశారు. కేవలం సాహిత్యమే అయితే ప్రజలకు దగ్గరగా వెళ్ళదు. ఆపదసాహిత్యంలో ఉన్న గీతి ప్రాధాన్యమే ప్రజలను ఆకట్టుకొంది. అంటే దాతువు, మాతువు ఈ రెండింటి సమ్మేళనమే దాని ప్రాధాన్యానికి కారణం."[3] అని తెలిపారు."

4. పదకవుల్లో ఆత్మనివేదన ఎక్కువగా ఉండడానికి అవకాశాలు:-

పదకవితలు కథాప్రధానంగా సాగే రచనలు కావు. వీటిలో వస్తువు అంటూ ప్రత్యేకంగా నిర్దేశింపబడి ఉండదు. భావానికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. అందువల్లే పదకవులు స్వేచ్ఛగా తమ రచనల్లో ఆత్మానుభవాన్ని ప్రకటించారు. పాట హృదయ స్పందనకు చిహ్నం. పదకవుల పాటలు వారి హృదయ స్పందనలే. అందుకే అంత సహజంగాను, సుందరంగాను, సుతిమెత్తని భావపరంపరల మేళవింపుగాను ఉంటాయి. కృతకభావాలు లేకపోవడం పదకవితల ప్రత్యేకత.

జానపదులు స్వచ్ఛమైన మనసుకలవారు. వారు తమ అనుభూతులను ఒకరితోఒకరు పంచుకొంటారు. ఆనందమైనా, విషాదమైనా అందరూ దాన్ని అనుభవిస్తారు. వారి ఆనందం, ఆవేదన, అనుభూతి వారి పదాల్లో గేయాలలో ప్రతిబింబిస్తాయి. పదసాహిత్యం జానపదులనుండి ఆవిర్భవించిందే కాబట్టి ఈ లక్షణాలనే కలిగి ఉంటుంది.

జానపదుల్లో అంతా ఒకే కుటుంబంలా వరుసలు కలుపుకొని ఉంటారు. కాబట్టి పెద్దలయినవారు అధికారంతో తప్పులున్న పరిస్థితులను ఎత్తిచూపి నీతులను బోధిస్తారు. ఇదే తత్త్వం పదకవుల్లోకూడా కనిపిస్తుంది. వారు తమకోసం ఆవేదన చెందుతూనే అందరి బాధ తమ బాధగానే భావిస్తారు. సమాజం మూఢాచారాలతో కులమత విభేదాలతో మగ్గిపోతున్నప్పుడు వారు చూస్తూ ఊరుకోలేరు. సమాజాన్ని ఉద్దేశించి నీతులను బోధిస్తారు. సమాజాన్ని ఉద్ధరించమని భగవంతునకు మొరపెట్టుకొంటారు. ప్రజలు ఇలాకావడానికి కారణం ఏమిటని

---

3. తెలుగులో పదకవిత - పుట.33.

ఆవేదన చెందుతారు. ఈ ఆవేదన, ఆందోళనలు వారి పదాల్లో ప్రతిబింబిస్తాయి.

శ్రవ్యదృశ్యకావ్యాలు విషయ ప్రధానమైనవి. కథకు అనుగుణంగా పాత్రలను నడిపించడంవల్ల, కవికి తన ఆత్మానుభవాన్ని వ్యక్తంచేసుకోవడానికి అవకాశం ఉండదు. కొన్ని సందర్భాల్లో పాత్రలద్వారా ఆత్మానుభవాన్ని ప్రకటించినప్పటికీ కథాపరిస్థితిని చూసుకొంటూ ఉండాలి. పూర్తిగా భావ స్వేచ్ఛ ఉండదు.

11వ. శతాబ్దంనుండి క్రీ 14వ. శతాబ్దంవరకు వెలువడ్డ కావ్యాలన్నీ పురాణాలకు, సంస్కృతకావ్యాలకు అనువాదాలు. అయినా అవి స్వతంత్ర కావ్యాలుగానే తీర్చిదిద్దబడ్డాయి. కాని వీటిలో కవి ఆత్మానుభూతి తక్కువ. దృశ్యకావ్యాలుకూడ పురాణాల్లోని ఘట్టాలను ఆధారంగా చేసుకొని రచింపబడ్డవే.

ధర్మాన్ని వ్యంగ్యంగా ఉపదేశించడం కావ్యలక్షణం. అందువల్ల శ్రవ్యదృశ్యకావ్యాల్లో ధర్మబోధ సూటిగా కాకుండా ~~స్ప~~ వ్యంగ్యంగా ఉంటుంది. 'పదం' అంటే పాదం అని అర్థంఉంది కాబట్టి దీనికి సూటిగా పాతకుల గుండెల్లోకి నడిచి వచ్చేది అనే అర్థం చెప్పుకోవచ్చు. పదం గేయరూపంలో ఉండడంవల్ల, సామాన్య విషయమైనా ఆత్మానుభవంతో జోడించడంవల్ల పదానికి ఒక విధమైన ఆర్తిచేకూరి ప్రజల హృదయాలను ఆకట్టుకొంటుంది. పదానికి ఉన్న ఈ శక్తి పద్యానికి అంతగా లేదని చెప్పవచ్చు.

డా. పాకాల వేంకట రాజమన్నార్‌గారు ఈ విషయాన్ని సమర్థిస్తూ —

"సంకీర్తనములంటే చులకనగా చూచుట కొందరి మతము. సంకుచిత దృష్టియే దానికి కారణము. సంకీర్తనములు, గేయములు ఉత్తమ ~~ఃౕ~~ సాహిత్యానికి చేరినవే. నిస్సందేహముగ కీర్తనలో ఉన్న ఏకాగ్రత ఇతర కావ్యరూపాలలో లభించదు. అందుచేతనే కీర్తన అత్యంతానందదాయకము. సంకీర్తనలో సంగీతసాహిత్యాలు మిళితమైయుండుటచే ఆకర్షణశక్తి హెచ్చు. కీర్తన హృదయ తంత్రులను స్పందింపజేయునట్లు పద్యగద్యాదులు చేయనేరవు"[4] అని 'సర్వతోముఖ ప్రతిభాశాలి - అన్నమయ్య' అనేవ్యాసంలో తెలియజేశారు.

15వ. శతాబ్దికి పూర్వం రాజ్యవ్యవస్థ పటిష్టంగా ఉండడం, రాజులు కవులను పోషించిన విధానం, నాడు కవులకిచ్చిన గౌరవం ఆ కవుల పద్యాలవల్ల తెలుస్తున్నాయి. వీటిని పరిశీలిస్తే ఆనాటికవులకు భగవంతుని ఉద్దేశించి ఆత్మనివేదన చేసుకోవలసిన అవసరం అంతగా కనబడదు. తమకేదికావలసినా వారు రాజులనే అడిగేవారు. రాజులు సమకూర్చేవారు. ఆ కాలంలో ప్రజలుకూడా అంత కష్టాలు పడినట్లుగా కనిపించరు.

---

4. చూ. స్వర్ణోత్సవ సంచిక. తి.తి.దే. ఏప్రిల్ 1984 - పుట 117.

పదకవుల కాలంనాటికి రాజులు నిర్వీర్యులయ్యారు. బలవంతులైన తురుష్కులు రాజ్యాలను ఆక్రమించడం మొదలుపెట్టారు. బలహీనులైన రాజులు సంస్థానాధీశులు తమరాజ్యాలను దక్కించుకోవడానికి తురుష్కులతో చేతులు కలపడం, వారి ఆధిక్యాన్ని అంగీకరించడం చేశారు. వారికి ధనం చెల్లించడంకోసం ప్రజలపై పన్నులు అధికంచేసి వారిని పీడించేవారు. వీటికితోడు విజృంభించిన మతోన్మాదం, వివిధకులాలమధ్య, మతాలమధ్య గల తగాదాలు, అగ్రవర్ణాల ఆధిక్యం ఇవన్నీ కలిసి మూకుమ్మడిగా పదకవుల హృదయాలను కదలించాయి. రాజు బలవంతుడైనప్పుడు రక్షణ ఇవ్వగలిగినప్పుడు ప్రజలు రాజుకు మొరపెట్టుకొంటారు. కాని కంచే చేనుమేస్తే ఏమిచేయగలరు. అందుకే పదకవులు తమ ఆవేదనను, సంకీర్తనలు లేక పదాలరూపంలో ఆ భగవంతునికి నివేదించారు. నివేదన చేయడం అంటే నైవేద్యం పెట్టడం. నిజానికి భగవంతునకు నివేదించిన ప్రసాదాన్ని భగవంతుడు తినడు. భక్తులే ఆ ప్రసాదాన్ని నలుగురితో కలసి పంచుకొంటారు. అలాగే పదకవులు చేసిన ఆత్మనివేదన భగవంతుని ఉద్దేశించినా ప్రజలందరికీ అదివర్తిస్తుంది. అంటేవారి కీర్తనల సారాన్ని గ్రహించి వారి ఆవేదనను అర్థంచేసుకొని ప్రజలు మారాలని, తమకున్న అజ్ఞానాన్ని విడిచిపెట్టాలని పదకవుల ఆకాంక్ష.

శ్రవ్యదృశ్య కావ్యాల్లో పూర్తిగా ఆత్మనివేదన లేదని చెప్పలేం. అక్కడక్కడ క్వాచిత్కంగా కొన్ని ఘట్టాలు కనిపిస్తాయి.

ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు ——

"ఆదికావ్యమైన రామాయణంలో మొత్తం కావ్యమంతా వస్తు ప్రధానమయిందయినా అందలి 'మానిషాదప్రతిష్ఠాం' అన్న మొదటి శ్లోకం మాత్రమే ఆత్మాశ్రయమయింది. వాల్మీకి హృదయాంతరాలలోనుండి ఆర్తితోకూడి వెలికివచ్చింది. రామాయణంలో అక్కడక్కడ వాల్మీకి పలికిన వాక్యాలున్నప్పటికి అవి కథానిర్వహణలో అవసరార్థం పలికినవేకాని తాను అనుభవించిన భావాన్ని వ్యక్తం చేసేవికావు"[5] అని తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

మహాభారతంలో నన్నయ పాండురాజు మరణ సందర్భంలో సత్యవతీదేవితో వ్యాసునిచేత పలికించిన "మతి (దల(పగ సంసారం బతిచంచలము"[6] అన్న పద్యంకూడ ఆత్మనివేదనా పూర్వకమయిందిగా చెప్పవచ్చు.

---

5. సాహిత్యశిల్పసమీక్ష - పుట. 193.

6. మహాభారతం - ఆదిపర్వం - పంచమాశ్వాసం - 159 పద్యం - పుట 155.

కవి శ్రవ్యకావ్యంలో కొంతసేపు కనబడి కొంతసేపు కనబడక ఉంటాడు. దృశ్యకావ్యంలో కవి తన కావ్యసృష్టి పాత్రకుల ఎదుట నిలిపి తనుమాత్రం కనబడడు. పదకవి పాత్రకుల ఎదుటే తనగోడు వెళ్ళబోసుకొంటాడు.

శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు:-

"పదకవిత విషయ ప్రధానం కాక విషయి ప్రధానమైనది. అంటే ఇతర వ్యక్తులకంటే వారి అనుభవాలకంటే తన అంతరంగ, బహిరంగానుభవాలనే ముఖ్యంగా వెలువరించేది. ఇట్టి విషయి రచనకు వర్చస్సునిచ్చేగుణం ఆర్జవం. ఆర్జవం అంటే తాను అనుభవించిన భావాలనే వెలువరించే అకృత్రిమ స్వభావం. ఇతరుల మెప్పులకో, సాంప్రదాయ సంరక్షణకో తలపడి తన మనస్సులో నిజంగాలేని భావాలను ఆరోపించుకొని రచనా వ్యాపారం సాగించే సంతపనికాదు. ఆ ఆర్జవ గుణమే వ్యవహారంలో, కవితలో, భావాలకు తీవ్రత, భాషకు పదునైన తీర్పు ఈయగలిగేది"[7] అని తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

పైన పేర్కొనబడిన విషయాలనుబట్టి ఋజుత్వమే జీవధర్మంగా బ్రతికేవారు పదకవులని చెప్పవచ్చు. వారు నిరాడంబరమైన జీవితాలను గడిపారు. అందివచ్చిన రాజభోగాలను తృణీకరించారు. భావస్వాతంత్ర్యం వారి ఆస్తి. సమాజం వారికి ఉనికిపట్టు. సామాన్య ప్రజానీకం, వారు నివసించే పరిసరాలు, ప్రకృతి వారికి వస్తువులు. ఏ అధికార చట్రంలోను బంధింపబడనందున స్వేచ్ఛావాయువులు పీలుస్తూ, ఆనంద, విషాదాలకు స్పందిస్తూ, తమ అనుభూతులను, ఆత్మానుభవాలను అలవోకగా పదాల్లో ప్రతిబింబిస్తారు. అందువల్ల శ్రవ్య దృశ్యకావ్యాల్లో కంటే ప్రభవు పదకవుల్లో ఆత్మనివేదన ఎక్కువగా ఉండడానికే అవకాశం ఉంది.

తెలుగులో మొట్టమొదట పదకవిత్వానికి పట్టంకట్టిన ఘనుడు తాళ్ళపాక అన్నమాచార్యుడు. సాహిత్యం రాజసభాంతరాళంనుండి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. అన్నమయ్య కృతులు కోటలోని రాజుకు పేటలోని ప్రజలకు సమానంగా ఆదర పాత్రమయ్యాయి. ఇందుకు అన్నమయ్య అవలంబించిన మార్గం సాహిత్యం ప్రజలకు దగ్గరచేసి ప్రజల హృదయం సాహిత్యంలో ప్రతిబింబింప చేయడం. ఇలాంటి అన్నమాచార్యుని జీవిత విశేషాలనుగూర్చి రెండవ అధ్యాయంలో తెలుసుకొందాం.

---

7. అన్నమాచార్యుని కవిత. తి.తి.దే. స్వర్ణోత్సవ సంచిక - పుట. 121.

# అన్నమాచార్యుని జీవిత చరిత్ర

# అ న్న మా చా ర్యు ని జీ వి త చ రి త్ర

## 1. అన్నమాచార్యుని జననం - బాల్యం:-

రాయలసీమలోని కడప జిల్లా రాజంపేట తాలూకాలో తాళ్ళపాక అనే అగ్రహారం ఉంది. ఈ గ్రామంలో నందవరీక బ్రాహ్మణుడు, అశ్వలాయన సూత్రుడు, భారద్వాజసగోత్రుడు, ఋగ్వేది, స్మార్తుడు, నిరతాగ్నిహోత్రుడు అయిన నారాయణసూరికి-లక్కమాంబకు శ్రీ వేంకటేశ్వరస్వామి అనుగ్రహంవల్ల పంచాయుధాలో ఒకటైన నందకాంశంలో క్రీ.శ. 1408 క్రోధి సంవత్సరం, వైశాఖ శుద్ధపూర్ణిమనాడు విశాఖనక్షత్రంలో ఒక శుభవేళ అన్నమయ్య జన్మించాడు.

అన్నమయ్య జన్మించేనాటికి ఉత్తర భారతదేశం మొత్తం విదేశీయులకు స్వాధీనమయింది. ఆంధ్ర - కర్నాటక సామ్రాజ్యాలు యవనుల దండయాత్రలో నిర్వీర్యమయ్యాయి. మానవులకే కాకుండా దైవధనానికికూడ రక్షణ లేకుండాపోయింది. దేశంలో క్లిష్టపరిస్థితులు ఆవరించు కొన్నాయి.

అన్నమయ్య జీవిత విశేషాలను మనకు తెలియజేసే గ్రంధం తాళ్ళపాక చిన్నన్న వ్రాసిన 'అన్నమాచార్య చరిత్రము'. పరిశోధకులు ఈ పుస్తకాన్ని ఆధారంగా గ్రహించి అన్నమయ్య జీవితచరిత్ర వ్రాయడం జరిగింది. కాని అన్నమయ్య తిరుపతియాత్రచేయడానికిముందు అతని బాల్యంలో జరిగిన సంఘటనలను చిన్నన్న ఈ గ్రంథంలో వివరించలేదు. అలభ్యం అనుకొంటున్న అన్నమయ్య వ్రాసిన శతకాలు కొన్ని శ్రీ మైనంపాటి వేంకట సుబ్రహ్మణ్యంగారికి లభించాయి. అవి నరసింహశతకం, చెన్నకేశవశతకం, సుదర్శనకృష్ణశతకం, చిన్నికృష్ణశతకం. వారు చెన్నకేశవశతకంలోని పద్యాలను ఆధారంగాచేసుకొని అన్నమయ్య కుటుంబ పరిస్థితులను, అన్నమయ్య తిరుపతియాత్రకు ముందు జరిగిన అతని బాల్యంలోని సంఘటనలను ఈ విధంగా వివరించారు.

" నారాయణసూరి వంశంవారు చెన్నకేశవుని భక్తులు. చెన్నకేశవుని అర్చించడం వారి వంశాచారం. నారాయణసూరిది పెద్దకుటుంబం. ఉమ్మడి కుటుంబాలలో చిన్న చిన్న కలతలు తప్పవు. దాయాది మత్సరాన అన్నమయ్య కుటుంబంవారు బాధలకు గురిచెంది వంతుల ప్రకారం ఒక్కొక్క ఏడు ఒక్కొక్కరు చెన్నకేశవుని అర్చకత్వం స్వీకరించేవారు. నారాయణసూరి వార్ధిగ్రస్థుడై అన్నమయ్యకు ఐదేండ్లప్రాయంలోనే ఉపనయనంచేసి తరువాత కొన్నిరోజులకు మరణించాడు.

తండ్రి మరణించిన తరువాత తమవంతు వచ్చిన స్వామి అర్చన నిర్వహించడానికి అన్నమయ్య అన్న విముఖత చూపించాడు. పైగా తల్లిమీద, అన్నమయ్యమీద ప్రేమాదరములు చూపకుండా వారిని బాధించేవాడు. అందువల్ల అన్నమయ్యను తల్లి స్వామి అర్చనకు ప్రోత్సహించి పంపింది. అన్నమయ్య దేవాలయానికి వెళ్ళాడు. స్వామిని దర్శించి, దివ్వె వెలిగించి వాకిలి మూసి స్వామిని అర్చింపప్రారంభించాడు. స్వామి విగ్రహానికి పునుగు, జవ్వాది, సుగంధ తైలాలు పూసి ఉండటంవల్ల ఆ జిడ్డును పోగొట్టి శుభ్రంచేయడానికి సీకాయ, చిన్న చెంబుతో నీరు తీసుకొని విగ్రహాన్ని చూచి 'అన్నా వంగు అమ్మ నీకు స్నానం చేయించి నివేదించమన్నది' అన్నాడు. చెన్నకేశవుడు అన్నమయ్య మాట పట్టించుకోలేదు. అప్పుడు అన్నమయ్య నీవు స్నానం చేసి, నా నివేదన తీసుకొనకపోతే మా అమ్మ, అన్న, వదినెలు, నన్ను దండిస్తారని తన తల స్వామి పాద పీఠానికి కొట్టుకోబోయాడు. అంతలో స్వామి ప్రత్యక్షమై తాను ముందుకు ~~///~~ వంగి నిలిచాడు. అన్నమయ్య ఆనందంతో అభిషేకంచేసి తెచ్చిన పదార్థాలు నివేదించి అందివ్వగా స్వామి అన్నింటినీ తినేశాడు. అన్నమయ్య పదార్థాలు లేని పాత్రలు ఇంటికి తీసుకువెళ్ళగా తల్లి దండించబోయింది. అన్నా వదినెలు తన్నారు. అన్నమయ్య ఏడుస్తూ, జరిగిన సంగతి చెప్పాడు. మర్నాడు నివేదన ఇచ్చి అన్నమయ్యను ఆలయానికి పంపించారు; తల్లి, అన్నా, వదినెలు. అన్నమయ్య స్వామి అర్చనక్కై ఆలయానికి వెళ్ళి 'అన్నా స్నానం చేస్తావా? వంగు' అన్నాడు. స్వామి విగ్రహం వంగి ముందుకు వాలింది".[1] "అన్నమయ్య స్వామికి

---

1. అన్నమయ్య చెన్నకేశవశతకం - సప్తగిరి - ఫిబ్రవరి 84 - పుట. 8.

స్నానం చేయించి పాయసాన్ని ఆదివ్యబోగా స్వామి అట్టేవంగిన విగ్రహంతో కదలిక లేకుండా నిలచిపోయాడు. అన్నమయ్య పరుగున పోయి వాకిలి తెరచి చూశాడు. ద్వారందగ్గర తన తల్లి ఉంది. 'అమ్మా నిన్ను చూచి స్వామి నివేదన తీసుకోలేదు, ఎందుకు వచ్చావు' అన్నాడు. ఆమె విచారంతో పశ్చాత్తాపపడింది. అన్నమయ్య వెనుతిరిగిపోయి స్వామిని ఎంత ప్రార్థించినా పలుక లేదు. ముందుకు వాలిన స్వామి విగ్రహం అట్టే నిలిచిపోయింది. ఆనాటినుండి స్వామి దర్శనానికై అన్నమయ్య పరితపించాడు. అన్న వదినెలు చెప్పిన పనులు విధిలేక చేసేవాడు. కావలెనని ఏవో పనులు కల్పించి చెప్పేవారు. సేద్యపు పనులు, పసులను మేపడం, అన్నమయ్య వంతు. అన్నమయ్య స్వామిని ధ్యానిస్తూ. ఒక్కొక్కప్పుడు పొలంలోనే ఉండేవాడు. ఆ అన్నము నీళ్ళపై ధ్యాసే లేదు. స్వామి అనుగ్రహంతో అతనికి విద్యాయోగ్యతలు సహజంగా లభించాయి. ఆడినమాటెల్ల అమృత కావ్యంగ పాడిన పాటెల్ల పరమ గానంగ పాటలు పద్యాలు ఎన్నో చెప్పేవాడు. చిన్ననాడే స్వామిభక్తి అబ్బిన అన్నమయ్యకు గ్రామంలో గౌరవం ప్రీతి క్రమంగా పెరగడంచూచి అతని అన్నా వదినెలకేగాక తక్కిన దాయాదులకు ఆగ్రహం కలిగింది. దాయాదులు అతనికేదో చేతబడి చేయించాలని చూశారు. తనతల్లి ప్రార్థనలవల్ల, అమ్మణ్ణి అనుగ్రహంతో బయటపడినాడు.

ఒకప్పుడు అన్నమయ్య తిరుమలనుండి తాళ్ళపాకకురాగా ఆ దాయాదులు, ఊరివారు కొందరు అన్నమయ్య ఏకనాదం తంత్రిని పీకి త్రెంచినట్లు, ఆ ఊరిలోని వృద్ధులు శ్రీ జంగా సుబ్బయ్యగారు చెప్పిన ఒక ద్విపదవంటి రచనభాగం తెలుపుతోంది. అది 'ఏకనాదము తంత్రి త్రెంచిన ఎదవగ్రామము తాళ్ళపాక' అని అన్నమయ్య తన జన్మగ్రామాన్నే నిందించాడు. ఆ కథగాని, నిందించిన పదవాక్యముగాని చిన్నన్న వ్రాసిన అన్నమాచార్య చరిత్రలో లేదు." [2]

2. <u>తిరుపతియాత్ర - వివాహం:-</u>

"తన దాయాదులు, అన్న వదినెలు పెట్టేబాధలు పడలేక ఒకనాడు తమపొలంలో పనిచేస్తూ, తిరుమలకుపోవు భక్తులవెంట తిరుపతికి అన్నమయ్య వెళ్ళాడు." [3] దారిలో మోకాటి పర్వతంవద్ద అలసిపోయిన అన్నమయ్యకు అలమేలుమంగమ్మ ప్రత్యక్షమై పాయసాన్నం తినిపించింది. తిరుమలలో వేంకటేశ్వరస్వామిని దర్శించడానికి వెళ్ళినప్పుడు ఆలయం తలుపులు మూసి ఉన్నాయి. అన్నమయ్య చాల నిరాశపడ్డాడు. ఎంతో ఆవేదనతో ఒక గీతాన్ని ఆలపించాడు.

---

2. అన్నమయ్య చెన్నకేశవశతకం. - సప్తగిరి - ఫిబ్రవరి 84 పుట. 28

3. అన్నమయ్య చెన్నకేశవశతకం. - సప్తగిరి - ఫిబ్రవరి 84 పుట. 28.

వెంటనే తాళాలు తెగిపడి కవాటాలు తెరచుకొన్నాయి. అన్నమయ్య భావావేశం పొంది స్వామికి ఒక పద్యశతకాన్ని సమర్పించాడు. స్వామి మెడలోనుండి ముత్యాలహారం నేలపడింది. వైఖానసులు అన్నమయ్య భక్తి మహిమను కొనియాడి తీర్థప్రసాదాలిచ్చి ఆశీర్వదించారు.

స్వామి ఆదేశించిన ప్రకారం ఘనవిష్ణువనే వైష్ణవయతి తిరుమలలో అన్నమయ్యకు పంచ సంస్కారాలు చేశాడు. కొంతకాలానికి భగవంతుని ఆదేశం ప్రకారం అన్నమయ్య తాళ్ళపాకకు తిరిగి వచ్చాడు. అన్నమయ్య తిమ్మక్క, అక్కలమ్మ అనే ఇద్దరు కన్యలను వివాహమాడి గృహస్థాశ్రమాన్ని నిర్వహిస్తూ, స్వామిసేవలో నిమగ్నమయ్యాడు.

అన్నమయ్య భగవంతుడు తనకు స్వప్నంలో ఆజ్ఞాపించిన విధంగా రోజుకొక సంకీర్తన రచిస్తూ, ఊరూరు వాడవాడల తిరుగుతూ పాటలు పాడేవాడు. భవనాశినీ నదివొడ్డున అహోబిలక్షేత్రంలో శతకోపయతివద్ద వైష్ణవాగమాలను నేర్చుకొన్నాడు.

3. <u>రాజాశ్రయం:-</u>

అన్నమయ్య గానవైభవాన్ని, కీర్తిని విని కడపజిల్లా, టంగుటూరు పాలకుడైన సాళువ నరసింగరాయలు అన్నమయ్యను తన ఆస్థానానికి ఆహ్వానించాడు. అన్నమయ్య సంకీర్తనకున్న సామాజిక ప్రయోజనం గుర్తించి వైష్ణవ ధర్మవ్యాప్తికి రాజాశ్రయం ఉపయోగపడుతుందని అంగీకరించాడు. అయితే దైవ సంకీర్తనకు ఆటంకం కలగనంతవరకే అక్కడ ఉంటానన్నాడు. దేవాలయాలను కేంద్రంగా చేసుకొని సంకీర్తనలద్వారా విశిష్టాద్వైతమత వ్యాప్తిచేయసాగాడు. అన్నమయ్య తన జీవితకాలంలో మూడు రాజవంశాలను చూశాడు. సంగమ, సాళువ వంశాలను పూర్తిగాను, తుళువ వంశాన్ని ప్రారంభంలోను చూశాడు. సంగమవంశంలో చివరి రాజుల పరిపాలన అన్నమయ్యకు ఆవేదన కలిగించింది. విరూపాక్షరాయుల దుర్మార్గపు పరిపాలన అంతః కలహాలతో అంతమై అపూర్వమైన పరిణామాలు వచ్చాయి. రాజ్యం సాళువ నరసింగరాయుల హస్తగతం అయింది.

ఒకనాడు రాజు అన్నమాచార్యుని తనరాజధాని అయిన పెనుగొండకు పిలిచి ఒక సంకీర్తన పాడమని కోరాడు. అన్నమయ్య పాడిన శృంగార సంకీర్తన రాజునెంతగానో పరవశింపజేసింది. ఆ ఆనందంలో తనమీదకూడ అటువంటిదే ఒక కీర్తన పాడమన్నాడు. అన్నమయ్య తాను నరులమీద పాడనన్నాడు. అందుకు సాళువ నరసింగరాయులు కోపించి సంకెలవేయించాడు. అన్నమయ్య ఆర్తిగా సంకీర్తనపాడి శ్రీ వేంకటేశ్వరుని వేడుకొనే సరికి సంకెల విడిపోయింది. రాజు మళ్ళీ సంకెల వేయించాడు. అన్నమయ్య మళ్ళీ స్వామిమీద కీర్తనపాడి సంకెలబారినుంచి విడిపించుకొన్నాడు. రాజు తన అజ్ఞానానికి క్షమాభిక్ష వేడాడు. అయినా అన్నమయ్య అక్కడ ఉండలేక రాజాశ్రయం తనవంటివారికి మంచిది కాదని తలచి తిరుపతికి తరలివెళ్ళాడు. లోకమంతా ఆయన మహిమలను వేనోళ్ళ కీర్తించింది. భక్తాగ్రేసరుడైన పురందరదాసు అన్నమయ్యను కలుసుకొన్నాడు.

4. <u>అన్నమయ్య సంతతి సాహిత్యసేవ:-</u>

అన్నమయ్య వేంకటేశ్వరస్వామి ముద్రాంకితంగా ముప్పయి రెండువేల శృంగార అధ్యాత్మ సంకీర్తనలు రచించాడు. ప్రస్తుతం పద్నాలుగు వేల శృంగార అధ్యాత్మిక సంకీర్తనలు మాత్రం లభించాయి. ఇంకా ద్విపదరామాయణం, సంస్కృత సంకీర్తన లక్షణం, సంస్కృత వేంకటాద్రిమాహాత్మ్యం, శృంగారమంజరి, పన్నెండు శతకాలు, అనేక భాషల్లో ప్రబంధాలు రచించాడు. వీటిలో నరసింహ శతకం, చెన్నకేశవశతకం, సుదర్శనకృష్ణశతకం, చిన్నికృష్ణశతకం అనే నాలుగు శతకాలు శ్రీ మ్మెనంపాటి వేంకట సుబ్రహ్మణ్యంగారికి లభించాయి. అన్నమయ్య శ్రీ వేంకటేశ్వరునిమీద రచించిన శతకం ప్రస్తుతం లభిస్తోంది. వీటిలో ఏడుశతకాలు, ద్విపదరామాయణం, వేంకటాద్రి మహాత్మ్యం, సంకీర్తన లక్షణం అలభ్యాలు.

ఈ కుటుంబంలోనివారు మూడు తరాలవరకు కవి, పండిత, వాగ్గేయకారులుగా రాణించారు. అన్నమయ్య మొదటిభార్య తాళ్ళపాక తిమ్మక్క 'సుభద్రాకళ్యాణం' అనే మంజరీ ద్విపదకావ్యం రచించింది. అన్నమయ్య పెద్దకుమారుడు నరసింగన్న, ఇతని కృతులు తెలియడంలేదు. రెండవ కుమారుడు తాళ్ళపాక పెద తిరుమలాచార్యుడు. ఇతని కృతులు - వేంకటేశ్వర వచనాలు, శృంగార దండకం, చక్రవాళమంజరి, శృంగారవృత్తశతకం, వేంకటేశ్వరోదాహరణం, నీతి సీసశతకం,

సుదర్శనరగడ, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతస్తవం, భగవద్గీతానువాదం, రేఫఱకార నిర్ణయమనే లక్షణగ్రంథం మొదలైనవి ప్రకటించబడ్డాయి. శృంగార సంకీర్తనలుకూడ లభిస్తున్నాయి. అధ్యాత్మ సంకీర్తనలు, ద్విపదహరివంశం, సంకీర్తనలక్షణవ్యాఖ్య అలభ్యాలు.

పెద తిరుమలయ్య పెద్దకుమారుడు తాళ్ళపాక చిన తిరుమలాచార్యుడు. ఇతని కృతులు - శృంగార అధ్యాత్మ సంకీర్తనలు, అష్టభాషాదండకం, తెలుగు సంకీర్తనలక్షణం, ఇవన్నీ ప్రకటించబడ్డాయి. పెద తిరుమలయ్య నాల్గవకుమారుడు తాళ్ళపాక చిన్నన్న. ఇతని కృతులు అన్నమాచార్య చరిత్ర, పరమయోగి విలాసం, అష్టమహిషీ కళ్యాణం, ఉషాపరిణయం మొదలైనవి. ఇవికూడా ప్రకటించబడ్డాయి.

చిన తిరుమలాచార్యుని కుమారుడు తాళ్ళపాక తిరువేంగళప్ప. ఇతని కృతులు అమరుకమనే కావ్యానువాదం ప్రకటింపబడింది. అమరుకానికి తెలుగు వ్యాఖ్య అయిన బాలప్రబోధికమన్నుటుని కావ్యప్రకాశికకు వ్యాఖ్య అయిన సుధానిధి ప్రకటించబడలేదు.

అన్నమయ్య దౌహిత్రుడు రేవణూరి వేంకటాచార్యుడు. ఇతని కృతులు - శకుంతలాపరిణయం, శ్రీపాదరేణుమహాత్మ్యాలు.

అన్నమయ్య రోజుకొక్క సంకీర్తన చొప్పున సంకీర్తనాయజ్ఞాన్ని పూర్తిచేసి పదకవితా పితామహుడు, సంకీర్తనాచార్యుడు, ద్రావిడాగమ సార్వభౌముడు అనే బిరుదాలతో ప్రఖ్యాతివహించి క్రీ.శ.1503 దుందుభి సంవత్సరం ఫాల్గుణ బహుళ ద్వాదశినాడు వేంకటేశ్వరునిలో ఐక్యం అయ్యాడు.

ఈ అధ్యాయంలో అన్నమయ్య జీవితాంశాలను చారిత్రకాంశాలను పరిశీలించడం జరిగింది. తరువాతి అధ్యాయంలో ఆత్మనివేదన నిర్వచనం, అభిప్రాయాలను గూర్చి తెలుసుకొందాం .

# ఆత్మనివేదన - వివరణ.

## ఆ త్మ ని వే ద న

ఆత్మనివేదన అనే పదానికి విస్తృతమైన అర్థం ఉంది.

ఆత్మ అంటే 'సంసరతి ఇతి ఆత్మ'[1] 'అత' అనే ధాతువునకు 'సంసారంలోనే ఎప్పుడూ చరించువాడు' అని అర్థం.

'అత్తి, సర్వకర్మఫలం ఇతివా ఆత్మ'[2] అని ఆత్మకు వ్యుత్పత్త్యర్థం. తన సర్వకర్మఫలాన్ని తానె తినేవాడు ఆత్మ.

ఆత్మ అనే పదానికి 'క్షేత్రజ్ఞ ఆత్మాపురుషః' అని అమరంలో చెప్పబడింది.

ఆతుమ అనే పదానికి 1. జీవుడు 2. పరమాత్మ అని రెండు అర్థాలున్నాయని ఆంధ్రశబ్దరత్నాకరం పేర్కొన్నది.

'ఆత్మ అనే శబ్దానికి వేదాంతులు "పరమాత్మ" అనే అర్థం చెప్పుకొంటారు. భౌతికవాదులు ఆతుకు 'తాను' అని అర్థం చెప్పుకొంటారు.

ఆత్మ అనే శబ్దానికి 1. జీవుడు, జీవాత్మ 2. పరమాత్మ, బ్రహ్మం 3. స్వరూపం 4. దేహం 5. మనస్సు 6. తాను 7. బుద్ధి 8. స్వభావం 9. ధైర్యం 10. ప్రయత్నం అని పది అర్థాలున్నాయని శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు పేర్కొన్నది.

'అప్ వ్యాప్తౌ' అను ధాతువునుండి ఆత్మ శబ్దం పుట్టింది. అప్ధాతువునకు వ్యాప్తి అని అర్థం. సర్వత్రా వ్యాపించి ఉండేదాన్ని ఆత్మ అంటారు. ప్రకృతి సర్వత్రా వ్యాపించి ఉంటుంది. ఆ ప్రకృతియందు జీవుడు అంతటా వ్యాపించి ఉంటాడు. బయటకు కనబడుతున్న పంచభౌతికమైన ప్రకృతిని, జీవునితో కలసినదాన్ని, దేవునితో కలసినదాన్ని ప్రపంచం అంటారు. నామరూపాలు కలిగిన ఏ వస్తువులోనైనా జీవుడు, దేవుడుకూడ ఉంటారని వైష్ణవ సిద్ధాంతం చెబుతుంది. బయటకు కనబడుతున్న శరీరం ప్రకృతి అయితే

---

1. అమరకోశం గురుబాలప్రబోధిక 108వ.పుట 1962 సం. ప్రతి
2. - డిటో -

ఆ శరీరంలో జీవుడుండి శరీరంద్వారా కర్మఫలాలను అనుభవిస్తూ ఉంటాడు. ఆ జీవునిలో అంతర్యామిగా దేవుడుండి జీవుని నడిపిస్తాడు. కాగా శరీరం, జీవుడు, దేవుడు ఈ మూడిటికలయిక ఒక వస్తువుయొక్క స్వరూపం.

జీవాత్మ పరమాత్మలనుగూర్చి :

"ద్వాసుపర్ణాసయుజాసఖాయా
సమానం వృక్షం పరిషస్వజాతే
తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి
అనశ్నన్నన్యో అభిచాకశీతి" (ఋగ్వేదం)

అని శ్రుతివాక్యం చెబుతుంది.

ఒక చెట్టును రెండు పక్షులు ఆశ్రయించి ఉంటాయి. ఆ రెండు ఎప్పుడు కలసే ఉంటాయి. అవి రెండు మంచి మైత్రితో ఉంటాయి. మంచి రెక్కలు కలిగి ఉంటాయి. అందులో ఒకటి ఆ చెట్టుకు పండిన పండ్లను అనుభవిస్తుంది. రెండవది ఆ పండ్లతో సంపర్కం లేకుండానే ప్రకాశిస్తుంది. అని శ్రుతి అర్థం.

ఈ వృక్షమే శరీరం అనుకొంటే అందులోని ఒక పక్షి జీవాత్మ. రెండవ పక్షి పరమాత్మ. ఈ శరీరంద్వారా కర్మఫలాలను అనుభవించేవాడు జీవాత్మ. ఆ ఫల సంపర్కం లేక ప్రకాశించేవాడు పరమాత్మ. ఈ విధంగా పైన చెప్పబడిన శ్రుతి, జీవాత్మ పరమాత్మలు కలిసి ఉండటాన్ని సూచిస్తోంది.

ఉపనిషత్తులలో సర్వత్ర నారాయణ స్వరూపం వ్యాపించి ఉంటుందని చెప్పబడింది. మంత్రపుష్పంలో "అన్తర్బహిశ్చతత్సర్వం వ్యాప్య నారాయణస్థితః" అని ఉంది.

సుబాలోపనిషత్తులో —

"యః పృథివ్యాం తిష్ఠన్ యంపృథివీనవేదా
యస్యపృథివీశరీరమ్ యః పృథివీం యమయతి
ఏషతే అంతర్యామీ అమృతః దివ్యః దేవం ఏకః నారాయణః"

అని ఉంది. (సుబాలోపనిషత్తు)

'పంచభూతాలలో పంచభూతాలకు తెలియకుండాఉండి పంచభూతాలను నడిపించుచు పంచభూతాలను శరీరంగా చేసుకొని ప్రకాశించువాడు పరమాత్మ' అని ఉపనిషత్ అర్థం.

ఈ సుబాలోపనిషత్తులోనే

'య ఆత్మనితిష్ఠన్', యం ఆత్మానవేద' అని

'యః విజ్ఞానే తిష్ఠన్ యం విజ్ఞానం నవేద'

అని రెండు పాఠాలున్నాయి. దీన్నిబట్టి విజ్ఞానం, ఆత్మ అనేవి పర్యాయపదాలుగా వాడబడ్డాయని తెలుస్తోంది. కాబట్టి ఆత్మజ్ఞాన స్వరూపమని తెలుసుకోవాలి. ఇట్టి విజ్ఞాన స్వరూపమైన ఆత్మయే జీవుడుగా పరిగణింపబడతాడు. ఆ ఆత్మలోనుండి ఆత్మకు తెలియకుండ ఆత్మను నడుపుచు ఆత్మకంటె వేరై ఉన్న నారాయణుడు పరమాత్మగా గుర్తింపబడతాడు. ఆత్మను సాధనంగా చేసుకొని అంటే శరీరాన్ని ధర్మసాధనంగా చేసుకొని అంటే శరీరంద్వారా సత్కర్మలు చేస్తూ, విజ్ఞాన స్వరూపుడయిన ఆత్మ లేక జీవుడు పరమాత్మ కటాక్షానికి పాత్రుడు కావాలి.

## 1. ఆత్మనివేదన - నిర్వచనాలు, అభిప్రాయాలు

ఆత్మను ఎఱిగినవాడు చెప్పిన విషయం ఆత్మనివేదన. ఆత్మ అంటే తాను. తానంటే ఎవరు? తనహృదయంలో ఉన్న భావాలన్నీ తానే.

ఆత్మకు నివేదించుకోవడం ఆత్మనివేదన. జీవితం తెలుసుకొన్నవాడు తనకుతాను నివేదించుకోగలుగుతాడు.

హృదయమనేదానికి భాషఉంటే ఆ హృదయంలోని భాషను మనకందించడం ఆత్మనివేదన అవుతుంది. హృదయంలోపలి తపనను ఆధునికుల ( భావకవులు) మాటలలో వేదన, నివేదన అంటున్నాము.

తనలో ఉండే ఆత్మను పదరూపంలో నివేదించడమే ఆత్మనివేదన.

తన ప్రాణాన్ని తపస్సనే అగ్నిలో హోమంచేయడమే ఆత్మనివేదన.

పాలలోవేసిన పంచదార నీళ్ళలోవేసిన ఉప్పు ఏ విధంగా వాటిలో ఐక్యం అయిపోయి తమ ఉనికిని కోల్పోయాయో అదేవిధంగా కవి తన రచనలో తాదాత్మ్యంపెందిపోతే అదే ఆత్మనివేదన అవుతుంది. పాలనుండి పంచదారను వేరుచేయలేనట్లే ఆ పదాలనుండి కవినికూడ వేరుచేయలేము.

శ్రీ పేరాల భరతశర్మగారు ———

"ఒక వ్యక్తియొక్క తపననుండి ఆవిర్భవించిన అక్షరశక్తి లోకానికి ఆరాధ్యమయితే, తనలో ఉన్న భావాన్ని మనలో కల్పించడానికి మనసులో తపించి తపించిఉన్న వ్యక్తి శాశ్వత అక్షరమయితే అది పాకానపడివస్తే అదే ఆత్మనివేదన"[3] అని తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

డా. కందాళ వేంకటాచార్యులుగారు ——

"ప్రపంచమును ప్రాపంచిక విషయములను అనుభవించి తాను స్వయముగా అనుభవించుటగాని, ఇతరుల అనుభవం ద్వారా ఎరుంగుటగాని చేసి ఆ అనుభవములవలన ప్రాపంచిక మర్యాదలు వైషయిక సుఖములు లౌకికములై అల్ప అస్థిర సుఖదాయకములై వుండును కాని అనంత స్థిర సుఖదాయకములుకావనియు, ధర్మాభాసములేకాని నిత్యసత్య ధర్మ స్వరూపములు కావనియు గుర్తించి, అనంత స్థిరఫల స్థిరఫలదాయకుడై, నిత్య సత్య ధర్మ స్వరూపుడైన, పరమాత్మ సన్నిధిలో జీవుడు తన ఆవేదనను నివేదించుకొనుట ఆత్మనివేదన".[4] అని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

శ్రీ ఎం. లక్ష్మణాచార్యులుగారు ——

"పరమాత్మయొక్క సకల లీలలను రత్నాలను, మహిమలను తెలుసుకొని అహంకార, మమకారాలను త్యజించి పరమాత్మను తలచుకొంటూ ఆర్తిప్రపత్తులతో నిష్కామబుద్ధితో అన్ని పనులుచేస్తూ కర్తృత్వాన్ని ఆయనకు అప్పగించి తన సర్వస్వాన్ని ఆయన చరణాలకు అర్పించడం అనేది ఆత్మనివేదన"[5] అని తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

---

3. శ్రీ పేరాల భరతశర్మగారు విజయనగరంలో సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేస్తున్నారు. వీరిని వ్యక్తిగతంగా కలుసుకొని సేకరించిన అభిప్రాయం.
4. శ్రీ కందాళ వేంకటాచార్యులుగారు విజయనగరంలో శ్రీ మహారాజా కళాశాలలో లెక్చరర్గా పని చేస్తున్నారు. వీరిని కలుసుకొని సేకరించిన అభిప్రాయం.
5. సప్తగిరి మాసపత్రిక - ఏప్రిల్ 1983.

ఇంకా ఆత్మనివేదనను ఈ విధంగా నిర్వచింపవచ్చు.

పోతన ——

'తనువాన్యాక్షలసఖ్యమున్, శ్రవణమున్ దాసత్వమున్ వందనా
రచనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్

అని ఆత్మనివేదనను 'ఆత్మలో ఎఱుక' అని పేర్కొన్నాడు.''[6]

పంచభూతాలు, సూర్యుడు, చంద్రుడు, అగ్ని అనే ఎనిమిది శివుని రూపాలు, ఈ అష్టమూర్తిగా, ఆత్మస్వరూపునిగా ఉన్న అతన్ని తెలుసుకోవడమే ఆత్మనివేదన అని నా అభిప్రాయం.

డా. సర్వోత్తమరావుగారు ——

"స్వవిషయంలో, సంఘంపట్ల కవిపడే ఆవేదనే ఆత్మనివేదన''[7] అవుతుందని తమ అభిప్రాయం వ్యక్తీకరించారు.

శ్రీ పేరాల భరతశర్మగారు ——

ఆత్మని, వేదన 'ఆత్మనివేదన' అని సమాసమవుతుందని తెలిపారు. (ఇది అలుకసమాసం కావున ప్రత్యయంలోపించదు.)

'ఆత్మాస్ స్ఫియర్' అనేది 'ఎట్మాస్ స్ఫియర్' అయ్యింది. ఆత్మాస్ స్ఫియర్ అంటే ఆత్మయొక్క పరిధి. సర్వకాలాలకు చెందిన ఆత్మకలవాడు ఉంటే సర్వకాలాల జనం అతని ఆత్మలోకివస్తారు. ఇదే సార్వజనీనత్వం అనబడుతుంది. తనలో ఉండే భావం అందరిదీ అయినప్పుడు జరిగేది ఆత్మనివేదనే. ఈ ఆత్మనివేదన ఆత్మనాశ్రయించుకొనే జరుగుతుంది.

---

6. భాగవతం ప్రహ్లాదచరిత్ర - 167వ పద్యం పుట సం 517 ॥

7. తిరుపతికి వెళ్ళి వారిని కలిసి వారి అభిప్రాయం అడిగినప్పుడు ఈ విధంగా తెలిపారు.

కాబట్టి దీన్ని ఆత్మాశ్రయకవిత్వంగానే పేర్కోవచ్చు"[8] అని వీరి అభిప్రాయము.

ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు -

"ఆంగ్లమున 'లిరిక్' అనుదానికి సమానార్థకంగా ఆత్మభావవ్యక్తి రూపమైనట్టి కవిత్వం అని వాడుతున్నారని, వాగ్గేయకారులు వ్రాసి పాడుకొను కీర్తనలన్నీ ఈ కోవకు చెందినవే"[9] అని తెలియజేశారు.

డా. సి. నారాయణరెడ్డిగారు -

"పాశ్చాత్యలోకములోని 'సామ్స్' (Psalms) అనే భక్తిగీతాలలో, హీబ్రూ లిరికల్ కవిత్వంలో ఈ ఆత్మాశ్రయ కవిత్వ ధోరణులున్నాయని అయినప్పటికి ఈ గీతాలలో కనిపించు 'నేను' 'మేము' అనుపదాల వెనుక ఉండేది వ్యక్తి చైతన్యం కాదు . సంఘచైతన్యం"[10] అని పేర్కొన్నారు.

డా. కందాళ వేంకటాచార్యులుగారు -

"ఆత్మభావవ్యక్తీకరణ అనేదాన్ని ఆత్మభావ నివేదనగా భావిస్తే 'భావ' పదంలోపింపచేసి మధ్యమపద లోప సమాసంగా ఆత్మనివేదనను గ్రహింపవచ్చు."[11] అని పేర్కొన్నారు .

---

8. వ్యక్తిగతంగా అడిగినపుడు తెలిపిన విషయం.

9. సాహిత్య శిల్పసమీక్ష పుట 200 క్వాలిటీ పబ్లిషర్స్ ముద్రణ.

10. ఆధునిక కవిత్వము - సంప్రదాయములు ప్రయోగములు.

11 . వ్యక్తిగతంగా అడిగినప్పుడు తెలిపిన విషయం.

2. <u>ఆత్మనివేదనా వైవిధ్యం (విభజన) :-</u>

ప్రసిద్ధపండిత పరిశోధకులు తమ తమ అభిప్రాయాలను అనుసరించి ఆత్మనివేదనను పలువిధాలుగా విభజించారు.

శ్రీ పేరాల భరతశర్మగారు :-

(1)తనను తాను తెలుసుకోవడం (2) తనను ఇతరులకు తెలియజేయడం (3) తను తానుగా ఉండడం (4) తాను తనకంటె భిన్నమైనవాడు లేడని తెలుసుకోవడం (5) తనలో ఉన్న హృదయాన్ని భాషలో నివేదించుకోవడం' అని ఆతునివేదన ఐదువిధాలుగా ఉంటుందని తెలియజేశారు.

డా. సర్వోత్తమరావుగారు:-

(1) తమకుతాము చెప్పుకోవడం

(2) తమనుగూర్చి తక్కువచేసుకొని అధములుగా భావించుకొని భగవంతునికి చెప్పడం.

(3) సమాజంలో ఉన్న దురాచారాలు, కులాలు, మతాలను గూర్చి ఆవేదన చెందడం.

అని ఆతునివేదన మూడువిధాలుగా ఉంటుందని తెలియజేశారు.

డా. కందాళ వేంకటాచార్యులుగారు:-

(1) సంఘంలోని దురాచారాలను, అవివేకాన్ని వివేకంగా భావించే విపరీతజ్ఞానాన్ని, చూచి బాధచేత ఈ ప్రజలెప్పటికైన నిత్యసత్యాన్ని కనుక్కోగలరా అని శోకిస్తూ, తమ ఆవేదనను స్వామియెదుట నివేదించడం.

(2) తమ ఆవేదనను ప్రజలకే నివేదిస్తున్నట్లు, పరోక్షపద్ధతిలో స్వామికి నివేదించడం.

(3) ప్రజలు అవిద్యావంతులుగా ఉండుటకు కారణం ప్రకృతితోకూడి సంబంధమేకదా అని విచారించి కాలప్రభావమెంత విపరీతమయిందని కాలాన్ని అంటే ఆయాసమయాలందలి వైపరీత్యాన్ని తలచి 'స్వామి' కాలానికింతటి శక్తి నిచ్చావా' అని ఆవేదన చెందడం.

§4§ ప్రకృతిశక్తికి లొంగి తాము వివశులై ఆచరించిన దురాచారాలను, చేసిన ఘోర కృత్యాలను నివేదిస్తూ, పూర్వజన్మలో చేసిన పాపకర్మలకు ఫలితంగా తాము పొందిన దుఃఖాలను, నివేదించడం.

§5§ ఇలా నివేదించేటప్పుడు స్వామివారి రూపగుణగణాలను తలచుకొని ఇలాంటి స్వామిని వదలి ప్రజలు ఇతర హీనదేవతలను కొలుస్తూ వ్యర్థజీవితాన్ని గడుపుతున్నారే అని తన ఆవేదనను వ్యక్తంచేసుకోవడం.

§6§ ఆత్మవిజ్ఞానఖని అయినా ప్రకృతి సంబంధంచేత జ్ఞాన సంకోచం కలిగి తనవికాసాన్ని మరచి, భ్రాంతిలోపడి నిత్య సంసారియై తిరగడాన్ని చూచి ఇలాంటి ఆత్మకు విముక్తి ఎప్పుడైనా లభిస్తుందా అని భావించి దుష్టకర్మలకు లోనైన తన ఆత్మను పిలిచి ఇది తగదనినివేదించి భగవంతుని తలచమని ఉద్బోధచేయడం.

§7§ నాది, నేను అనే అహంకారమమకారాలతో తాము చేసిన కర్మలకు పశ్చాత్తాపాన్నిపొంది ఆ ఆవేదనను స్వామికి నివేదించడం.

§8§ తన మనస్సు తనకు స్వాధీనం కాకపోవడాన్ని తన ఇంద్రియాలు భగవంతునికంటె ఇతరాలైన విషయాలపైన ఆసక్తికలిగి ఉండటాన్ని తలచి మనసును, ఇంద్రియాలను సంబోధించి భగవంతుని కీర్తించుమని అతన్ని దర్శించుమని నివేదించడం.

ఈ విధంగా ఆత్మనివేదన ఎనిమిది విధాలుగా ఉంటుందని తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

3.౯ <u>ఆత్మనివేదనా లక్షణాలు:-</u>

పైన పేర్కొన్న నిరూపణాలు, అభిప్రాయాలు, పైవిధాలు అన్నింటిని క్రోడీకరించి మొత్తంమీద ఆత్మనివేదనా లక్షణాలు ఇవి అని చెప్పవచ్చు.

1. ఆవేదనాపూరితంగా ఉండడం.
2. ఆవేదన వ్యక్తిపరంగాగాని, సంఘపరంగాగాని ఉండడం.
3. తనకు తాను చెప్పుకొంటున్నట్లు ఉండడం.
4. కులమతాలు, మూఢవిశ్వాసాలను ఖండిస్తున్నట్లు ఉండడం.

5. నేతులను, భక్తిని బోధిస్తున్నట్లు ఉండడం.

6. ఆవేదన భగవంతునికి నివేదిస్తున్నట్లు ఉండడం.

7. ప్రజలకొరకు భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఉండడం.

ఈ ఆత్మనివేదన 'భాగవతంలో నవవిధభక్తిమార్గాలలో ఒకటిగా పేర్కొనబడింది.'[12]

ఈ అధ్యాయంలో ఆత్మనివేదననుగూర్చి సమగ్రంగా చర్చించి, ఆవేదన, ఆవేదనానివేదన అనే దృష్టితో పరిశీలించడం జరిగింది.

తరువాతి అధ్యాయంలో 'అన్నమాచార్యుల ఆధ్యాత్మిక సంకీర్తనల్లో ఆత్మనివేదన' అనే అంశం చర్చింపబడుతుంది.

---

12. శ్రవణం, కీర్తనం, విష్ణోః, స్మరణం, పాదసేవనం
అర్చనం, వందనం, దాస్యం, సఖ్య మాత్మనివేదనమ్'' (భాగవతం)

# అన్నమాచార్యుల ఆధ్యాత్మ సంకీర్తనల్లో ఆత్మనివేదన

# 4. అన్నమాచార్యుల ఆధ్యాత్మ సంకీర్తనల్లో ఆత్మనివేదన

ఆత్మనివేదన అనేపదానికి ఆవేదన, ఆవేదనా నివేదన అని నిర్వచనమివ్వడం జరిగిరిది. ఆవేదన అన్నమాటకు విజ్ఞాపన, బాధపడడం అనే అర్థాలున్నాయి. బాధపడడం అన్నది జంతువులకు మానవులకు సమానమైనా చాలావరకు ఆ ఆవేదన వ్యక్తిగతంగానే ఉంటుంది. కాని మహాత్ముల ఆవేదనలో వ్యక్తికన్నా సంఘానికి ప్రాధాన్యమెక్కువ. వాగ్గేయకార శిరోమణి అయిన అన్నమాచార్యుని సంకీర్తనల్లో ఆత్మనివేదన రెండురకాలుగా కనిపిస్తుంది.
(1) వైయక్తిక ఆత్మనివేదన (2) సమాజంపట్ల ఆత్మనివేదన.

## 4.1. వైయక్తిక ఆత్మనివేదనః-

వ్యక్తికి సంబంధించిన ఆవేదనలన్నీ ఈ వైయక్తిక ఆత్మనివేదనలోకి వస్తాయి. దీన్ని (1) స్వవిషయాలపట్ల ఆత్మనివేదన (2) సన్నివేశపూర్వక ఆత్మనివేదన (3) ఆత్మనిందాపూర్వక ఆత్మనివేదన అని మూడువిధాలుగా విభజించవచ్చు.

### 4.1.1. (1) స్వవిషయాలపట్ల ఆత్మనివేదనః-

ఇందు అన్నమయ్య తనకుగల అజ్ఞానాన్ని, తెలిసీ తనకు తెలియకుండానే తాను కాలం వ్యర్థచేయడాన్ని, ఇంద్రియాలు, సంసారం మొదలయినవాటికి తాను లోబడటాన్ని, బంధువులు, రాజాశ్రయాలవల్ల తనకు కలిగిన వేదనను, ఇతరులవల్ల తనకు కలిగిన బాధను తనకు ఇష్టంలేని పనులు బలవంతంగా చేయడంవల్ల కలిగిన వేదనను భగవంతునికి నివేదించి ఈ లంపటాలనుండి తనను రక్షించమని వేడుకొన్నాడు.

#### అజ్ఞానానికి సంబంధించిన కీర్తనలుః-

సాధారణంగా అజ్ఞానాన్ని అంధకారంతో పోల్చడం జరుగుతుంది. అంధకారంలో ఉన్న వ్యక్తికి ఎదుట ఉన్న ఏ వస్తువులు కనబడవు. అదేవిధంగా అజ్ఞానంలో ఉన్నవ్యక్తి తన ఎదలో ఉన్న భగవంతుని గుర్తించలేడు. ఇక గొల్లవానిని అమాయకత్వానికి చిహ్నంగా భావించి వెఱ్ఱిగొల్లవాడని సంబోధించడం జరుగుతుంది. అన్నమయ్య ఈ కీర్తనలో —

"చిత్తములో నిన్నుఁ జింతించనేరక
మర్త్యుడనై పులుమానిసి నైతి ॥పల్లవి॥

అరుతలింగముగట్టియుది నమ్మఁ జాలక
పరువత మేఁగిన బత్తుఁడ నైతి
సరుస మేకపిల్ల జంకబెట్టుక నూఁత
నరయు గొల్లని రీతి నజ్ఞాని నైతి ॥చిత్త॥

ముడుపు కొంగునఁగట్టి మూలమూలల వెదకే
వెడమతి నైనే వెర్రిడ నైతి
విడువ కిక్కడ శ్రీ వేంకటేశ్వరుఁడుండ
వీడగానక మందబుద్ధి నేనైతి ॥చిత్త॥ (1-19)

అని తనను గొల్లవానితో పోల్చుకొని చంకనే మేకపిల్లని పెట్టుకొని ఊరంతా వెదకిన గొల్లవానిలా, ముడుపు కొంగున పెట్టుకొని మూలలంట వెదికే వెర్రివానిలా మనసులోనే శ్రీ వేంకటేశుని పెట్టుకొని ఎక్కడెక్కడో దేవుణ్ణి వెదికే అజ్ఞానినయ్యానని తనలో ఆవేదన ఆ భగవంతునికినివేదించుకొన్నాడు.

భగవంతుడు సర్వసృష్టికి నిర్వాహకుడు. అతడు జీవాత్మునిలో అంతరాత్ముడై ఉంటాడు. జీవుడి చేష్టలన్నింటికి అతడేకర్త, శరీరానికి, దానిపోషణకు అనువగు సంపదలన్నీ జీవునికిచ్చేవాడతడే. ఇది తెలియక జీవుడు కర్తృత్వాన్ని తనపై పెట్టుకొని కష్టపడుతున్నాడు. ఇతరుల నాశ్రయిస్తున్నాడు. ఇది మిక్కిలి శోచనీయమైన స్థితి. ఇలాంటి తన అజ్ఞతకు ఆవేదన పడుతూ అన్నమయ్య -

ఇందుకుఁగా నామొరఁగవి - నేమని దూరుదును
అందియు నిను నేఁదెలియక - అయ్యోనేనిపుడు

ఆతుమలోననుండి - యఖిలోపాయములు
చేతననకునీవే - చింతించఁగాను
కాతరపడి నేను - కర్మనవచుఁబనులు
యాతలఁజెప్పఁగఁబానే - నిన్నిరో ॥ఇందు॥

తనువిటు నేఁగి - తగుభాగ్యమునేనై
అనువుగ జీవుని నే - యటునే వేలఁగను
తనియక నేనొరులు - దాతలనుకొని పోయి
నకనుఁగొని వేడఁగ దొడగేఁ - గటకటా ॥ఇందు॥

శ్రీ వేంకటాద్రిమీఁనుండి - చేరికన్నెదుటను
సేవగొనియిటేకృప - సేయఁగాను
నోవలఁగన్నవారెల్లాఁ - జుట్టములంటా నేను
జీవులతో బొందుసేసేఁ - జెల్లఁబో ! ॥ఇందు॥ (11-1-176)

అందుబాటులోనేవున్న నిన్ను తెలుసుకోలేక నా అజ్ఞానానికి ఏమని నిందించుకోను. నా ఆత్మలో ఉండి ఉపాయాలను అందించేది నీవే. కాని అది తెలుసుకోలేక ప్రజ్ఞంతా నాదే అనుకొంటాను. నాకు శరీరాన్ని, సిరిసంపదలను ఇచ్చి ఒక మనిషిగా నిలబెట్టినది నీవే అయినప్పటికి దాతలంటు వేరే ఉన్నారని వారిని అడగడానికి సిద్ధపడతాను. శ్రీ వేంకటాద్రి మీద ఉండి ఏమరకుండా నా క్షేమాన్ని కాంక్షించేది నీవు. కాని చుట్టాలే నన్ను ఆదుకొనేవారనుకొని వారిపొందుకే మురిసిపోయి నిన్ను దూరంచేసుకొంటాను. అని వేడ్కొన్నాడు.

ఇంకను తన అజ్ఞానాన్నిగూర్చి

ఆలాగు పొందులును నటువంటి కూటములు
యీలాగులౌటనేఁడిదె చూడనయితి ॥పల్లవి॥

అడియాసచూపులకు నాసగించితి గాని
వెడమాయలనిలోను వెదక లేనైతి
కడువేడుకల దగిలిగాసిఁబొందితిఁ గాని
యెడలేని పరితాప మెఱఁగలేనైతి ॥ఆలా॥

చిరునగవుమాటలకుఁ జిత్తగించితిఁ గాని
తరితీపులని లోనుఁ దలఁప లేనైతి
వరుస మోహపుఁ బసల వలలఁ జిక్కితిఁ గాని
గరువంపుఁ బొలయలుక గానలేనైతి ॥ఆలా॥

శ్రీ వేంకటేశ్వరునిఁ జింతసేసితిఁ గాని
దేవోత్తమునిలాగుఁ దెలియలేనైతి
యీ వైభవము వై నిచ్చగించితిఁ గాని
యీ వైభవానంద మిదిపొందనైతి ॥ఆలా॥ (1-30)
"భావించనేరనైతి - పశుబుద్ధినైతిని" ॥3-20॥
"పుట్టుగెల్లా నజ్ఞానము పొంతనేవుంటిఁ గాని
వొట్టి నీ విజ్ఞానము నొల్లనైతిని" ॥3-60॥

అని పలు సంకీర్తనల్లో తన ఆవేదనను వెలువరించాడు.

కాలము వృథాకావడానికి సంబంధించిన ఆత్మనివేదన

మనిషి జీవితంలో కాలం చాల విలువైనది. వెలకట్టలేనిది. జరిగిపోయిన కాలం మరలా వెనుకకు రాదు. కాలానికి గల ఈ ప్రాధాన్యాన్ని అన్నమయ్య గుర్తించాడు. అందుకే ఐహికవిషయాలతోనే కాలమంతా వృథా అయిందని పశ్చాత్తాపం చెందాడు.

"గాలినేపోయఁ గల కాలము
తాలిమికిఁ గొంతయుఁ బొద్దులేదు ॥పల్లవి॥

అడుసుచొరనే పట్టెనటునిటుఁ గాళ్ళు
గడుగుకొననేపట్టెఁ గల కాలము
ఒడలికి జీవుని కొడయఁడైన హరిఁ
దడవఁగా గొంతయుఁ బొద్దులేదు ॥గాలి॥

శిరసు ముడువఁ బట్టి చిక్కుదీయఁగఁబట్టి
గరిమలఁ గపటాలఁ గలకాలము
తిరువేంకటగిరిదేవుఁడైన హరి
దరిచేరాఁ గొంతయుఁ బొద్దులేదు        ॥శాలి॥ (1-14)

ఇందులో అడుసులోదిగి కాళ్ళు శుభ్రంచేసుకోవడంతోనే కాలమంతా గడిచిపోతోంది అంటే అకృత్యాలు చేయడం, వాటిని సరిదిద్దుకోవడంతోనే సరిపోతోందికాని మనసులో ఉన్న హరిని స్మరించడానికి ఒక్కక్షణంకూడ తీరిక ఉండదు. తలవెండ్రుకలను చిక్కుదీయడం, అలంకరించడంతో సమయమంతా వ్యర్థంగా గడిచిపోతుందేగాని తిరువేంకటగిరి దేవుడైన హరిని చేరడానికి బొత్తిగా సమయంచాలదని అన్నమయ్య ఆత్మనివేదన.

'ఏడసుజ్ఞాన మేడ తెలివి నాకు అనుకుంటూ ఉండగానే కాలం బూడిదలో హోమమైపోయింది. ఇది మేలో అది మేలో అని ఆలోచనలో ఉండగానే కాలం పొదచాటు మృగమయింది. దుఃఖం ఇంతట తీరుతుంది అంతట తీరుతుందనుకొంటు చింతలలో నేనుండగా నిప్పుచెంత పెట్టిన వెన్నలా కాలం కరిగిపోయింది. ఇక్కడ సుఖం నాకక్కడ సుఖం అని ఊరూర తిరుగుతుండగా తిరువేంకటపతిని చూడకుండానే కాలం గడిచిపోయింది. ఈ విధంగా కాలాన్ని వృథాచేయడమే గాని నేను సద్వినియోగపరచుకొనేదెప్పటికని అన్నమయ్య ఆవేదనపడుతున్నాడు.'[1]

ఇటువంటిదే మరొక కీర్తన —

"పోయంగాలము వృథయ్యె పుట్టిన మొదలుంగటకట
నీయెడ నామది నిజమై నిలుచుట యెన్నఁడొకో
కుడిచిన నాఁకలిదీరదు కుడువఁగఁ గుడువఁగ మైపె
కడుఁ బొదలెడు దేహముమీది గడచుటయుఁక నెట్లు
కుడువక మానుట యెన్నడు కోరికదీరుట యెన్నఁడు
తడయక నీ రూపము నేఁ దలఁచుట లెన్నఁడొకో    ॥పోయ॥

1. అధ్యాత్మ సంకీర్తనలు సంపుటం 1 - 48 వ కీర్తన.

జీవుడు పుట్టిన మొదలును ఁ జాతికి నూటటుచాలక
యేవిధమున భుజియించిన నెడయదు దీపనము
శ్రీ వేంకటపతి నాకిఁక శ్రీ కరుణామృతమియ్యక
పావనమందదు నామది పాలించందగదా (పోయ) (1-153)

"బాలులుయిసుక గూళ్ళు పస గట్టి కాడినట్లు
వేలి వెట్టి వాఁడు గంతు వేసినయట్లు" (2-37)

శ్రీ వేంకటేశ మిమ్ము కొలువక ఇన్నాళ్ళు కాలం ఊరకే గడిపామని అన్నమయ్య తన ఆవేదనను శ్రీ వేంకటేశ్వరునికి నివేదించుకొంటున్నాడు.

<u>ఇంద్రియలోపట్టు:</u>

ఇంద్రియాలు జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు అని రెండు విధాలు. ఇంద్రియ నిగ్రహం కలిగిన వ్యక్తి సమస్తాన్ని విడిచిపెట్టి మోక్షమార్గాన్ని చేరుకోగలుగుతాడు. అందుకే మహాత్ములెప్పుడు తమకు ఇంద్రియనిగ్రహం ప్రసాదించమని భగవంతుని వేడుకొంటారు. అలాగే అన్నమయ్యకూడా ఇంద్రియములలకు లోనవుతున్న తనమనసును గూర్చి ——

"ఏ దిగతి నేనొక్కఁడనే యెందరికోపుదును
నీదయతోమన్నించఁ గదవే నీరజనాభా (పల్లవి)

మోహాంధకారంయెకడచూచిన ముంచుక వున్నది
దేహాభిమానము అందుకుఁదోడు దీకొని వచ్చీని
సాహసభూతము ఘనహింసలకే చా పించీఁ జేయి
దాహపుటాసలు వెనుకముందర తరవులు వెట్టీని (పది)

కోపాగ్నికణములు సారెకుఁ జుట్టుకు గుబ్బతిలఁ దోడఁగె
షైషై వయోవికారంబులు చలపట్టుక తిరిగీని
చాపలగర్వము యెమ్మరిన్నైనా సాధింపించీని
తీపులధనములు మేఁది మేఁదనే తీదీపులు రేఁచీని (పది)

భావజ విలాసమప్పటప్పటికి బలుములు చూపేని
వేవేలు సంపద లెందుచూచినా వేడుక సేసేని" (2 - 300)

అని ఆవేదన చెందుతూ ఈ ఇంద్రియాలు నాకెట్లా అధీనమవుతాయి. ఆశ్రయించినవారిని ఉద్ధరించడంలో సంతోషంగల అలమేల్మంగపతివైన ఓ నీవే నన్ను కాపాడాలని శ్రీ వేంకటేశ్వరునికి మొరపెట్టుకొంటున్నాడు.

ఇదే భావాన్ని తెలియజేస్తూ, శ్రీ కలుపూరు వెంకట నారాయణగారు తమ 'అనుష్ఠాన వేదాంతగేయం' లో

"ఇంద్రియంబుల మనసు నిలిపిన
అంధుడైనను ముక్తిపొందును
ఇంద్రియంబుల నిగ్రహించని
చంద్రుడైన పసందులేదని" [2]

తెలిపారు.

ఇంకను ఇంద్రియాలనుగూర్చి అన్నమయ్య

"మొలవెట్టెదము మీకు మొగసాలవాకిటను
వేట గ్రుచొచ్చితి మీకుమము గావరో
అంచెల మా విజ్ఞానమనెడి కామధేనువు
పంచేంద్రియపు రొంపి బడినది
మించి వైకుంఠాన కేగే మేటి తెరువరులాల
దించక యెత్తెత్తి వెళ్ళ దియ్యరో" (1-506)

"దేవయాతగవు దీర్చవయ్యా
వేవేలకు నిది విన్నపమయ్యా

---

. అనుష్ఠాన వేదాంతగేయం, వేదాంతభేరి మాసపత్రిక - సంపుటం 7 సంచిక 12 డిశంబర్ 1969.

తనువునఁ బొడమిన తతి నింద్రియములు
పొనఁగి యొకటికిఁ బోవునయా
పెనఁగి తల్లికడ బిడ్డలు భువిలో
యెనగొని యొకటి కేఁగుదురయ్యా" ॥1-435॥

"కలిమిగల యింద్రియపుఁ గా పులుండిన వూరు
యెలమి నా కొసఁగితివి యేలు మనుచు
అలసి వీరల నేను నాదరించక కినిసి" ॥2-62॥
"రంటదెప్పుటింద్రియాలరష్మెతిఁ గావవేవో
అంటిన శ్రీ వేంకటాద్రి ఆదిమూలమా" ॥2-66॥

"వొక్క దేహమున నున్నయంగములు
పెక్కు విధముల్నై [illegible]రసినవి
చిక్కులఁ గొన్నిటి సిగ్గులదాఁతురు" ॥2-76॥

అని ఆవేదనాపూర్వకంగా పలు సంకీర్తనల్లో భగవంతునికి నివేదించాడు.

## సంసారంపట్ల

అన్నమాచార్యులు ఇద్దరాండ్రను కట్టుకొన్న సంసారి. అయినా అతడు తామరాకుపై నిల్చిన నీటిచుక్కవలె సంసారాన్ని సాగిస్తూనే సంగరహితుడనిపించుకొన్నాడు. ఈ సంసారంపట్ల తన ఆవేదనను ఈ కీర్తనలో పేర్కొన్నాడు.

"సడిబెట్టెకటకటా సంసారము - చూడ
జడధిలోపల యీత సంసారము !
జమునోరిలో బ్రదుకు సంసారము - చూడ
~~జమునోరిలో బ్రదుకు సంసారము - చూడ~~
చమురు దీసిన దివ్వె సంసారము
సమయించుఁ బెనుదెవులు సంసారము - చూడ
సమరంబులో నునికి సంసారము

సందిగట్టిన తాడు సంసారము - చూడ
సందికంతల త్రోవసంసారము
చందురుని జీవనము సంసారము -చూడ
చందమేవలెనుండు సంసారము ॥ 1-199॥

"యెందాకా సంసారమెనసి తాఁ జేసేను అందాకాలంపటాలవి పోవు" ॥ 1-505॥

అని 'సంసారపు నాటకశాలలో ప్రతిమన్నేతి' ॥ 2-6॥
అని అన్నమయ్య సంసారాన్నిగూర్చి పలువిధాల ఆవేదన చెంది భగవంతునికి మొరపెట్టుకొన్నాడు.

మరల అన్నమయ్యే

'' ఇదివో సంసారమెంత సుఖమోకాని
తుదలేని దుఃఖమను తొడవుగడియించె ॥ పల్లవి॥

పంచేంద్రియంబులను పాతకులుదేనుఁ దెచ్చి
కొంచెపు సుఖంబునకుఁ గూర్పఁ గాను
మించి కామంబనెడి మేఁటి తనయుండు జని
యించి దురితధన మెల్లగడియించె ॥ ఇది॥

పాయమనియెడి మహాపాతకుఁడు తనుఁదెచ్చి
మాయంపు సుఖమునకు మరుపఁ గాను
నోయగపు మోహమను సుతుఁడేచి గుణమెల్లఁ
బోయి యీ నరకమను పురము గడియించె ॥ఇది॥

అతిశయుండగు వేంకటాద్రీశుఁడను మహా
హితుడు చిత్తములోన నెనయగాను
మతిలోపల విరక్తి మగువ జనియించియు
ప్రతియయి మోక్షసంపదలు గడియించె ॥ఇది॥

అని సంసారాన్నిగూర్చి చింతించాడు ఈ కీర్తనలో 'కామమోహాలు' పుత్రులుగా 'విరక్తి' పుత్రికగా పేర్కొనబడ్డాయి. దుష్టులైన పుత్రులకన్నా గుణవతైన పుత్రికే మేలన్న విషయం దీనివల్ల వ్యక్తమవుతుంది.

"మిసమిసే మెరువగ మెల్లన చేరిరి: ముసిడిమాని ఫలములు చూచి
రసమని సంసారపు బాలకులిదె: విసిగిచేదుగని విరుగగ లేరు" {11-2-4}

అని అన్నమయ్య మరొకచోట పేర్కొన్నాడు.

ఇందులో పేర్కొన్న ముసిడిమాని ఫలాలు మిక్కిలి చేదుగలవి. సాధారణబాలకులైతే చేదువాటికి దూరంగా ఉంటారు. కాని ఇందులో చెప్పబడిన సంసారపు బాలకులు సంసారమనే ముసిడిమానిఫలం చేదుగా ఉన్నా దానినే తీపువ రసమని భావిస్తున్నారు. కాని అందులోనుండి తప్పించుకోలేకపోతున్నారని అన్నమయ్య ఆవేదన.

బంధువులపట్ల

అన్నమయ్య తన జీవితంలో బంధువులవల్ల అనేకబాధలుపడినట్లుగా కనిపిస్తోంది. అందుకే అతడు పలు పలుసందర్భాలలో బంధువులపట్ల తన ఆవేదనను తెలియజేస్తూ అనేక కీర్తనలు వ్రాశాడు.

తాళ్ళపాక చిన్నన్నవ్రాసిన 'అన్నమాచార్యుల జీవిత చరిత్రం'లో

"నీకోఁత కొలఁది నాదెట్టఁగిన వదినె
చేకోఁత పడఁగాదు చేరోఁతయనుచు
వారి చరాచర దేహియని పెద్దలనఁగ
నిరవొంద నెట్టఁగియు నిటు సేయఁదగునె" [3]

"ఎన్నటిచుట్టంబు లిటువంటివార
లెన్నటి బంధుండ నేను వారలకు" [4] అని

---

3, 4 అన్నమాచార్య జీవితచరిత్రం - తాళ్ళపాక చిన్నన్న. పుట 12.

అన్నమయ్య తిరుపతికి వెళ్ళే భక్తబృందంతో సాగిపోయినట్లుంది.

అన్నమయ్య వ్రాసిన చిన్నికృష్ణశతకంనుంచి వెనంపాటి వేంకట సుబ్రహ్మణ్యంగారు

" అందరు దొడ్డలే - అందరు సుద్దులు
చెప్పగలరుగాని - చేయలేరు

అందరు రాజులు - అందరుపాలకులే
పాపపుణ్యాలేదల - పంగలేరు

అందరు బంధులు - అందరు నేస్తులు
కుట్టు కష్టాలాదు - కోగలేరు " [5]

అను పదాన్ని పేర్కొని అన్నమయ్య జీవితాంశాలతో ఈ పద్యాంశాలకు సంబంధం ఉందన్నారు. అన్నమయ్య బాల్యజీవితం వేదనాపూర్వకమయిందని అందుకే అతను తన ఊరిచుట్టూవున్న దేవుళ్ళక్కు తెలుపుకొని వేడుకొన్నాడని చివరికి ఇంటిబాధలు పడలేక పడుతూ, చేలో వేలు కోసికొని తిరుమలకెళ్ళేయాత్రికుల వెంట తిరుపతి వెళ్ళాడని, లేకపోతే తనతల్లిదండ్రులను స్నేతం వదలివెళ్ళే దృఢనిశ్చయం అతనికి కలగదని శ్రీ సుబ్రమణ్యంగారు తెలిపారు. [6]

ఈ పదాన్నిబట్టి చూస్తే అందరూ బంధువులు, మిత్రులే అయిన అవసర సమయాలలో అంటే కష్టాలలో సాయపడలేదని ఆవేదన చెందినట్లు కనిపిస్తోంది.

అన్నమయ్య వ్రాసిన చెన్నకేశవ శతకంనుండి

" జ్ఞాతులందరు బాధించి సేతసేయ
తల్లిగారాబమున నేదు దరిసెనంబు
అమ్మ చూపెను తాళ్ళపాకన్న ! తలప
గన్నన వరదాళ్ళ ండు బుజ్జిన్న కేశ ! " [7]

---

5,6 అన్నమయ్య చిన్నికృష్ణశతకం, సప్తగిరి ఏప్రెల్ 1988 తి.తి.దే. మాసపత్రిక పుట. 19
7. అన్నమయ్య చెన్నకేశవశతకం - సప్తగిరి మార్చి 1984 పుట - 42.

అను పద్యాన్ని శ్రీ మైనంపాటి సుబ్రహ్మణ్యంగారు పేర్కొని అన్నమయ్య దైవభక్తి, వివేకం, అతనిపై ప్రజలకుగల అర్థరాభిమానాలకు ఓర్చుకోలేక దాయాదులు అన్నమయ్యకు చేతబడి చేశారని, చెన్నకేశవుని అనుగ్రహాన ఆ ఆపద పోగొట్టుకొన్నాడని వివరించారు. అందుకేనేమో 'ఏకనాదము తంత్రి తెంచిన ఎదవగ్రామము తాళ్ళపాక' అని తన గ్రామాన్నే నిరసించినాడన్నమయ్య అని వీరు తెలిపారు.

అన్నమయ్య సంకీర్తనల్లో

"అన్నలంటాఁ దమ్ములంటా ఆండ్లంటా బిడ్డలంటా
వన్నెల నప్పులుగొన్నవారువో వీరు" ‖1-224‖

అని ఆవేదనతో ఒకచోట పేర్కొన్నాడు. సాధారణంగా లోకంలో అప్పులు తీసుకొన్నవారు తీర్చకుండా మరణిస్తే, ఎవరివద్దనుండి తీసుకొన్నారో వారికడుపున పుడతారని ఒక ప్రతీతి ఉంది. భార్యా, బిడ్డలు, మొదలైన సంబంధాలన్నీ అలా ఏర్పడినవే. దీనికి ఉపపత్తిగా "ఋణానుబంధ రూపేణ పశుపత్నిసుతాలయ" అనే సూక్తిని పేర్కొనవచ్చు. అన్నమయ్య ఈ భావాన్నే తన కీర్తనలో పలికించాడు.

"చుట్టంబులా తనకు సుతులు గాంతలుఁ జెలులు
పట్టియాసలఁ బెట్టువారేకాక
తగు బంధులా తనకుఁ దల్లులును దండ్రులును
వగలఁబెట్టుచుఁ దిరుగువారేకాక
అంతహితులా తనకు నన్నలును దమ్ములును
వంతువాసికిఁ బెనఁగు వారే కాక" ‖1-179‖

అని అంటాడన్నమయ్య "ఆ య్యోహోయనేప్రాయం, కాలం, వీరంతా శాశ్వతం, వాళ్ళతోనే నేనుంటాను నాతో వాళ్ళుంటారు అని నమ్ముకొని హరిని ఏమాత్రం ఆత్మలో తలంపకపోతినే' అని హృదయ పరితాపం చెందాడు.

" బరాలువందిలివెట్టి పరగ( జిత్తములిగె
దయమాలి తిరుగనాత్మజు(డొక(డుగలిగె " {1-129}

" ఈపాటలోని దయమాలిన కొడుకు నరసింగన్నయేనా? అని సందేహింపవలసివచ్చుచున్నది " [8]
అని గౌరిపెద్ది రామసుబ్బశర్మగారు పేర్కొన్నారు.

ఈ సుతుడు నరసింగన్నేకావచ్చు. అన్నమయ్య ఈ పెద్ధంగా ఆవేదనగా పలికడానికి కారణం నరసింగన్న రాజాశ్రయాలను కోరినాడేమో. అన్నమయ్యకు అదినచ్చదు. ఈకారణంవల్నే, కాబోలు అన్నమయ్య పెద్దకుమారుడు నరసింగన్న ఉన్నప్పటికి తన సంకీర్తనా యజ్ఞనిర్వహణ బాధ్యతను రెండవకుమారుడైన పెదతిరుమలయ్యకు అప్పగించాడు.

ఇంకా బంధువులనుగూర్చి

" యేడచూట్ఠాలేడ బంధులేడ వొందులెవ్వరూ
తోడైనవారుగారు " {1-88}

' యొకటడి చుట్టము దనకు నీజీవుడు ' {1-97}

" ఎట్టుచేసిన(జేసె నేమిసేయ(గవచ్చు
చుట్టపు విరోధంబు సూనాస్త్రి చెలిమి " {1-104}

" సంతల చుట్టరికాల జడిసితి ని కగావు
అంతరాత్మ నాపాలి ఆదిమూలమా " {2-66}

" చుట్టపు సమ్బంధాన నో(కితే పరబాధలు
చుట్టుకోక లోనుగాక జను(గుటే బుద్ధి " {2-195}

అని ఆవేదనచెంది భగవంతునితో మొరపెట్టుకొన్నాడు.

అన్నమయ్య ఒకచోట

" తగుచుట్టరికాలలో ధనమే చుట్టరికము " {3-551}

అని పేర్కొన్నాడు. అతని బంధువుల్లో ఎవరైనా అతనికి ధనంలేదని చిన్నచూపుచూసి ఉండవచ్చు. ఆకారణంగా అతడిలా ఆవేదనపడి ఉంటాడు.

రాజాశ్రయంపట్ల

బాల్యంనుంచి అన్నమాచార్యునికి పరమాత్ముని సేవేతప ఇతరవిషయాల్లో ఆసక్తిలేదు. అతడెప్పుడు రాజుల కొలువులలో ఉండాలనిగాని, సమస్తభోగాలు అనుభవించాలనికాని కోరుకోలేదు. షైగా రాజులసేవ కత్తిమీద సాములాంటిది. వారికి ఆగ్రహ వచ్చినా, అనుగ్రహం వచ్చినా పట్టడం కష్టం. ఇది అన్నమయ్యకు స్వానుభవం. అందుకే అతడు రాజాశ్రయాలను కోరుకోలేదు. రాజాశ్రయాలంటే తనకెందుకిష్టంలేదో ఈ క్రింది సంకీర్తనలో చెబుతున్నాడు.

"వెఱతు వెఱతు నిండువేడుక పడనిట్టి
కుఱుచబుద్ధులనెట్టుగూడుదునయ్య ॥ పల్లవి ॥

దేహమిచ్చినవాని( దివిరిచంపెడువాడు
ద్రోహిగాక నేడు దొరయట
ఆహికముగ నిట్టి అధమవృత్తికి నే
సాహసమున నెట్టుచాలుదునయ్య

తోడ(బుట్టినవాని తొడరి చంపెడు వాడు
చూడ దుష్టు(డు గాక సుకృతియట
పాడైన యిటువంటి పాపబుద్ధులు సేసి
నేడ నిలువ నెట్టు నేరుతునయ్య

యింటి వేలుపు వేంకటేశ్వరు(దనవెంట
వెంట(దిప్పెడువా(డు విభు(డట
దంటనై యాతని దాసానుదాసినై
వొంటినుండెదనేమి నొల్లనోయయ్య" ॥ 1-235 ॥

'సంగమవంశ చివరి పాలకులలో విరూపాక్షరాయలు విషయాసక్తుడు కావడంవల్ల అతని దుర్మార్గపు పాలన సహించలేక అతని పెద్దకుమారుడు రాజశేఖరరాయలు అతన్ని చంపించాడు. {1478} రాజశేఖరరాయలను అతని తమ్ముడైన రెండవ విరూపాక్షరాయలు చంపించాడు. కాని రెండవ విరూపాక్షరాయల పరిపాలన ప్రజలకు నచ్చలేదు. దీన్ని ఆసరాగా తీసుకొని రెండవ విరూపాక్షరాయలకు వ్యతిరేకులయినవారి సహాయంతో సాళువ నరసింహ రాయలు రాజును వెడలగొట్టి విజయనగర సింహాసనాన్ని ఆక్రమించాడు. అంతటితో సంగమవంశం అంతరించింది.[9] {1487}

రాజ్యకాంక్షకోసం రాజులుచేసిన పితృ, భ్రాతృహత్యలు ప్రత్యక్షంగా తెలుసుకొన్నందువల్ల అన్నమయ్య అలాంటి కుబుద్ధులనుకూడడానికి భయపడి వేంకటేశ్వరునికి దాసునిగా ఉంటేనేకాని ఇంకేమీ ఒల్లనని ఈ కీర్తనలో ఆవేదనతో విన్నవించుకొన్నాడు.

క్రీ.శ. 1490 ప్రాంతంలో సాళ్వనరసింహరాయలు మరణించాడు. అతని తనయుడైన ఇమ్మడి నరసింహరాయలు బాలుడవడంవల్ల అతన్ని చాటుగా పెట్టుకొని సర్వసేనాధిపతి అయిన తుళువ నరసనాయకుడు రాజ్యాన్ని కైవసం చేసుకోడానికి ప్రయత్నిసున్నాడు. ఆ సమయంలో అన్నమాచార్య కుటుంబంవారు సాళువరాజు పక్షం వహించి ఉంటారని తుళువ నరసనాయకునికి ఉన్న చాలామంది ప్రతిపక్షులలో వీరు ప్రధాన పాత్ర వహించి ఉంటారని[10] వేటూరి ఆనందమూర్తిగారు పేర్కొన్నారు.

ఈ విషయాన్నే తలపించేదిగా ఈ క్రింది కీర్తన ఉంది.

"ఏమిసేయవచ్చు గర్మమెట్టిదంతేకాని లేదు.
తాము సేసినంతవట్టు తమకుఁ బోరాదు
అడిగి పరుల బదుకాసపడ్డా లేదు. భీతి
విడిచి నెత్తుటఁదోఁగి వీరుఁడైనా లేదు

9. డా. వేటూరి ఆనందమూర్తిగారి తాళ్ళపాక కవుల పదకవితా భాషాప్రయోగ విశేషాలు. పుట. 483.
10. డా. వేటూరి ఆనందమూర్తిగారి తాళ్ళపాక కవుల కృతులు - వివిధ సాహిత్యప్రక్రియలు. పుట. 112.

అడవులెల్లాఁ దిరిగి అలమటించిన లేదు
యిడుమపాటుకు (జొచ్చి యియ్యకొన్నాలేదు.

వచ్చి వచ్చి వనితల వలపించుకొన్నాలేదు
పై మేడలు గుఱ్ఱము నెక్కి మెరసినాలేదు
యెచ్చరిక ( దిరువేంకటేశుఁగొలువకవుంటే
యిచ్చటనచ్చట సుఖమించుకంతా లేదు. ॥1-55॥

తనకుటుంబంవారు రాజకీయాలలో ప్రవేశించడం అన్నమయ్యకు ఇష్టంలేనట్లుంది. అందుకే తిరువేంకటేశుని కొలువక ఎక్కడ ఉన్నా సుఖంలేదని ఆవేదనతో పేర్కొన్నాడు.

ఇమ్మడి నరసింహరాయలని నరసనాయకుఁడు పెనుగొండలో బంధించినపుడు అన్నమయ్య ఈ విధంగా ఆవేదనపడ్డాడు. 11

"దిక్కులేకపోయె నిటేల దినదినము
వెకటపులోకమేలే విభుఁడిమ్మ(డో" ॥12-154॥

"గుత్తముగా నెల్లవారు ( గుడిచేటి కంచము
ఎత్తుకలో (బట్టుకొనె నెవ్వఁడో దొంగ
కొత్తగా నేయింతి గట్టికొక బయటవేసిన
మొత్తనిదంటా ( బట్టమింగ నెవ్వడో" ॥12-154॥

ఈ పదంలో కవి తనకెవరో తిండి బట్ట లేకుండ చేయడం గూర్చి వాపోయాడని శ్రీ ఆనందమూర్తిగారు వివరించారు. 12

అప్పటివరకు జరిగిన రాజకీయ పరిణామాలు చూచి చూచి అన్నమయ్య విసుగు చెందాడు. అప్పటికతను వృద్ధాప్యదశలో ఉన్నాడు. తన కుటుంబంవారు రాజకీయాలపట్ల ఆకర్షితులై అందులో ప్రవేశించడం అన్నమయ్యను బాధించింది. అందుకే ఇలా ఆవేదన పడ్డాడు.

---

11, 12 డా. వేటూరి ఆనందమూర్తిగారి తాళ్ళపాక కవుల కృతులు వివిధ సాహిత్య ప్రక్రియలు. పుట. 112

" వెగ్గలమింతాదు- వృథా వృథా
తగ్గిపరులతో - ధైన్యములేలా

పెంచఁగఁ బెంచఁగఁ - బెరిగీనాసలు
తుంచఁగఁ దుంచఁగఁ - దొలఁగునవి
కంచము కూడును - కట్టినకోకవు
వంచన మేనికి - వలసినదింతే

తడవఁగఁ దడవఁగఁ - దగిలీబంధము
విడువఁగఁ విడువఁగ - వీడునవి
గుడిశలోన నొక - కుక్కిమంచమున
వొడలు సగమునను - వుండెడిదింతే ‖10-242‖

ఇంకా రాజాశ్రయంపట్ల తనకుగల ఆవేదనను ఈ క్రింది సంకీర్తనలలో వ్యక్తం చేశాడు.

" నరహరిఁ బూజించినయట్టికరములు నరులసేవసేయ నరుహాములా
మురహరు శరణని మొక్కిన శిరసున మూఢులకు మొక్కనుచితములా" ‖2-313‖
" ఎఱుకమాలినబుద్ధి యెవ్వరైనా బతులంటా
తెఱఁగెఱఁగక వీధిఁ దిరిగేము" ‖1-94‖
" ఏది తుద దీనికేది మొదలు
ఎన్నికొలువులు తనకు నెన్నియనుచరణలు" ‖1-102‖
" నీవేలికవుమాకు ! నీదాసులము నేము
అవలనితరుల నేమఁగఁ బొయ్యేమా" ‖1-455‖

తనవసతులపట్ల:-

ఇక్కడ 'వసతులు' అంటే తన సుఖజీవనానికి అవసరమైన ధన, కనక, వస్త్ర, వాహనాలు. అన్నమయ్య వటిపట్ల తన ఆవేదనను ఇలా తెలియజేస్తున్నాడు.

' రాజసస్థానమట రవణహేసత్త్వమట
తేజమట నలువంక దిరిపెంపట '
వాజివాహనములట వా(డి లేదట తొంటి
పూజ ఫలమిది వెలితి భోగమౌ(గాదో" (1-247)

" తగ బసిడి చూచి నేధర్మము మరచేవా(ర
జగలి విజ్ఞానము సరవెరి(గేనా" (3-108)

" పుట్టని జన్మము లేదు పొందనిభోగములేదు
నెట్టని మాయల ( జిక్కినే ( దొల్లి
కొట్ట(గొన కెక్కలేదు కోరిమొదలనులేదు
నట్టనడువనున్నది నా బ్రదుకు" (3-110)
అ ని మిక్కిలి వొగిలాడు.

' తనకు ధనాన్ని భగవంతుడే ఇచ్చేడు. ఇక తానెందుకు భగవంతుని పట్టించుకొంటాడు. అందులో బంగారం అసలే అజ్ఞానమూలం. భగవంతునికైనాసరే బంగారాన్ని ఇవ్వడానికి తాను వెనకాడతాడు. అసలు తనజన్మలో సిరులను భగవంతుని కింద ఖర్చుపెట్టగలనా? అని అన్నమయ్య ఆవేదన. (3-207)

" ధరలో( బసి(డి లేదా తగలినాయాస లేదా
సిరులయజ్ఞానపు చీకటి లేదా
అరయ ( జవులు లేవా అందుకోనాలికె లేదా
యిరవై నిన్ను ( గొలుచుటిందుకటవయ్యా?" (2-454)

అని భగవంతుని కొలుస్తున్నప్పటికి తనకు సిరులమీద, పసిడిమీద కలిగే ఆసలను ఎందుకు తొలగించడం లేదని ఆవేదనగా ఆ భగవంతుని ప్రశ్నించాడు.

చివరకు

" పట్టుచున్నవి నానా ప్రకృతులవోజలు
పుట్టుచున్నవి యనేక భోగేచ్ఛలు
చొట్టుకొనుచున్నవి సులభపు వేడుకలు
యిట్టివి నానడతలు యేది గతి యిక[illegible] ॥3-221॥

సరినెన్నభుజియించి చాలునన్నయన్నమే
అరిది నే డపటిని నాసరే( చేని
ధరలో రాతిరిగూడి తనిసిన సతులే
పరగనపటిని పిభ్రాంతిరే( చేని
పూత మాయ(గట్టి విడిచిన మలినపు(గోకలు
యీయెడ నుదికి తేనేయిచ్చరే(చేని
కాయమున్నే [illegible](టి పెట్టి గట్టివేసిన నొవ్వులు
మాయల్నె దినదినము మమత రే(చేని " ॥3-352॥

అని ఆవేదనగా భగవంతునకు నివేదించి వాటినుండి తనను విముక్తిచేయుమని
వేడుకొన్నాడు.

ఇంకా తనకు సంబంధించిన ఈ క్రింది విషయాలలో ఆవేదనపడి ఆ భగవంతునికి
నివేదించుకొన్నట్లుగా కనిపిస్తోంది.

అనేక సంకీర్తనల్లో అతడు అప్పులనుగూర్చి వ్యక్తంచేసిన తీరునుబట్టి అతని జీవితం చాలావరకు
అప్పులతో గడిచిందని తెలుస్తోంది. అప్పులు అతన్ని అమితంగా బాధించినట్లున్నాయి అందుకే

" అప్పులవారే అందరును
కప్పగ దిప్ప గ గర్తలు వేరే

ఎక్కడచూచిన నే ప్రపంచమున(
చిక్కులు సిలుగులు( జింతలునే
దిక్కెవ్వరు యీ తిదీపులలో(
దికుం ముక్కులకు దేవుడె కాక ॥1-81॥

అని ఆవేదన చెందేడు.

'అప్పులేని సంసారమైనపాటేచాలు
తప్పులేని జీతమొక్కటారమైన(జాలు
తిట్టులేని బ్రదుకొక్క దినమైన నదెచాలు
ముట్టులేని కూడొక్కముద్దె(డే చాలు
గుట్టుచెడి మనుకంటే కొంచెపు మేలైన(జాలు
వట్టిజాలి(బడుకంటే నచ్చినంతే చాలు" ॥1-114॥

అని తలపోశాడు.

'అప్పు తనమీ(ద మోచి అదెంమెన్నాళ్ళున్నుండె
ముప్పిరి వడ్డివారక మూలనుండి నా(బోదు' ॥1-505॥

'అప్పుతీరిన దా(కా నలవోకక్షైనవా
రెప్పుడును (దమవారలే లౌదురు" ॥1-39॥

అని మథన పడ్డాడు.

'సంకెలపెట్టినవేళ చంప(బిలిచినవేళ
అంకిలిగా అప్పుల వారాగినవేళ
వేంకటేశు నామమే విడిపించగతిగాక' ॥1-158॥

అని దేవునిమీద భారంవేసి అతనిని వేడుకొన్నాడు

డా॰ కె॰ సర్వోత్తమరావుగారు -

'ఆంధ్రదేశంలో కొంతభాగాన్ని ఒడ్డెరాజులు పరిపాలిస్తున్నరోజుల్లోనో లేదా ఓఢ్రప్రాంతంలో అన్నమయ్య సంచరించవలసివచ్చిన సమయంలో కాలేదు ప్రత్యేకించిలోనో లేదా రాచరికపు వ్యవహారాలలోనో అన్నమయ్యకు భాషాగతమయిన ఇబ్బంది వచ్చిందేమో అందుచల్లనే'[13]

"వాగినొడ్డె భాషలాడి నొడ్డెవాడన్నెతి
తోగి తెలుంగాడ నేర్చి తెలుంగు వాడన్నెతి' (3-379)

అని ఆవేదన చెందాడని పేర్కొన్నారు. 'గజపతులు పిడాటనగరంనిూద పట్టాభం చూపినపుడు అన్నమయ్య ఒడ్డెభాష నేర్చుకోవలసివచ్చిందని ఆనందమూర్తిగారి అభిప్రాయం'.[14] కాని ఈ విధంగా లోకంలో పెక్కుభాషలుండటం వాటిని మాట్లాడటం అన్నమయకంతగా నచ్చినట్లు కనిపించదు.

అందుకే

'నాలిక బేలితి గాని నానా భాషలెల్లా
తాలిమి హరినామము దడనన్నెతి' (3-283)

అంటాడు.

అన్నమయ్య 95 యేండ్లపాటు జీవించాడు. అతడు జీవించి ఉండగానే ఎవరో తమ ఇంటివారు బాల్యంలోనే చనిపోయారు. పూర్వకాలంలో అకాలమరణాలు లేవు. అందరూ పూర్తికాలం జీవించి మరణించేవారు. తమకన్నాముందు చిన్నవారు మరణిస్తే అది అరిష్టంగా భావించేవారు. అన్నమయ్య ఈ విషయంలో ఇలా ఆవేదనపడ్డాడు,

"వెట్టిమోపువంటి మేను విడనాడివేట
డిట్టిదాటిపోయె నెటువంటి జాణే

13. అన్నమయ్య ఆవేదన. సప్తగిరి మే 1986 పుట. 21.

14. తాళ్ళపాక కవుల పదకవితలు భాషాప్రయోగవిశేషాలు డా. వేటూరి ఆనందమూర్తి, పుట. 486.

కన్నవారిఁ దన్నుఁ బ్రోచునన్నవారి దిగనాడి
వున్నతమైన చోటనుండఁబోయి
తన్నుఁ దా వేంకటపతి దాసులఁ జేరినాఁడు
యెన్నఁడుఁ దిరిగిరాఁడే యెటువంటి జాణే" (1-173)

ఇంకొకవ్యక్తి కొన్ని ఏళ్ళపాటు జీవించి మరణించినట్లున్నాడు. ఆతనిని గూర్చి

' తనవారిని యీసం దగిలి భ్రమయనేల
తనువుం బ్రాణాని కంటె తగులేది
తనువుం బ్రాణందు తగిలి గర్భమునందు
వా శౌర నేకమై యుదయించి
దినములు చెల్లిన తీరిరి యీ ప్రాణంబు
తనువు విడిచిపోయె దయలేక (1-222)

అన్నమయ్య నిర్యాణానికిముందే మరణించిన వీరెవరో స్పష్టంగా తెలియగంలేదు. కాని 'తాళ్ళపాక నరసింగన్న తనయులు ముగ్గురుని గూర్చి తరువాతి కాలంలో మనకేవిషయం తెలియడంలేదు. కాబట్టి వీరు వారై ఉంటారని ఆనందమూర్తిగారు తెలిపారు.[15] ఈ కీర్తనలు ఇరుగుపొరుగువారికి సంబంధించినవికూడా కావచ్చు.

ఇహంకోసం పరితపించేవారు ఎందరో ఉంటారు. కానీ పరంకోసం ప్రార్థించేవారు కొందరే. అన్నమయ్య మహాజ్ఞానాన్వితుడు కావడంవల్ల చాలామంది అతన్ని ఆశ్రయించేవారు. లౌకిక వాంఛలకోసం ఎగబడే సామాన్య జనంపట్ల అన్నమయ్యకు అంతులేని అసహ్యం. అందుకే 'పరమాత్మా నిన్ను కొలిచి బ్రదికే నేను జాలిచేత చిక్కి వెతలు పడలేనని' ఇలా మొరపెట్టుకొన్నాడు.

---

15. డా. వేటూరి ఆనందమూర్తిగారి తాళ్ళపాక కవుల కృతులు వివిధ సాహిత్యప్రక్రియలు - పుట. 108.

"మగఁడు విడిచినా మామ విడువనియట్లు
నగి నా మనసు రోసి నా లోకులు మానరు
తగిలేరు పొగిలేరు దైన్యమే చూపేరు
మొగమోటలను నేను మోసపోవనోపను.

వాసిగ దేవు డిచ్చినా పూజారి వరమీఁడు
విసిగి నేవిడిచినా విడువరులోకులు
కొసరేరు ముసరేరు కోరిక దీరుచమనేరు
పసలేని పనులకు బడల నేనోపను.

నుడుగులు దప్పినా నోము ఫలమిచ్చినట్లు
కడఁగి వేఁడుకొన్నాఁ గానిమ్మనరు లోకులు
తడవేరు తగిలేరు తామే శ్రీ వేంకటేశ
బడిబడి సంగాతాలఁ బొరలనే నోపను. (3-220)

అన్నమయ్యను తనమీద కీర్తనలు పాడమని వేధించేవారు ఎక్కువయ్యారేమో అది అన్నమయ్యకు మిక్కిలి రోత కలిగించి ఉంటుంది. అందుకే ఇలా పేర్కొన్నాడు.

"పోయ బోయ గాలమెల్లఁ బూఁట పూటకు
చేయునోరు నోడాయ చెల్లఁబో యేరోఁతలు (పల్లవి)
తిమ్మన తొమ్మన కేతు దేవన బావనగన్న
పమ్మన బొమ్మనగారిఁ బాడిపాడి
కుమ్ములఁ దెమ్ములున్నైన కోరికెలు మతిలోన
యెమ్మెలఁ బాయక పోయ నెన్నిలేవు రోఁతలు

కాచన పోచన మాచు కల్లపబొల్లప మల్లు
బాచన దేచనగారిఁ బాడిపాడి
యేచిన పరసుఖమునిహమును లేకపోయ
చేచే విరిగితిమి చెప్పనేలరోఁతలు

బొంకన తొంకన వెల్లిబూమన కామన పేరి
బొంకుల నిందరి నోర(బాడిపాడి
యెంకున్నైన తిరువేంకటేశుని(దల(చలేక
కుక్కకాటు(జెప్పుటాట్ల కూడె నిన్నిరోతలు" (1-206)

కొత్తధోరణిలో అన్నమయ్య భగవంతుని కీర్తిస్తూ వ్రాసిన కవితలు ఆ కాలంనాటి ప్రజల్లో సత్వరంగా వ్యాపించి అతనికి ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు తెచ్చాయి. ఇతరకవులు ఆ ధోరణిలో కవితలు చెప్పి తాముకూడ అలాంటి కీర్తిపొందాలని తలచి అతని కవితాచ్ఛాయలను అపహరించారు. కాని ~~ఆపదకవి తాపి~~ ఆ పదకవితాపితామహునివలె రసభావం చిప్పిలువిధంగా పదాలు పాడే నేర్పు వారికి అబ్బలేదు. వారి అనుకరణ హాస్యాస్పదమయింది. అన్నమయ్య తనను అనుకరించడానికి పూనుకొన్నవారిని ఛాయాపహారులని పేర్కొని ఈ సంకీర్తనలో తీవ్రంగా నిరసించాడు.

" వెఱ్ఱులాల మీకు - వేడుక గలితేను
అబ్బి వంచి తడు - కల్లంగరాదా.

ముడిచివేసినపువ్వు - ముడువయోగ్యముగాదు
కుడిచి వేసిన పుల్లె - కుడువ(గా(గాదు
ఒడినొకరు చెప్పిన( - బలిచెప్ప(బోతేను
అడరి శ్రీహరికది - అరుహముగాదు.

గంపె(డుముకదిన( - గానొక్క వరిగింజ
తెంపున(గలసితే - తెలియునెట్టువచ్చు
జంపుల(బలవరించ(గ నొకమంచిమాట
ఇంప్పైతే హరియందు - కిచ్చునావరము

ఉమిసిన తమ్మలో - నొక కొంతకప్పురము
సమకూర్చిచవిజూసి - చప్పరించనేల,
అసురఁగ భాగ్యమాప - హో రమునేసుక
తమమాట గూర్చితే - దైవమునగఁడా

చిటికివేసిన గింజ - చేత పట్టగనేల
గటుక కెంగిలిబూరె - గటుగగ మరిమేల
తొటుక కనిత్రాల - దిష్టాలఁ బొరలితే
దిటుకార నవ్వఁడా - దేవుఁడైనాను.

మించు చద్దికూటి - మీాద నుమిసినట్లు
మంచి దొకటి చెప్పి - మరి చెప్పనేరక,
కంపు బెంచునొకఁ - తీతి నడికి తేముటు
పెంచువలెనే చూచు - పెరుమాళ్ళు వాసి

పుట్టినటిపండు - బూఁజిలో నసెవ్వండు
బచన కవితలు - బాఁతిగావు యెందు,
ముచ్చుఁగన్న తల్లి - మూలకొదిగినట్లు
ముచ్చిమి నుతులేల - మొకరోహారికి.

ఉల్లిదిన్నకోను - టూరకవున్నట్లు
జల్లెడ నావాలు - జారిపోయినట్లు
కల్లలు చెప్పిరయూ - కధకుత్తరములేఁక
మెల్లనే వుండితే - మెచ్చునా దైవము.

నేతి బీరకాయ - నేయి అందులేదు
రాతివీరునికి బీరము యించుకాలేదు.
ఘాత బూరుగుఁబండు - కడుపులోన దూది
రోతల నుడుగులు - యెక్కునా హరికి

యెన్నఁగ శ్రీ వేంకటేశు(దాళ్ళపాక
అన్నమాచార్యులు అఖిల దిక్కులు మెచ్చ
నున్నతిలోఁబాడి రొకఁ డెవ్వడో తాను
నన్ను నొరసునట నవ్వుతా వారికి" (2-494)

ఇందులో కవి ఎంత్రగా ఆవేదన పడ్డాడో స్పష్టమవుతోంది. ఈ ఛాయాపహారులెవరో తెలియదు. కాని శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులవారు ఈ ఛాయాపహారం చేసినవారు పరిణధకవులని తెలిపి 'ముడిచివేసిన పువ్వులు ముడిచినారు', 'కుడిచివేసినపుల్లెలు గుడిచినారు', చిగురుగొమ్మయిన చేవ', 'తంగేటి జున్ను' 'తలపూవు వాసక' అనునానిని ఉదహరించిరని శ్రీమతి విదాలసతిగారు తెలిపారు'. 16

'పాపం ఎవరో ఒకసారి అన్నమయ్యను అకారణంగా నిందించారేమో లేదా పనిగట్టుకొని అన్నమయ్యకు అపచారం తలపెట్టారేమో. వారిచేష్టలు శృతిమించసాగల్లనో లేదా ఉపేక్షిస్తే లాభం లేదనుకొనో అన్నమయ్య

'సరసింహ రామకృష్ణనమో శ్రీ వేంకటేశ
సరగ నా శత్రువుల సంహరించవే
నీవాడనని నిందించే శత్రువులను
చావగొట్టి వానినట్ల పరిహరించవే' అని

వేడుకొన్నాడు. బహుశః అన్నమయ్య వైష్ణవ స్వీకారం నచ్చని స్వజాతీయులవై ఈ ఆవేదన కావోలు'. 17

"పాపిన్నైన నాపాలగలిగి శ్రీ తోవ
జూపమన్న నెందు - జూపరు
ధృతిమాలి జగమెల్ల - తిరిగి వేసరితి
యితరాయములకేగి - వేసరితి
గతిమాలి పరులవై - గనలి వేసరితి
మతిమాలికులవిద్య - మానివేసరితి

---

16. తాళ్ళపాక కవుల సాహిత్యసేవ, పుట. 298.
17. అన్నమయ్య ఆవేదన. - కె. సర్వోత్తమరావు. సప్తగిరి మే 1986. తి.తి.దే మాసపత్రిక పుట.21.

కోవిదులగువారి - గొలచివేసరిశి
దైవములందరి - దగిలివేసరిశి
శ్రీ వేంకటేశుని - సేవమాని కదిం
సేవలన్నియునునే - జేసివేసరితి " (1-246)

ఇందులో దారికనపడని కారణాన అధైర్యం కలిగి జగమంతా తిరిగి ఆయాసపడ్డాను, అప్రస్తుతమైన విషయాలవెంటపడి శునుపడ్డాను. నాగలి ఏదో తెలుసుకోలేక అన్యులమీద ఆగ్రహించాను. ఆ ఆగ్రహంవల్ల కలిగిన అశాంతితో నుడి నెడి కులపెద్దలు, తాతలనుండి వస్తున్న సంప్రదాయాన్ని వెడ్డివాడినై విడిచిపెట్టాను. 'అన్నమయ్య జన్మరీత్యా నందవరీక నియోగ బ్రాహ్మణుడు. అతని కులవిద్య స్మార్తబ్రాహ్మణ్యం)

'కోవిదులుపండితులు అనుకొనేవారిని ఆశ్రయించి సేవించి అదికూడ నిరర్థకం అని నిరాశ చెందాను.' [18] ఇతరాలన్నీ దైవమని కొలిచి, ఆయాసపడి అలసిపోయాను. అసలైన నీ సేవమాత్రం నేను చేయలేకపోయాను అని మిక్కిలి అసంతృప్తితోకూడిన వేదనతో అన్నమయ్య పరితపించాడు.
చివరికి

'అడవుల వెన్నెల - లారడి బదుకులు' (1-24)
'అనుమానపు బ్రదుకది రోత' (1-26)
'ఎనుపోతుతో నెద్దు పేరుగట్టినయట్లు
యెనసి ముందర సాగదేటి బ్రదుకు (1-156)
అని బ్రదుకును ఏవగించుకొని అందలి అవస్థలు భరించలేక

కాలము కాలముగాదు కపటాలెతటాయె
చాలునింక దేనితోడ జాలిమానరే

---

18. ఇటువంటి పండితులే ధూర్జటి కాలంలో కూడ ఉండి ఉంటారు. ధూర్జటి ఈ పండితులగూర్చి కాళహస్తీశ్వరశతకంలో " అయవార్లై చరియింపవచ్చు, దనపాదాంభోజతీర్థమ్ములన్/ దయతో గొమ్మనవచ్చు, సేవకుని యరపా ణదేహాదులన్నియు నా సొమ్మన వచ్చుగాని సిరులన్నిందించి, నిన్నాత్మనిష్ఠాగ్రయతన్ గానగరాదు పండితులకున్ శ్రీ కాళహస్తీశ్వరా " అంటాడు.

పిన్ననాటినుండి తనపెంచిన యీదేహము
మున్నిటివలెగాను ముదిసెనె
యెన్నికది నాలచేత నెప్పుడేడ (బడునో
కన్నవారిచేతికి గకున సెయ్యరే

కింకపుకిసరుచేత కిడ్కైన దేహము
వంకవంక తెరువులవడిసెని
యింక నే విధిచేత నెప్పుడేడ (బడునో
వేంకటేశు (జేర (బడవేయగదరే (1-305)

అని తనవారి నర్థించాడు.

2. సన్నివేశపూర్వక ఆత్మనివేదన:-

కొన్ని బాధాపూరితమైన సంఘటనల నాధారంగా చేసుకొని అన్నమయ్య చేసిన ఆత్మనివేదనను సన్నివేశపూర్వక ఆత్మనివేదన అని పేరొనడం జరిగింది. ఆ సంఘటనలు అన్నమయ్య నెంతగా బాధించాయో ఈ సంకీర్తనలవల్ల మనము తెలుసుకోవచ్చు.

అన్నమయ్య సంకీర్తనల మాధుర్యం విని టంగుటూరును పాలించే సాళ్వ నరసింగరాయలు అన్నమయ్యకు తన ఆస్థానంలో ఆశ్రయం ఇచ్చాడు. ఒక రోజు ప్రభువు అన్నమయ్యను తన కొలువుకు పిలిచి ఒక మధుర సంకీర్తన వినిపించమని కోరాడు. అన్నమయ్య రసభావాలుట్టి పడేలాగా

'ఏమొకో చిగురుటధరమున యెడ నెడకస్తురినిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదుగదా !

అని ఒక శృంగారపదాన్ని పాడాడు. ప్రభువు ఆ పదంలోని కవితకు ఆనందించి తనమీద కూడ ఇలాంటి పదం ఒకటి పాడమని అన్నమయ్యను కోరాడు. అది వినగానే అన్నమయ్య హరిహరీ అని చెవులు మూసుకొని -

"తలగరో లోకులు - తడయకురోయము
కలిగినదిదిమా - కాపురము
నరహరి కీర్తన - నానిన జిహ్వ
నొరుల నుతింపక - నోపదు జిహ్వ
మురహరుపదముల - మొక్కిన శిరము
పరుల వందనకు - బరగదు శిరము

శ్రీపతినేపూ - జించిన కరములు
చోపియాచనకు - జొరవు కరములు
యేపున హరికడ - కేగిన కాళ్ళు
పాపుల యిండ్లకు - బారవు కాళ్ళు

శ్రీ వేంకటపతి - జింతించుమనసు
దావతి నితరము - దలచదు మనసు
దేవుడతని యాధీనపు తనువు
తేవలనితరాధీనముగాదు" ‖2-144‖

అని సంకీర్తనపాడి, సభలోనుంచి వెళ్ళిపోతున్న అన్నమయ్యను చూచి రాజు అవమానితుడై ప్రతీకారబుద్ధితో అతనికి మూరు రాయరగండ సంకెల బిగించి చెరసాలలో త్రోయించాడు. ఈ సంఘటనతో అన్నమయ్య మిక్కిలి దీనుడై ఆర్తితో తనకు వేంకటేశనామం తప్ప వేరుగతి లేదని ఆ స్వామికి ఇలా మొరపెట్టుకొన్నాడు.

ఆకటి వేళల - అలసైన వేళల
తేకున హరినామమే - దిక్కుమరిలేదు

కోరమూలియున్నవేళ - కులము చెడినవేళ
చెరవడి యొరులచే - జిక్కిన వేళ
నోరసైన హరినామ - మొక్కటే గతిగాక
మరచి తప్పిన నైన - మరిలేదు తెరగు

సంకెలబెట్టిన వేళ - చంపబిలిచిన వేళ
అంకిలిగా నప్పులవా - రాగిన వేళ
~~వేంకటేశు నామమే - విడిపించగతిగాక~~
శ్రీ వేంకటేశు నామమే - విడిపించగతిగాక
వంకుబుద్ధి బొరలిన - మరిలేదు తెరగు ॥ 1 - 158॥

ఈ కీర్తన పాడిన వెంటనే సంకెల తెగి కిందపడింది. ఆ వార్తవిన్న రాజు ఉగ్రుడై మళ్ళీ తన ~~సమక్షంలో~~ సమక్షంలో సంకెల వేయించి అవహేళన చేశాడు. మహాభక్తుడైన అన్నమయ్య మళ్ళీ —

" నీదాసుల భంగములు - నీవు జూతురా
యేదని చూచేవు నీకు - నెచ్చరించవలెనా

పాలసముద్రము మీద - పవళించినట్టి నీకు
బేలలై సురలు మొర - బెట్టినయట్లు
వేళలో మానవులు - విన్నవించితిమి నీకు
యేల నిద్దరించేవు మ - మ్మిట్టే రక్షించరాదా

ద్వారకానగరములో - తగనెళ్ళవాడే నీకు
జీరాన ద్రౌపది మొఱ - జెట్టినయట్టు
ఘోరపు రాజ సభల - కుంది విన్నవించికిమి
యేరీతి పరాకు నీకు - నిక రక్షించరాదా (3-256)

అని పాడి శ్రీ వేంకటేశ్వరుని వేడుకొన్నాడు. వెంటనే సంకెల బందులు బిగి సడలి, వదుల్కై భూపతనం చెందాయి.

15వ శతాబ్దంలో మహా రాజకీయకల్లోలాలతో ఆంధ్రదేశం సతమతమయ్యేది. మహమ్మదీయులు హిందూ దేవాలయాలను ధ్వంసం చేసేవారు. ఇలాంటి పరిస్థితులలో అన్నమాచార్యుడు తిరుపతియాత్ర సాగిస్తున్నాడు. ఒకరోజు దారిలో ఆంజనేయస్వామి గుడిలో విశ్రమించాడు. ఇంతలో కొందరు తురకసైనికులు గుర్రాలమీదవచ్చి ఆ గుడిని కూల్చారు. అక్కడున్నవాళ్లను బెదిరించి వాళ్ళమూట, ముల్లెదోచుకొని వెళ్లారు. అందులో అన్నమయ్య రోజూ పూజచేసుకొనే విగ్రహాలుకూడ ఉన్నాయి. ఎదురుగా నిలువెత్తు హనుమంతులవారి విగ్రహం కూలిపోయిన గుడిగోడలు, తనవలెనే నిరాశ్రయులైన మనుష్యులు అన్నమాచార్యునికి దుఃఖం వెల్లువికింది. వేరువేరుగా హనుమంతుని, గరుడుని, కార్తవీర్యార్జునుని తలచుకొని ఇలా విలపించాడు.

"ఇందిరారమణు తెచ్చియిర్యరో మాకిటువలె
పొందియాతని పూజింపవొద్దాయనిపుడు

ధారుణి మైరావణు దండించి రాము తెచ్చి
నేరుపున మించిన అంజనీ తనయా
ఘోర నాగపాశముల - గొట్టివేసియాతని
కారుణ్యమందినట్టి - ఖగరాజగరుడా

శ్రీవల్లభునకునే - శేషకైంకర్యముల
శ్రీ వేంకటాద్రియైన - శేషమూరితే?
క్షైవసమైనయట్టి - కార్తవీర్యార్జునుడాయీ
దేవుని నీవేళయిట్టె - తెచ్చిమాకునియ్యరే" (11-1-135)

ఆత్మనిందాపూర్వక ఆత్మనివేదనః-

తనను తాను తక్కువచేసుకొని తనలో ఉన్న నీచతాన్ని, అవగుణాలను ఎత్తిచూపంగా ఆ భగవంతునికి నివేదన చేసుకోవడం ఆత్మనిందా పూర్వక ఆత్మనివేదన. తనను తాను నిందించుకోవడం ఆత్మనింద. సాధారణంగా మానవులు తమలోపాలను కప్పివేయడానికే చూస్తారు కాని విప్పి చెప్పడానికి ప్రయత్నించరు. కేవలం మహానుభావులు మాత్రమే తమలో లోపాలు ఉన్నా లేకపోయినా లోపాలు ఉన్నట్లుగానే భావించి అవన్నీ వదలి ఇలాంటి ఆత్మనివేదన చేసుకొంటారు. అన్నమయ్య అలాంటి మహాత్ముల కోవకు చెందినవాడు. మహాత్ములెప్పుడూ తాము స్వయంకృషితో ఉన్నత స్థితికి వచ్చామని చెప్పుకోరు. పరమాత్మని దయవల్లే ఇలాంటి స్థితికి రాగలిగామంటారు. అన్నమయ్యకూడా అదే భావంతో ఆస్వామి ఔదార్యాన్ని ప్రశంసిస్తూ తనను తానొక హీన జంతువుతో పోల్చుకొంటాడు. ఎక్కడో హీన స్థితిలో ఉండవలసిన ఈ నన్ను ఇలాంటి ఉన్నత స్థితికి తెచ్చింది నీవేనని తన స్వామికి నివేదించుకొంటాడు.

"ఇంతసేసెఁబో దైవ మింతలో నన్నే అయ్యో
సంత పాకలంటఁ దెచ్చి సన్యాసిఁ జేసె
పరిగె లేరేటివానిఁ బట్టపు రాజుఁ గా
నిరత భోగము లిచ్చి నిలిపినట్లు
ధరలోన నతిపాతకుని నన్ను నిట్లు
అరయ నెత్తడిఁ దెచ్చి య పరంజిఁ జేసె

కుకుల వండుకతినే కులహీనునిఁ దెచ్చి
వెకసపుఁ బాఁపనిఁ గావించినయట్లు
దిక్కు లెటఁ గగఁ గష్ట దేహిని నన్నుఁ దెచ్చి
కటఁ దెలుకపిండి కస్తూరి సేసె

చెడుగ్గైన దేమఁదెచ్చి సింహపుఁగొదమగా
బెడిదంపుఁ బ్రేమతోడఁ బెంచినయట్లు
కడునధమునిని వేంకటపతి నను నిట్టు
చిడిపిరాయి దెచ్చి చింతామణి సేసె (1-282)

ఇందులో భగవంతుని ఉత్తమ గుణాలన్నీ కీర్తింపబడ్డాయి. పరిగెదేటివాడు, కుకులవంశాకతినే కులహీనుడు, చెడును చేసేదోషి అని తనపట్ల అతి నీచాతినీచమైన ఉపమానాలు వాడి అన్నమయ్య ఆత్మనిందచేసుకొన్నాడు. ఇటువంటి నీచస్థితిలో ఉన్న తనను శ్రీ వెంకటేశ్వరుడు పట్టపురాజుగా, ఉత్తమకులజుడైన బ్రాహ్మణునిగా, సింహపు పిల్లగా చేశాడని, రాయిని రత్నంగా మార్చాడని ఆ స్వామి ఉత్తమ గుణాలని శ్లాఘించాడు.

అలాగే

" పురుషోత్తముఁడ వీవు - పురుషాధముఁడ నేను
ధరలో నాయందు మంచి - తనవేది
అనంతాపరాధములు - అటు నేము నేసేవి
అనంతమయిన దయ - అది నీది,
నిను నెఱఁగకుండేటి - నీచుగుణము నాది
నను నెడయకుండే గుణము నీది
సకల యాచకమే సరుసనాకుఁ బని
సకలరక్షకత్వము - సరి నీపని,
ప్రకటించి నిన్ను దూరే - పలుకే నాకెప్పుడును
వెకిలినైననుఁ గాచే - విధము నీది.
నేరమింతయును నాది - నేరుపింతయును నీది
సారెకు నజ్ఞాని నేను - జ్ఞానివి నీవు (2-53)

ఇందులో భగవంతుని ఉదారత్వం, వాత్సల్యం రక్షకత్వం, మొదలైన గుణాలు పేర్కొనబడ్డాయి. అలాగే యాచకత్వం, అజ్ఞత్వం అనే జీవుని స్వభావం కూడ పేర్కొనబడింది.

"అతి మూఢులలోన - నగేసరుడ నేను
మితిలేని ఘనగర్వ - పర్వతమును,
చలింపటేంద్రియముల - ధనసంపుడను నేను
వెతకి నావంటివాని - వెదుకగ జెల్లునా

మహిలో సంసారపు సామ్రాజ్యమేలేవాడ నేను
ఊహామున గర్వమహి కెక్కితి నేను
బహుయోని కూపసంపద దేలేవాడ నేను
సహించక నావంటివానికెదే సేవా". [3-48]

మూఢత్వం, గర్వం, ~~ఇంద్రియత~~ ఇంద్రియలోలత, సంసారసాగరంలో చిక్కుకోవడం, కర్మబంధంలో తగుల్కోవడం, భోగాలాశించడం, మొదలైనవి జీవుని నేచస్థితికి తీసుకొని పోయేవి. "ఈవిధంగా తన నైచ్యాన్ని భగవంతునెదుట పేర్కొని తన్ను కాపాడుమని వేడుకోవడం నైచ్యానుసంధాననునే ఒక ప్రక్రియ. ఇది వైష్ణవమతంలో మిక్కిలి ముఖ్యమయింది.

"అహమస్మ్యపరాధ చక్రవర్తీ : కరుణేత్వంచగుణేషు సార్వభౌమీ" [19]

నేను అపరాధులలో చక్రవర్తిని. ఓ దయాదేవి నీవు భగవద్గుణములలో సార్వభౌమివి అని వేదాంతదేశికులు దయాశతకంలో నైచ్య ప్రక్రియనే ప్రతిపాదించారు.

ఇంకా

'పరమపాతకుడ భవబంధుడ శ్రీ
హరి నిను దలచనేనరుహుడనా

---

19. దయాశతకం - 30.

ఆపవిష్ణుఁడ నేనమంగళుఁడఁ గడు
నపవిత్ర పుణ్యుఁడ నలసుఁడను
కపట కలుష పరికర హృదయుఁడనే
నపవర్గమునకు నేరుహుఁడనా

అనుపమ విషయ పరాధీనుఁడనే
ననంత మోహభయాతురుఁడ
వినుతింపఁగఁ దిరువేంకటేశఘను
లనుఘులుగాక నేనరుహుఁడ నా' § 1-33 §

అంటానే

అపరాధిని కాబట్టే నన్ను కాపాడుమని అపరిమిత భయంతో నిన్ను వేడుకొన్నాను. మికిలి పాపినికాబట్టి నీ కరుణకోసం ఎల్లప్పుడు నామనసులో విహరించమన్నాను. అయినా నిన్నుకాకపోతే ఎవరినడుగుతాను చెపుమ. 'నీవాని నన్నొక యింత వదలక నను నేలవలదా' § 1-3

అని దీనంగా తనదేవునికి విన్నవించుకొంటాడు.

'చెప
'ఎవ్వారులేరూహితవు చెప్పగ వట్టి
నొవ్వులఁబడి నేము నొగి లేమయ్యా

తెవులు వడినవాఁడు తినబోయి మధురము
చవిగాక పులుసులు చవిగోరినట్లు
భవరోగములఁబడి పరమామృతము నోర
జవిగాక భవములు చవులాయనయ్యా' § 1-15 §

అని
"నీవేకానింక నేనన్యమెఱఁగ యే
త్రోవచూపి నాకు దోడయ్యేదవయ్య' § 1-17 §

అని మొరపెట్టుకొంటాడు.

'తెలియఁజీఁకటికి దీపమెత్తక పెద్ద
వెలుఁగు లోపలికి వెలుఁగేలా

అరయ నాపన్నునిక భయమీపలెఁగాక
ఇరవైన సుఖిఁగావనేలా
మరఁబోయెడి వాని వడిఁ దీయవలెఁగాక
దరివానిఁ దివియంగఁ దానేలా' {1-18}

అని చీకటికే దీపం అవసరంగాని పెద్ద వెలుగున్నప్పుడు దీపందేనికి అయినా 'తేనె తియ్యగా ఉంటే అందులో వింతేముంది చేదు తియ్యగా ఉంటే వింతగాని. ఇలాగే అధికుడైన వాడిని కాపాడుటలో గొప్పలేదు అధముడైన తనను కాపాడటం గొప్ప'[20] అని అన్నమయ్య భగవంతునికి నివేదించుకున్నాడు.

'తనువులు మోచిన తగు ప్రాణులలోఁ
గనుఁగొన నొకమశకమనింతే
మునుకొని కీటకములుఁ జీమలు నిల
చెనకి దొరతనము సేసీనా' {2-71}

పాతకపు జేతులనే పట్టి నిన్నుఁ బూజింతు
ఘాతకుఁడ నాకు నెక్కడి పుణ్యము
చేతనముఁబోది సేయు చిత్తము నీదేకాన
రాతిబొమ్మఁ జుమ్మీ భారము నీదిదైవమా

పున్నెన యెంగిలి నోర నొప్పుగు నిన్ను బొగడు
హీన జంతువునకు నాకేఁటి పుణ్యము
తేనెపుసి నీవిట్లాఁడిపుఁగానే తిరిగేటి
మానిబొమ్మఁజుమ్మీ నామతిలోని దైవమా' {1-286}

20. అధ్యాత్మ సంకీర్తనలు సంపుటం 1. 27వ కీర్తన. పుట.18.

అని తనను తాను తక్కువ చేసుకొని తనలోపాలు ఆ దైవంతో చెప్పి

'అంతర్యామివి నీవు అంగమాత్రమే నేను
చింతింపఁగ నీవే స్వతంత్రుఁడవు జగినేఁ బరతంత్రుఁడను
ఇంత నీవే దయఁగల వాఁడవు యెపుడు నేనిర్దయుఁడను
చెంతల నన్నొక మనసేసుక నాచేఁత లెంచనేలా అయ్యా

శ్రీ వేంకటేశ్వరుఁడవు నీవు సేవకుఁడను ఇటు నేను
ఆవల నీవలదా తవు నీవు యాచకుఁడను నేను
నీవే కావఁగఁ గర్తవు' [2 - 514] అని

అని తన దైవాన్ని ప్రార్థిస్తాడు.

ఈ విధంగా పలురీతుల్లో ఆత్మనింద చేసుకొంటూ ఆత్మనివేదన కావించి తన అహంకారరాహిత్యాన్ని లోకానికి చాటాడు.

## 4.2. సమాజంపట్ల ఆత్మనివేదన

కొందరు వ్యక్తులు కలిసి ఒకచోట నివసిస్తే అది సమాజంగా రూపుదిద్దుకుంటుంది. ఈ సమాజాలన్నీ కలిసి విశ్వానికి రూపకల్పన చేస్తాయి. వ్యక్తి సమాజంలో ఒక భాగం. తన ఇంటిని చక్కదిద్దుకున్న పిమ్మటే ఇతరుల ఇండ్లను చక్కదిద్దాలని సామెత. ఇంట గెలిచి రచ్చ గెలవాలికి. తాను ఆచరణలో పెట్టకలిగేది అనుసరించకలిగేది మాత్రమే ఇతరులకు చెప్పాలి. అన్నమయ్య ఇదే పద్ధతినసుసరించి మొదట తనలో ఉన్న లోపాలన్నీ ఆ భగవంతునికి నివేదించి తనను చక్కదిద్దుమని ప్రార్థించి పిమ్మట తన దృష్టిని సమాజంవైపుకు ప్రసరించాడు. ఉత్తములైన కవులు ఎప్పుడూ తమ ప్రయోజనాన్ని గూర్చి ఆలోచించరు. సమాజాన్ని దృష్టిలో ఉంచుకొని సమాజ కల్యాణాన్నే కోరుకొంటారు. సమాజంలో ఉన్న దురాచారాలు, మతాలు, కులాలు, మూఢనమ్మకాలను గూర్చి ఆవేదన చెందుతారు. 'లోకాస్సమస్తాస్సుఖినోభవంతు', 'ఆత్మవత్ సర్వభూతాని' 'సమస్త సన్మంగళానిభవన్తు' అనే సూక్తులు ఇలాంటి భావననుండి వచ్చినవే.

అన్నమయ్య సమాజంపట్ల వ్యక్తంచేసిన ఆత్మనివేదనను నాలుగుభాగాలుగా విభజించవచ్చు. 1. సమాజాన్నిగూర్చి ఆవేదన. 2సమాజాన్ని గూర్చి భగవంతునికి నివేదించడం. 3. సమాజం కొరకు భగవంతుని ప్రార్థించడం 4. సమాజానికి ఉద్బోధకావించడం.

### 4.2.1 సమాజాన్నిగూర్చి ఆవేదన:-

సమాజం అంటే ప్రజాసముదాయం. ఇందులో రాజులు, పేదలు, స్త్రీలు, పురుషులు అన్నిమతాలు, అన్నికులాలవారు ఉంటారు. వీరందరిని కలిపి సమిష్టిగా సమాజం అని వ్యవహరిస్తాం ఈసమాజంలో ఉన్న అజ్ఞానం, అనాలోచన రాజుల దుర్మార్గం, కులవైవిధ్యం, మత ద్వేషమ్యం, కరువుకాటకాలు మొదలైనవి ఎన్నో అన్నమయ్యని కదిలించాయి. వాటిపట్ల ఆవేదన పడుతూ అతడు అనేక సంకీర్తనలను రచించాడు.

<u>రాజులగూర్చి:-</u>

డా॰ సర్వోత్తమరావుగారు

"ఇంటిచింత ఇల్లాండ్లకుంటే లోకంకోసం బాధపడడం కొందరి లక్షణం, రాజులకోసం, స్నేహితులకోసం చివరకు దేవుడు అడిగితే రచనలు చేయబోసిన వారు కొందరయితే ప్రజలకోసం, సంఘంకోసం, తన జన్మ సార్థక్యంకోసం రచనలు చేసినవారు కొందరే. ప్రజల ప్రతినిధిగా వాగ్గేయకార శిరోమణిగా అన్నమయ్య తన కాలంనాటి రాచరికాన్ని ఇలా నిందించాడు.

'తావులేలే రాజులకు
దయ కొంతపుట్టదాయ
కావరమే ఘనమాయ'                    (11-133)

అని మొఖాన చెప్పడం అన్నమయ్యకే సరిపోయింది." 21 అని పేర్కొన్నారు.

లౌకిక వర్తనంలో ఆదర్శపాత్రులుగా ఉండవలసిన రాజులే పెడదారిన పడితే ఇక సామాన్యుల సంగతేమిటని అన్నమయ్య ఆవేదనతో ——

"మేదరింటి లంజెపోయి మేడనేకు దగులంగ
గోదెలికు విటులెల్ల గుల్కినయట్లు"

"కాపుటారి మంగలోజు గడిమేడి రాజుకాగా
కాపులెల్లా పనిమాని కందినయట్లు" (11-2-31)

అన్నాడు. అలౌకిక జీవనం గడిపిన అన్నమయ్యకు రాజరికం అంటే అంత వెగటు పుట్టింది కాబట్టి ప్రమత్తులైన రాజులను నిరసించాడు. రాజులనే కాకుండా రాజులను కొలిచే వారిని సైతం అన్నమయ్య వదిలి పెట్టలేదు.

---

' [illegible]

21. అన్నమయ్య ఆవేదన సప్తగిరి మే 1986 తి.తి.దే. మాసపత్రిక పుట. 21.

'మనుజుఁడై పుట్టి మనుజుని సేవించి
అనుదినమును దుఃఖమందనేలా
జుట్టెడు కడుపుకై చొరనిచోట్లు చొచ్చి
పట్టెడు గూటికై బతిమాలి' ॥ 1-196 ॥

'అడవిలో మృగజాతి కైన( గావచ్చు(గాక
వడిని తరుల(గొలువ(గ వచ్చునా
పుడమి పక్షికైన పుండ నైనా వచ్చుగాక
విడువకెవ్వరికైనా వే(డవచ్చునా

'పసురమై వెదలేనిపాటు పడవచ్చు(గాక
కసివో నొరుల(బొగడ(గా వచ్చునా
వుసురు మానై పుట్టివుండనైన వచ్చుగాక
విసువక వీరి వారి వేసరించవచ్చునా' ॥ 1-397 ॥

అంటూ ఈవిధంగా పరుల కొలిచి బ్రతికేవారిని 'చీచీ నరులదేఁటి జీవనము' అని నిందించాడు.

అన్నమయ్య విజయనగరం రాజులలో సంగమ సాళువ వంశముల ఉచ్ఛపతనాలను స్వయంగా చూశాడు. దాదాపు ఆరుగురు చక్రవర్తులు ఈ కాలంలో విజయనగరాన్ని పరిపాలించారు. వీరిలో ఏ రాజుకు దొంగలతో సంబంధం ఉందో తెలియడం లేదు. కాని ఎవరో ఒక రాజు దొంగలను ప్రోత్సహించి వారితో సొమ్ము పంచుకొన్నట్టు అన్నమయ్య కీర్తనలద్వారా తెలియవస్తోంది.

" గద్దరి జీవుడు కామధేనువుమాని
యెద్దు పిదుక జొచ్చేనేది తెరగు
మటుమాయముల దనమనసే చంచలమంది
ఇటు నటు తిరిగిన నేది తెరగు
' కట కట పూరేలుకర్తే దొంగలగూడి
యెటువలె జేసిన నేది తెరగు " (1-2-65)

" ఊరేలెడి యత డల సత సూరక యుండగనవుముల
వారలు సిక్కపు గర్తలవలె నుండిన గతిని
ధీరత చెడి తాను జీవుడు తెలియగ నేరకయుండిన
ధారుణిలోపల దొంగల ధరాసన మాయు " (1-72)

అని దొంగలకూడిన రాజును అన్నమయ్య నిరసించాడు.

ముదిగొండ శివ ప్రసాద్‌గారు -

" ఈరాజు విరూపాక్షరాయలని 'శ్రీ పదార్చన' నవలలో తెలియజేశారు " [22] ఇది ఊహో అనుకున్నా చరిత్రకూడ విరూపాక్షరాయులనే విషయాలోలుడని చెబుతోంది. ఏదేమైనా ఈ విషయంమీద ఇంకా పరిశోధన జరగవలసి ఉంది.

'సిరులరాజైతేనేమి సేసిన నేరమిలేదు
పరమార్థికారియైతే ( బాపనుులేదు ' అని (2 - 29)

రాజులేమి చేసినా అది నేరంకాదు. సామాన్యులే పతిదానికి బలికావడం జరుగుతోందని అన్నమయ్య ఆవేదనలో పడ్డాడు.

---

22. శ్రీ పదార్చన పుట. 211.

'సురలును నసురలు చూపఃఖరాజులు
అరసి కనక గతమగువారె
సిరుల వేరిఁ గొలిచెదనంటే మళ్లి
కెరలి పరుల రక్షింపఁ గఁ గలరా? ॥3-312॥

అని ఆ భగవంతుని ప్రశ్నించాడు

ఇంకా

ఎందరి వెంటనెట్టఁదిరుగవచ్చు
కందు వెట్టఁగి చేకటి దవ్వుకొనుఁగాక
సుతేం నూరేండ్లనెందరి నుతియింపఁ గలవాఁడు
చేరఁదావులేని జీవి ॥1 - 201॥

'పరుల సేవలుచేసి పొరదికేరటా' ॥1 -390॥
దండితోఁ దనకుఁ గాని ధరణీశురాజ్యంబు
రొండెనేమియుది పండె నేమిరే' ॥1-456॥

అని రాజుల కొలిచే వారిని నిరసించి

'పరులవేడఁగబోవు పరనిందకుఁజోరవు
పర్వపురుషార్థమే ఫలవతక్షతులెల్ల
నరులమ్మె ఘనులమ్మె నానా బుద్ధులెఱిఁగి
పౌరి మా బ్రదుకు లిందు బోలదాయఁగా

వొకరిఁ గొలువఁ బోవువొక పంట సేయఁబోవు
వొకమాని గూడు చేరివుండు పక్షులాడనాడ
వేని ఁజూచియ్యేన నేము విరతిఁబొందగలేము
పూని మాబ్రదుకిందుఁ బోల దాయఁగా ॥1-388॥

అని తమకన్నా మిక్కిలి, పక్కిలే నయమని తాము ఘనులమైనా వాటికన్నా హీనస్థితిలో ఉన్నామని ~~అన్నమా~~ అన్నమయ్య వాపోయాడు.

<u>కులాలపట్ల:-</u>

రామాయణ, భారత కాలాలనుండి గమనిస్తే సమాజంలో కులవ్యవస్థ అంత స్పష్టంగా ఉన్నట్లు కనిపించదు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు

"చాతుర్వర్ణ్యం మయాసృష్టం
గుణకర్మ విభాగశః ॥ (శ్రీమద్భగవద్గీత జ్ఞానయోగం 4-13)

అని చెప్పాడు. అంటే మనుషుల్లో ఉండే గుణాలనుబట్టి ఆ గుణాలకు సంబంధించిన కర్మలనుబట్టి మనుషులను నాలుగు వర్ణాలుగా విభజించడం జరిగిందని అర్థం. ఈ చాతుర్వర్ణాలైన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర జాతులవారు రానురాను వారి ఇష్టానుసారం వృత్తులను మార్చుకొన్నాగానీ కులాలపేర్లు మాత్రం మారకుండా స్థిరంగా నిలిచాయి. ఈ నాలుగు కులాల్లో ఒక్కొక్కదానిలో ఎన్నోశాఖోపశాఖలు ఏర్పడసాగాయి. ఈ విధంగా చీలికలు ఏర్పడేసరికి వాటిలో హెచ్చుతగ్గు భేదాలుకూడా ప్రారంభమయ్యాయి. వీటివల్ల మనుష్యుల్లో తారతమ్య భేదాలు కలగడంతో సమాజికంగా అసమానతలు పెరిగాయి. ఇలాంటి భేదాలు కేవలం మనుష్యులకేగాని భగవంతుడికి అందరూ సమానులే. అన్నమయ్య నాటికి ఈ కులవ్యవస్థ ప్రబలంగా సంఘంలో పాతుకొని ఉన్నట్లు తోస్తుంది. కులాలను నిరసిస్తూ రచించిన పెక్కు ఆవేదనాపూరితమైన సంకీర్తనలు కనిపిస్తున్నాయి.

బౌళి

'తందనాన ఆహి - తందనానపురే
తందనానభళా - తందనాన
బ్రహ్మమొకటే పరబ్రహ్మమొకటేపర
బ్రహ్మమొకటే పరబ్రహ్మమొకటే (తంద)

కందువగు హీనాధికము లిందులేవు
అందరికి శ్రీహరే అంతరాత్మ
ఇందులో జంతుకుల మింతా నొకటే
అందరికి శ్రీహరే - అంతరాత్మ ॥తంద॥

నిండారరాజు నిద్రించు నిద్రయునొకటే
అండనే బంటు నిద్ర ఆదియు నొకటే
మెండైన బ్రాహ్మణుఁడు మెట్టుభూమియొకటే
చండాలుఁడుండేటి - సరిభూమియొకటే ॥తంద॥

అనుఁగు దేవతలకును అలకామ సుఖమొకటే
ఘనకీట పశువులకు కామసుఖమొకటే
దినమహోరాత్రములు తెగిధనాఢ్యున కొకటే
వొనరు నిరుపేదకును వొక్కటే అవియు ॥తంద॥

కొరలి శిష్టాన్నములు గొను నాఁక లొకటే
తిరుగు దుష్టాన్నములు తిను నాఁక లొకటే
పరగు దుర్గంధముల పై వాయువొకటే
వరుసఁ బరిమళము పై వాయు వొకటే ॥తంద ॥

కడఁగి యేనుగుమీఁద గాయు యెండొకటే
పుడమి శునకము మీఁదఁ - బొలయు నెండొకటే
కడు బుణ్యులను పాప - కర్ములను సరిగావ జూ
జగియు శ్రీ వేంకటేశ్వరునామ మొకటే ॥తంద॥

పరిణామతత్త్వం కల్గిన ఈ విశ్వంలో ఎటువంటి మార్పు లేకుండా శాశ్వతంగా ఉండేది ఒక్క పరబ్రహ్మమే. అంతా బ్రహ్మమయమే అయిన ఈ సృష్టిలో తెగలు తెగలుగా విడదీసి చూపుటకు అనువైన హెచ్చుతగ్గులేవి లేవు. కాబట్టే అన్నమయ్య 'కందువగు హీనాధికము లిందులేవు' అన్నాడు. అందరికీ శ్రీహరే అంతరాత్మ అయినపుడు జగత్తులోని ప్రాణివర్గమంతా

ఒకటే అవుతుందిగాని అందులో భేదం ఉండడానికి అవకాశం లేదని అన్నమయ్య తలంపు. అందుకే ఆనాడు విస్మరించి ఉన్న బ్రాహ్మణాధిక్యాన్ని నిరసిస్తూ, వేదశాస్త్రపారంగతుడైన విప్రుడైనా, చెప్పులుకుట్టి జీవించే చండాలుడైనా, వారిద్దరికిమధ్య విచారమైన్యత్ముల్లో ఎంతవ్యత్యాసమున్నా నిలుచుటకు ఆధారమైన నేలమాత్రం ఒక్కటే అన్నాడు. అన్నమేదైనా అకలొక్కటే, ఉత్కళ దుర్గంధంమీద, సుగంధంమీద వీచే వాయువొక్కటే, ఏనుగుమీద, కుక్కమీద కాసే ఎండ ఒక్కటే, పుణ్యులను, పాపులను రక్షించే శ్రీ వేంకటేశ్వరునామం ఒక్కటే అని ఈ భేదాలు మనం కల్పించుకొన్నవే అని అన్నమయ్య భావన. ఈనాటి మానవతావాదుల, సామ్యవాదుల కలల పంటగా సమతాభావాన్ని అన్నమయ్య ఆనాడే తన సంకీర్తనల్లో చాటాడు.

"విదురునకు బరలోకవిధిచేసెనట తొల్లి
అ దేధర్మ సుతుడు వర్ణాశ్రమంబులు విడిచి
కదిసి నేదాసుడైన కతమువల్లే కాదె యీ
యెదురనే తుది పదంబిహముననే కలిగె

అంటరాని గద్దకులమంటి జటాయువుకు నీ
వంటి పరలోక కృత్యములు సేసితివియును
వొంటి వెంట నీకైంకర్యవిధి కలిపినే కాదె
వొంటి నేహస్తమున నోగతియ్యేనిలిచె

యిరవైన శబరిరుచు లిచిరె నైవేద్యమై
పరగెనట శేషమును బహునిషేధములనక
ధరదదీయ ప్రసాదపు విశేషమే కాదె
సిరుల శ్రీ వెంకటేశ చెల్మబడులాయ ॥ 1-399॥

ఈ కీర్తనలో చెప్పబడిన విదురుడు శూద్రకులానికి చెందినవాడు. ఇతడికి సుక్షత్రియుడైన ధర్మరాజే కర్మకాండ నిర్వహించాడు. అటువంటి గతి విదురుడికి ప్రాప్తించడానికి కారణం అతడు శ్రీహరి దాసుడు కావడమే. గద్ద అంటరానిదిగా చెప్పబడుతుంది. అటువంటి గద్దకులానికి

చెందిన జటాయువుకు శ్రీరాముడే స్వయంగా కర్మకాండ నిర్వహించాడు. అలాగే అంటరాని కులానికి చెందిన శబరి ఎంగిలిపండ్లను తన నైవేద్యంగా పెడితే వాటిని భగవంతుడే ఆప్యాయంగా స్వీకరించాడు. ఈ విధంగా అన్నికులాలవారిచేత పూజింపబడే భగవంతుడే అంటరానికులమంటూ నిరసించక వారిని ఆదరించి వారికి సేవచేస్తుంటే మానవుడు సాటిమానవుని కులభేదంతో వెలివేయడంలో, హీనంగా చూడడంలో, అర్థంలేదని అన్నమయ్య ఆవేదన.

అన్నమయ్య కులాన్నిబట్టిగానే విద్యనుబట్టి గానీ, వ్యక్తికి ప్రాధాన్యమివ్వడు. అతని దృష్టిలో 'ఎక్కువ కులజుడైన హీన కులజుడైన నిక్కమెరిగిన మహానుభావుడే ఘనుడు'. అందుకే ఈ విధంగా పేర్కొన్నాడు.

"వేదములు చదివియును విముఖుడై హరి భక్తి
యాదరించని సోమయాజికంటె
యేదియును లేని కులహీనుడైనను విష్ణు
పాదములు సేవించు భక్తుడే ఘనుడు

పరమగు వేదాంత పఠన దొరకియు సదా
హరి భక్తిలేని సన్యాసికంటె
సరవిమాలిన యంత్యజాతి కులజుడైన
నరసి విష్ణుని వెదకు నాతడే ఘనుడు" ॥1-318॥

వ్యక్తికి కులం ప్రధానంకాదు. గుణమే ప్రధానం. సత్యం, భూతదయ, ధర్మతత్పరత, పరహితం, హరిభక్తి ఇవే భగవంతునికి సంబంధించిన కులానికి ఉండవలసిన గుణాలని అన్నమయ్య తలంపు. ఈ భావాలనే ఈ క్రింది కీర్తనలో పేర్కొన్నాడు.

భూపాళం

ఏకులజుఁడేమి యెవ్వఁడైననేమి
ఆకడ నాఁతడె హరి నెఱిఁగినవాఁడు
పరగిన సత్యసంపన్నుఁడైనవాఁడే
పరనిందసేయఁదత్పరుఁడు గాని వాఁడు

అరుదైన భూత దయానిధియగువాఁడే
పరులు దానేయని భావించువాఁడు ॥ఏకు॥

నిర్మలుఁడై యాత్మనియతి గలుగువాఁడే
ధర్మ తత్పర బుద్ధిఁదగిలినవాఁడు
కర్మమార్గములు గడవని వాఁడే
మర్మమై హరిభక్తి మఱవనివాఁడు ॥ఏకు॥

జగతిపై హితముగాఁ జరియించువాఁడే
పగలేక మతిలోన బ్రదికినవాఁడు
తెగి సకలమునాత్మఁ దెలిసినవాఁడే
తగిలి వేంకటేశు దాసుఁడయినవాఁడు ॥ఏకు॥ (1-292)

ఇందులో ఎప్పుడూ సత్యాన్ని పలికేవాడు ఇతరులను నిందించడానికి వెనుకాడతాడని, భూతదయ ఎక్కువగా ఉన్నవాడు ఇతరులను కూడ తనవంటివారే అనిభావిస్తాడని, నిర్మలమైన ఆత్మకలిగినవాడు ఈ ధర్మంచేయాలనే ఆలోచన కలిగి ఉంటాడని, కర్మమార్గాలను అధిగమించకుండా ఉన్నవాడే హరిభక్తిలోని మర్మాన్ని మరువకుండా ఉంటాడని ఈ ప్రపంచంలో అందరి మేలుకోరి బ్రతికేవాడు మనసులో ఎటువంటి పగ అనేది లేక సుఖంగా ఉంటాడని, తన ఆత్మ స్వరూపుడైన భగవంతుని తెలుసుకొన్నవాడే శ్రీ వేంకటేశదాసుడు కాగలడని కాబట్టి ఈ గుణాలన్నింటిని మానవుడు అలవరచుకోవాలి అనే ఆశాభావాన్ని అన్నమయ్య వ్యక్తం చేశాడు.

అగ్రవర్ణంగా ఉంటు మిక్కిలి ఉన్నత స్థితిలో ఉండవలసిన బ్రాహ్మణ్యం మటగలిసిపోతున్నందుకు అన్నమయ్య ఈ క్రింది కీర్తనలో తన ఆవేదనను వ్యక్తంచేశాడు.

'పాపమెరంగని బ్రాహ్మఁడు యెందుఁ
జూపరానిచోటు చూపేనయ్యా

తనివోక జీవము తలకాయనంజుడు
పనివడి తిని తిన్న బ్రాహ్మఁడు
యొనసి యెదిరిఁ దన్ను నెఱుంగక వెఘడై
ఘన వంశము మంటఁగలపేనయ్యా ॥పాప॥

యెవ్వారు నెఱఁగని యెముకల యింటిలో పఠ
పవ్వళింపుచునున్న బ్రాహ్మఁడు,
జవ్వన మదమున జడిసేటి కోమలిఁ
బువ్వులతోటలోఁ బొదిగేనయ్యా ॥పాప॥

చెలఁగి కస్నేరికము చెడని పడుచుఁదెచ్చి
పలు వేదనలఁ బెట్టే బ్రాహ్మఁడు,
తెలిసి వేంకటాధిపుని దాసుఁడై
పులుగు పంజరానఁ బొదిగేనయ్యా ॥పాప॥ ॥1-209॥

యజ్ఞయాగాలను నిర్వహించేటప్పుడు ఆ యజ్ఞ పశవుయొక్క తలకాయ తినడం ఆచారం. ఇది హోమ ప్రసాదంగా భావించబడుతుంది. బ్రాహ్మణులైన వారు మాంసాన్ని ముట్టరాదు. ఇది క్రౌర్యగుణాన్ని అధికం చేస్తుంది. కాని యజ్ఞయాగాదులు నిర్వహించే వారంతా బ్రాహ్మణులే. వీరు ఈ విధంగా యజ్ఞ ప్రసాదమని మాంసాన్ని తిని తమ వంశాలను మంటలో కలుపుకొంటున్నారని అన్నమయ్య వ్యథ చెందాడు.

అతి ఆనాటి సమాజంలో గ్రామాధికారిగా ఉన్న వ్యక్తికి వివాహం చేయబోయే అమ్మాయిని ముందుగా కానుకగా ఇవ్వడం ఒక కులాచారం. సాధారణంగా ఆ రోజులలో ~~అన్నమయ్య~~ కరణం పదవి బ్రాహ్మణులకే ఇవ్వబడేది. అందుకే అన్నమయ్య కన్నెరికం చెడని పడుచును తెచ్చి పలు వేదనలఁబెట్టే బ్రాహ్మఁడు' అని పేర్కొన్నాడు. "ఇప్పటికీ ఈ ఆచారం తెలంగాణాలో ఉంది."[23]

23. ఈ విషయాన్ని డా. మలయవాసినిగారు తెలియజేశారు.

ఇటువంటి ఆచారాలను తనకు ఆలంబనగా చేసుకొని అధికారం కులం, ఇచ్చిన గర్వంతో బ్రాహ్మణులు నీచపు పనులు చేయడం అన్నమయ్యను కలచివేసింది.

ఇంకా

'అతుమ సకల వ్యాపకమని తలపోసిన పిమ్మట
జాతియుఁ గులాభిమానముఁ జర్చింపనెరాదు (1-47)

"కులమెంత గలిగెనది కూడించు గర్వంబు" (3-322)

"కులజుని యింటనుండే కులహీనుని యింటనుండే
యిలలో నెండకు నేమి హీనమయ్యీనా" (2-129)

"శ్రీకాంతునామము జిహ్వ దగిలితేజాలు
యేకులజు డైనాను హీనమేమి" (1-373)

అని ఆవేదన పడ్డాడు.

<u>మతాలపట్ల</u>

మతం మానవజీవితంలో పెనవేసుకొని ఉంటుంది.
శ్రీ మొవ్వా శ్రీనివాస పెరుమాళ్ళుగారు ——

"ఎంతరో మహానుభావులు ఈ భారతభూమిలో అవతరించి ఎన్నో సంస్కారాలాచరించారు. ఎన్ని మతాలు ఉపదేశించారు. వారు ప్రబోధించిన మార్గాలే మతాలని వ్యవహరింపబడుతున్నాయి"[24] అని పేర్కొన్నారు.

అన్నమయ్య పుట్టుకతో స్మార్తుడు. ముద్రాసంస్కారం పొందడంవల్ల వైష్ణవుడైనాడు. పుట్టుకతో వచ్చిన భక్తికి విశిష్టాద్వైతం ఒక పద్ధతి నేర్పింది. దీక్షపొందినదే తడవుగా

24. షణ్మతాలు. తి. తి. దే. స్వర్ణోత్సవ సంచిక, 1984 – పుట 6 160

" మతిరామానుజ మతమే నాకును
చతురత మెరసిన సంధ్య " (1-10)

అని తనకుగల ధర్మకర్మాలన్నీ అందులోనే ఉన్నాయని తలచాడు. ఈ మతాన్ని అనుసరించి జీవుడు, దేహం ఇంద్రియాలకంటె విలక్షణత్వం, అణుపరిమాణం కలవాడు. ఆ ఈశ్వరుని నియామకానికి లొంగినవాడు. శ్రీ భగవంతుడు శేషి. జీవుడు శేషం. మోక్షంద్వారా ఈశ్వరుని సాన్నిధ్యంపొంది జీవుడు సుఖిస్తాడు. కాని దీనికి విరుద్ధంగా అద్వైతం జీవేశ్వర ఐక్యాన్ని ప్రతిపాదించింది. జగత్తు మిథ్య అని పేర్కొన్నది. అజ్ఞానంలో మునిగి అనేక పాపాలు చేస్తూ జనన మరణాలు పొందే జీవుడు, దేవుడు ఒక్కరే అనడం అన్నమయ్యకు ఆవేదన కలిగించింది. అందుకే అద్వైతాన్ని నిరసిస్తూ ఇలా పేర్కొన్నాడు.

' ఏటిమాటలివి వినవేంపంయ్యానామడి
న్నేట వెట్టి దాసు డౌటిది సరియా
జీవుడే దేముడని చెప్పుదురు గొందరు
ద్వైవము చ్చేత లెల్లా దమకున్నవా (2-67)

## బౌళి

" పురుషుండని శ్రుతిపొగడేనట ఆ పురుషుడు నిరాకారమట
విరసవాక్యము లొండొంటికివివి వింటేన సంబద్ధములు

మొగమున బ్రాహ్మలు మొలచిరట అవహరితి అవయవరహితుడట
తగు బాహువులను రాజులట ఆతత్వమే యెంచగ శూన్యమట
పగటున తొడలను వైశ్యులట ఆ బ్రహ్మము దేహముడయలట
అగపడి పాదాల శూద్రులట అతని రూపము లేదట (పురు)

అంతా దానే ద్వైవమా, యజ్ఞములోరులకు జేయుటట
సంతతమును దా స్వతంత్రుడటా జపముల వరముల చే కొంటట
చింతింప దానేయోగియటా చేరువ మోక్షము లేదట " (2-252)

అన్నమయ్య పుట్టుకతో అద్వైతి అయినా మధ్యలో స్వీకరించిన విశిష్టాద్వైతంవల్ల ఊఊఊ అద్వైతాన్ని ఈవిధంగా ఖండించాడు ఒకే శ్రుతి భగవంతుని పురుషునిగా పేర్కొంటూ ఒకపు నిరాకారుడని చెపుతోంది. ఇవి రెండూ పరస్పర విరుద్ధాలు. ఆకారమే లేనప్పుడు అతని పురుషుడని చెప్పడం అసంబద్ధం. ఆ భగవంతుని మూర్తి అవయవరహితుడని చెపుతూ అతని ముఖంలోనుంచి బ్రాహ్మలు మొలిచారని, బాహువులలోనుంచి రాజులు ఉద్భవించారని తొడలలోనుంచి వైశ్యులు వచ్చారని పాదాలలోనుంచి శూద్రులు వచ్చారని చెప్తే పురుషసూక్తాన్ని అన్నమయ్య నిరసించాడు. అద్వైతులు తమను దేవునినుంచి వేరుగా భావించరు. తాము దైవస్వరూపులే అనుకొంటారు. అందుకే అన్నమయ్య వేదనగా అంతా తానే దైవం అనుకొంటూ మరలా ఒరులకు యజ్ఞాలు చేస్తారు. తాము స్వతంత్రులు మంటూనే జపాలుచేసి వరాలు పొందుతూ ఉంటారు. యోగులమంటారే కాని మోక్షంవారికి చేరువుగా లేదు అని పేర్కొన్నాడు.

అన్నమయ్య అద్వైతులతో ఈ విధంగా చర్చించాడు.

"ఏకాత్మవాదులాల యిందుకేది వుత్తరము
మీకు లోక విరోధమేమిటఁ బొసీనయ్యలాల

పాపమొకఁడు సేసితే పాపులేయిందరుఁ గావలదా
శ్రీయేపున నొకరి పుణ్యమిందరికి రావలదా
కోపించి యొక్కఁడసురైతే కోరియిందరుఁ గావలదా
చూపదేవుఁడొక్కఁడైతే సురలిందరుఁ గావలదా ॥ఏకా॥

ఏకాత్మ అంటే అందరిలో ఒకే ఆత్మ ఉండడం. ॥2-253॥ అందరిదీ ఒకే ఆత్మ అయినప్పుడు ఒకడు పాపంచేస్తే మిగతా వారంతా పాపులు కావద్దా? ఒకరు పుణ్యంచేస్తే మిగతావారికి పుణ్యం రావద్దా, కోపించి ఒకడు అసురునివలె ప్రవర్తిస్తే మిగతావారంతా అలా కావద్దా? దేవుడొక్కడే అయితే అదే ఆత్మ అందరిలో ఉంటుంది కనుక మానవులందరూ దేవతలే కావద్దా? అని అన్నమయ్య ఏకాత్మవాదులని ప్రశ్నించాడు.

" దోమటి సింపెరఁగరా తొల్లిటివారు
వామదేవ వసిష్ఠ వ్యాసాదులు
తానే దైవమైతే తపమేల జపమేల
పూని సారెఁబూజించేపూజలేల
కూనువంగి యింటింటఁ గొరనేల వేఁడనేల
యీనెపానలోకమెల్లా నేలరాదా తాను

తగఁదా స్వతంత్రుఁడైతే దరిద్ర దుఃఖము లేల
నొగిలి వ్యాధులచేత నొవ్వనేల
నగుబాటులైన జనన మరణములేల
ముగురు వేలుపుల దండ మోన చూపరాదా [2-415]

అన్నమయ్య అద్వైతులతో చేసిన చర్చలో వామదేవుడు, వశిష్ఠుడు, వ్యాసుడు మొదలైన మునుల పేర్లను ప్రస్తావించి వారు భగవత్ స్వరూపాన్ని, తత్వాన్ని తెలియనివారా? అయినా తమను తామే దైవంగా భావించుకొన్నప్పుడయిన ఈ జపాలు, తపాలు, పూజలు యివన్నీ ఎందుకు? ఇంటింటా బిచమెత్తడందేనికి. లోకాన్నే పరిపాలించవచ్చుకదా!

మా. మానవుడైతే స్వతంత్రుడైతే ఈ దరిద్రి, దుఃఖం ఇవన్నీ ఎందుకు, వ్యాధులచేత బాధపడడం దేనికి, జననం, మరణం మొదలైనవన్నీ అనుభవించడం దేనికి అని ప్రశ్నించాడు.

" అరయుజీవులకెల్లానభేదమైతే
గురుడు శిష్యుడు లేఁడు కూడదర్మము
సారిది నాతమలోన సోహం భావనమైతే
సరిమునుల దేవపూజలు చెల్లవు

సహజలీలా విభూతి సర్వము మిథ్యయ్యైతే
బహుయాగాది కర్మాల పని లేదు
మహిలోని జననాలు మరణాలు మాయయ్యైతే
విహితాచారాలు సేయవిధేలేదు

ఘటన బ్రహ్మము నిరాకారమ్మైతే ఘటియింప
యిటు పురుష సూక్తాదులేమిమరేల
అటు శ్రీవేంకటేశు దాస్యము లేక బిగిసితే
నటలాడుకొనేడి రాక్షసమతమవును" (2-120)

జీవులమధ్యభేదం అన్నదే లేకపోతే ఇక గురువు శిష్యుడు అనే అంతరం ఉండదు. తానే దైవం అనుకొన్నప్పుడు మునుల దేవపూజలు చెల్లవు. భగవల్లీలలన్నీ మిథ్య అనుకొంటే ఇంక యాగాలు నిర్వహించడంలో పని లేదు. ఈ భూమిలో జననాలు, మరణాలు అనేవి ఉండకపోతే ఇక ఆచారాలు చేయవలసిన పనేలేదు. బ్రహ్మమే నిరాకారం అనుకొన్నప్పుడు పురుషసూక్తం పఠించవలసిన అవసరంలేదు. అని అన్నమయ్య పలువిధాలుగా అద్వైతుల పట్ల తన ఆవేదనను తెలియజేశాడు. శ్రీ వెంకటేశ్వరుని దాసులచే అన్నమయ్యకు ఆనందదాయకం. అందుకే 'దాసత్వములేక బిగిసితేనటలాడు~~కొన్నే~~ కొనేడి రాక్షస మతమవును' అని భగవంతుని దాసులు కాని వారి మతాన్ని రాక్షసమతమని నిందించాడు.

" వేదమనరాదెంత్మైనా వెట్టివాడన్మైన నీకు
కడవారు నవ్వకుండా గాచుకో నన్నును" (2-2)

శ్రీ గౌరి పెద్ది రామ సుబ్బశర్మగారు ఇందు 'కడవారు నవ్వకుండా' అనుపదములో, నేనొక మతం వారిలో పుట్టినేమతాన్ని స్వీకరించాను. నా జన్మమతంవారు నన్ను నవ్వకుండునట్లు నన్ను కాపాడు అని అన్నమయ్య స్వామికి నివేది~~ంచు~~కొన్నాడని" 25 తెలియజేశారు.

---

25. అధ్యాత్మ సంకీర్తనలు. సంపుట-2 తాళ్ళపాక అన్నమాచార్యులు పీఠిక పుట-22.

" వేదములు చదువుతా విశేషమెల్లా గల్లనేరు
ఆదెనతానుపుట్టుండి అదియును మాయనేరు
పొదగు విష్ణుడుండగ బయలు తత్వమనేరు
లేదు జీవత్వమంటా లేమలకొంగోదురు

తిరవ్మై తను ఇండ్లదేవపూజలు సేనేరు
ధరలోన తముదామే దైవమనేరు
అరయగర్మమె బ్రహ్మమని యాచరించేరు
సరినదేకాదని సన్యసించేరు.

'ఇటివంటి నాస్తికులమాట యేమని నమ్మెడిదిక'  {3-333}

అని అన్నమయ్య నాస్తికులపట్ల తన ఆవేదన వెల్లడించాడు.

నాస్తికులు అంటే భగవంతుని నమ్మనివారు. అతని పట్ల విశ్వాసంలేనివారు. వారిమాటలకు, చేతలకూ పొంతన లేకపోవడం అన్నమయ్య గమనించాడు. అందుకే వేదాల్లో ప్రపంచం సత్యం అని చదువుతూనే అది అసత్యం అంటున్నారని, తాము పుట్టడం ప్రత్యక్షంగా చూస్తూనే అది మాయ అంటున్నారని, ఎదురుగా ఉన్న విష్ణువుని అంగీకరించరని, జీవత్వం లేదంటు కష్టాలకు లోనవుతారని పేర్కొన్నాడు. అన్నమయ్య తనకాలంలో ఎవరో నాస్తికులమని చెప్పుకున్నవారు ఇండ్లలో దైవపూజచేయడం చూసిగాని, వినిగాని ఉంటాడు. అందుకే 'తిరమై తను ఇండ్లదేవ పూజలుసేనేరు ధరలోన తముదామేదైవమనేరు' అని తెలిపాడు. నాస్తికులు కర్మాన్ని బ్రహ్మమని ఉపాసించి ఆచరించి చివరకు అది సరికాదని సన్యసించారు. అంటే వారి మాటలమీద వారి చేతలమీద వారికే నమ్మకం. స్థిరత్వంలేదు. అందుకే అన్నమయ్య గాలి ఎటువేస్తే అటుకొట్టుకుపోయే గడ్డిపోచ మనస్తత్వంగల ఈ నాస్తికుల నుద్దేశించి 'ఇటివంటి నాస్తికులమాటయేమని నమ్మెడిదిక" అని పేర్కొన్నాడు.

వైష్ణవులలోనే ఒక తెగవారు శ్రీనివాసుని జాతరశైవాలకు సమానంగా పూజిస్తారు. అటువంటివారి నుద్దేశించి అన్నమయ్య ఈ విధంగా బాధపడ్డాడు.

"అయ్యో వికలమానులంతటా సిగ్గువడరు
యియ్యెడ నెట్లుగలిగెనో యసుర మతము

నేముద్రలూ నొల్లరు సదా నోహము నొల్లరు
కామినికాంచనాది భక్తి కడుగనొల్లరు
నామము మంత్రమునొల్లర నామయుండవనెందరు
తాము వైష్ణవులమంటాఁ దర్కింతురు.

వైష్ణవకవేళ న ప్రసాదమూ నొల్లరు
భూతల నూర్ధ్వ పుండ్రముగాదందురు
జాతర శైవాల నిన్నుఁ సరిగాఁ బూజింతురు
ఆతల వైష్ణవులు దామనుకొందురు ॥ అయ్యో ॥

శ్రీవైష్ణవులఁ గంటేఁ జేతులెత్తి మొక్కరు
భావింతురు పగవారిఁ బలెఁ గన్నట్టు
ఆవల వైకుంఠమూన నిరతముందురు." ॥3-52॥

శ్రీరామానుజులు వైష్ణవాన్ని స్వీకరించేవారు, ముద్రలు ధరించాలనే పద్ధతిని ప్రవేశపెట్టారు. సాధారణంగా వైష్ణవులంతా ఈ ముద్రలను ధరిస్తారు. భగవంతునికి, అతని భక్తులకు దాస్యం చేస్తారు. కాని ఈ ముద్రలు ధరించకుండా దాసోహం చేయకుండా, స్వామి నామాన్ని ఉచ్చరించకుండా వైష్ణవులమనేవారిని గూర్చి అన్నమయ్య ఇందులో పేర్కొన్నాడు. వీరు జాతర శైవాలతో సమానంగా స్వామిని పూజిస్తారు. శ్రీవైష్ణవులను పగవారివలే చూస్తారు. ఈ వైష్ణవులు ఎవరనేది అంతుపట్టడంలేదు.

వీర శైవ మతస్థులు అవలంబించే విధానాలపట్ల, జంతుబలిచ్చి ఉత్సవాలకు జాతరలు జరపడంపట్ల అన్నమయ్య ఈ విధంగా చెప్పిన పద్యాలు.

మొకరో మీరు మోసపోక - మీకు
దిక్కుదైన హరిదేవునికి

మారుపేరులేయవద్దు మారుగాళ్ళేయవద్దు
చేరాస గుండెలుగాసి పెట్టవద్దు
గోరపడి చిచ్చులోన గుండాలుచొరవద్దు
ఊరకే మీవారమని వున్న జాలు.

సిడిదల లియ్యవద్దు జీవాల చంపవద్దు
బిడి బిడి పగ్గాల బారవద్దు
సిడిమీద చిత్తరపు చిమ్ములు చిమ్మగవద్దు
కడనుండి దారి గన్న జాలు. (11-2-62)

ఇందులో అన్నమయ్య ప్రజలకు వైవిధ్యంగా వీర శైవులు, శాక్తేయులు అనుసరించే ఘోరమైన పద్ధతిలో పూజలుచేయవలసిన అవసరం లేదని ఊరకే నవారమే అని ఆ స్వామిని నమ్ముకొని మొక్కితే చాలని చాటి చెప్పాడు.

వైదికమతం కర్మకాండకు ప్రాధాన్యం ఇస్తుంది. సాంఖ్యయోగాలు రెండూ నిరీశ్వరమతాలు, దైవం ఉన్నాడని అంగీకరించవు. కొందరు శివుని అష్టమూర్తిగా భావించి పూజిస్తారు. ఈ విషయాలన్నీ అన్నమయ్యను బాధించినట్లున్నాయి. అందుకే ఈ విధంగా పేర్కొన్నాడు.

'ఇవల (గొందరు కర్మమది బ్రహ్మమందురు
రాగాదులని సేరికెక్కిరా'

'పింగళ (గొందరు దైవమే లేదందురు
జగనే పుషసంగమెల్లా (దమవేళంతలా'

యెనిమిది గుణములే యింకని కంపురుగాంచ
రసయము మిగిలినవిని దమవా ! (2-67)

యజ్ఞాలు చేసేటప్పుడు మేకలను యజ్ఞపశువులుగా చెప్పి వాటిని యూపస్తంభాలకు కట్టి మంత్రోచ్చారణతో వాటిని ఆహుతి చేస్తారు. ఇటువంటి హింసతోకూడిన యజ్ఞయాగాదులు అన్నమయ్యకు ఆవేదన కలిగించాయి. అందుకే సనద్విధిలో యజ్ఞం స్థితి ఎటువంటిదో ఇలా పేర్కొన్నారు.

'అమల మగు విజ్ఞానమను మహాధ్వరమునకు
సమరెనది సంకల్పమను మహాపశువు
ప్రమోదమను యూపగంబమున బిగియించి
ఈ పరిలేంద్రియాహుతులు వేల్వంగవలదా? (1-40)

విజ్ఞానాన్ని ఆర్జించటం మహాయజ్ఞం వంటిదని దానికి దృఢసంకల్పం, ఆనందపూరితమైన మనస్సుకావాలని అన్నమయ్య తలంపు. పైగా ఇదే నిజమైన మతమని దీన్నిమించి వేరొకటిలేదని

'ఆదిగాక నిజమతం బదిగాక యాజకం
బదిగాక హృదయ సుజ్ఞానమదిగాక పరము' (1-40)

అని పేర్కొన్నారు.

కొందరు త్వరితగతిని తమ కోరినవి సాధించుటకు ధనార్జనకు క్షుద్రవిద్యలనభ్యసించి హీనదేవతలను కొలిచేవారు. ఈ దేవతల పూజావిధానమంతా మిక్కిలి నియమాలలో, హింసతో కూడినది. అతి సులభమైన భక్తితో వరాలిచ్చే హరి ఎదుట ఉండగా ఇలాంటి హీనదేవతలను అతనితో సమానంగా భావించి కొలిచేవారిపట్ల అన్నమయ్య ఆవేదన చెందారు.

'కనకగిరి శృంగార కలియుగవరదుడా శ్రీ
అనువవునా అగి దేవుడుగాక
ఘనుడైనట్టి శ్రీ హరికి గొంపెన దేవరం
నన్నిటి నడిపించే నయమున నా ఘనుని' [2-17]

~~అని~~
అంటా

'యిందరి దైవాలకెల్లా నెక్కుడైనా గలడు
అనుమానించక ఆశ్రాలాటు వంటివే
వసగొని పెక్కు దేవతల గొలువకుండే
నసరాన హరివాడై సుఖియింతం' అని [3-508]

ప్రబోధించాడు.

విజయనగరరాజులకాలంలో వైష్ణవం బాగా వ్యాపించి తిరుమల ప్రఖ్యాతికూడా బాగా పెరిగింది. నానా దిక్కులనుంచీ అనేక భాషల ప్రజలు స్వామి దర్శనానికి వచ్చేవారు. సాళువ నరసింహరాయలు, శ్రీకృష్ణదేవరాయలు, అచ్యుతదేవరాయలు మొదలైనవారు తిరుమల సందర్శించిన యాత్రల సంఖ్యనుబట్టి, ఆకాలపువారు చేసిన దానశాసనాలనుబట్టి, స్వామి మూర్తివారి నెంతగా ఆకర్షించిందో తెలుస్తోంది. రాజులే అంతగా ఆకర్షితులైతే ఇతర ప్రజలమాట చెప్పనవసరంలేదు. అయినా తిరుమలలోని స్థానికులు కొందరు అతిపరిచయంవల్ల తమదగ్గరున్న సాక్షాత్ స్వామి మహాత్మ్యాన్ని గుర్తించలేదు. ఈ విషయం అన్నమయ్యను ఎక్కటి కలచివేసింది.

'పెద్ద తిరుమలయుండగాను వెదగుదురు దవ్వుల
పొద్దుపోకయుదవ్వుల బడలుగనయ్యేరు.

నానా భూములవారు నమ్మి శ్రీ వేంకటపతి
గానవచ్చి యేటేటా ఘనులయ్యేరు
యీనెలవు యెరిగినవారు యిన్నియును తెలిసుండియు
మానక చలాలంటోయి మాయలఁబొందేరు" [3-383]

అని విలపించాడు.

శ్రీ రామానుజులు మొదలైన వేదాంతులంతా 'దాస్యభావ భక్తి' అనే ప్రబోధించారు. రామాయణ భారత భాగవతాది గ్రంథాలకూ వారిచ్చే ధ్వనిని పెంచాయి. కానీ 'ఇక్కడెక్కడెందరెందరు గొప్పవారో దేవతలంతా వెక్కివెక్కి సింకా నెదకేరు'. దేవతలందరు దేవుడు ఒక్కడే అని భావించి పొరపడితే 'యాచకుల నిచ్చువారు అందరికి మొరపెట్టి కానికి నెవ్వరికారుగాకవున్నారు'. అని అన్నమయ్య బాధపడ్డాడు.

అన్నమయ్య కాలంలో కర్ణాటకాంధ్రప్రాంతంలో ఎన్నో మతాలుండేవి. అందులు వేసినా ఎవరిగా ఆచరిస్తారు వారు. మరికొన్ని ఆరాధనలు ఆంధ్రదేశంలో చోటుచేసుకున్నాయి. అవి రాధామాధవ ఆరాధన, పతులారాధన, హనుమదారాధన. ఇన్నన్ని మతాల్లోనూ వంటిమతాల సంగతి ఎటువంటి సామరస్యం దక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. మతం గురించి అన్నమయ్య కీర్తనల్లో చేసిన వ్యాఖ్యానాలు ఈ విషయాన్ని తెలియజేస్తున్నాయి.

'గోగడుగంగ చలేల గొనదాట రొంప
అందుకు పరవాదాలెందుకంటే
వాలిక నారుమతాలవారలై తిరుగుచుండే
యాడనే భ్రమసితివారై యాడేరగ' (3-568)

'వేదమార్గము గొంచ వేద బాహ్యము గొంత
వీరి మతములివారి వీరు ఘనము' (3-570)

'ఎక్కి మతములింక నేమి సాధించేమునేము' (2-52)

'అన్నిమతములు సరిచూచితేను వాసిలేదా' (2-170)

'ఎంత పదువులవల్ల వేవే మతాలు కంది' (2-256)

'వెక్కుమతములు చూచి బెంగపడ్డవారు లేరా' (2-495)

'కలవు మతములు పెక్కు కర్మభేదంబులగుచు [3-544]

'తగు దైవమొకడే సమ మతములేపేరు [3-550]

'సరవిఁ బ్రపంచపు సకల మతంబులు వరుస నెంచఁ గొదువలు సుఁకలవా [3-244]

వైష్ణవం ఆంధ్రులదే అన్న భావం కలుగుచేయడానికి అన్నమయ్య చేసిన ప్రయత్నాన్ని డా॰ కె॰ సర్వోత్తమరావుగారు ఇలా పేర్కొన్నారు.

"వైష్ణవమంటే రామానుజమతమనే అభిప్రాయం ఆంధ్రదేశంలో ఉండేది. కాని వైష్ణవుల దివ్యదేశాలలో రెండువంతు ప్రతిసాని తమిళనాడులోనే ఉన్నాయి. తమిళకాని మతం, తమప్రాంతంలోని వేలుపులమతమనే భావన కొద్దోగొప్పో సామాన్యులకు ఉండే ఉండాలి. అందేప అన్నమయ్య ఆళ్వారుల లాగనే ఆంధ్రదేశమంతా తిరుగుతూ కనబడిన ఆలయాలు చూడుతూ పాటలు పాడుతూ దివ్యదేశాల సంఖ్య పెంచి ఇది మన మతమనే భావన ప్రజల్లో కలిగించాడు. ఒక మహాత్తర ప్రయోజనంకోసం కృషిచేస్తున్నప్పుడు విభేదాలు విస్మరించడమనే దృష్టితోనే అన్నమయ్య ఆంధ్రదేశంలో అడుగుపెట్టిన వివిధ ఆరాధనలను ఆదరించాడు. ఈ పరిణామంవల్ల కర్నాటాంధ్ర ప్రజలమధ్య సాన్నిహిత్యం పెరగడానికి వీలయింది. అన్నిమూర్తుల్నీ వేంకటేశ్వర ప్రతిరూపాలుగా భావించడం అతనికే సరి" [26] అని పేర్కొన్నారు.

వై భావంతోనే వివిధమతాలమధ్య సామరస్యం సాధించడానికి అన్నమయ్య స్వామిని ఈ విధంగా స్తుతించాడు.

"కొలుతురు మిము వైష్ణవులు కూరిమితో విష్ణుడని
పలుకుదురు మిము వేదాంతులు పరబ్రహ్మంబనుచు
తలఁతురు మిమ్ము శైవులు తగిన భక్తులును శివుడనుచు
అలరి పొగడుదురు కాపాలికులు ఆదిభైరవుఁడనుచు
సరినెన్నుదురు శాక్తేయులు శక్తిరూపు నీవనుచు
దరిశనములు మిమ్ము నానా విధులను తలఁపుల కొలఁదుల భజింతురు.
నీవలనఁ గొరతేలేదు మరినీరు కొలఁది తామెరవు
అవల భాగీరథీదరి బావుల ఆజలమేవూరినయట్లు" [2-393]

---

26. సంకీర్తనలలో సామాన్య మానవుడు. 579వ అన్నమయ్య జయంత్యుత్సవసంచిక. అభినయ ఆర్ట్సు అకాడమి.

పిండి ఎంత ఉంటే అప్పటి అంత ఉంటుంది. ఏమైన నది ఉన్న ప్రదేశంలో ప్రక్కన బావి ఉంటే దానిలో కూడ అదే నీరు ఊరుతుంది. అలాగే అంతటా స్వామి తానొకడే ఉన్నా ఎవ్వరెవ్వరెంతమాత్రం తలపుకొంటారో వారివారికి తానంతమాత్రమే వ్యక్తమవుతూ ఉంటాడు.

ఉపదేశం చేయవలసిన మఠాధిపతులు ఉన్నదంతా మూటకట్టుకోవడంచూసి అది తెలియక వారికి మొక్కే జనాన్నిచూసి అన్నమయ్య

'దొడ్డవాడనయ్యేనని దొరల కొలిచినారి
కడ్డము నగవు మొక్కు నటి దీనుడై
దొడ్డతనమేది యందు దొరయడనున్నాడు' {2-13}

అని ఆవేదనపడ్డాడు.

<u>జాతులపట్ల</u>

మతం తరువాత చాల బలవత్తరమయింది జాతి. ఈ జాతులను మానవులే కల్పించుకొన్నారు. తాము ఒకజాతివారమనుకోగానే ఆజాతికోసం ఏమైనా చేయడానికి సిద్ధపడతారు. తమజాతిలో తప్పులున్నా ఒప్పుకోరు. మరొక జాతితో తమ జాతే గొప్పదని కలహిస్తారు. మానవుల ఈ స్వభావంపట్ల అన్నమయ్య ఆవేదన పడ్డాడు.

' జగతివారికి వారి జాతులింపు' {11-1-178}

'తనలో నెవ్వరయినా తమ జాతి
'తను నేర్పులెక్కుడ్డై తోచు తకుటవనరు' {3-551}

'జాతిజాతి యాచారము వేం' ~~{3-551}~~ {3-488}

అన్నమయ్య ఈ జాతులమధ్యగల ద్వేషభావాలను తొలగించడానికి పూనుకొని ఈ ఈ విధంగా ఉద్బోధించాడు.

"నిజాతులన్నియు వృథా వృథా
అజామిళాదుల కదియే జాతి

జాతి భేదములు శరీరగుణములు
జాతి శరీరముకు దోడనే చెడు
ఉత్తమ పరిశుద్ధంబెప్పుడును అది నిరోధంబనాది
యాతల హరి విజ్ఞానపు దాస్యం బిదియొకటే సుజాతి" {2-383}

జాతిభేదాలు శరీరానికి సంబంధించినవి. ఆత్మపరిశుద్ధమయింది. దానికి ఏదోషం అంటదు. హరిని గురించిన విజ్ఞానం, ధర్మమూలమైన పరతత్త్వ జ్ఞానం, విష్ణునామస్మరణం, ఇవే సుజాతికి మూలమని అన్నమయ్య భావన. అలాగే జాత్యహంకారులపట్ల

'జాతియుందేది అంత్య జాతి యుందేది
జాతులన్నిట ఆత్మ సర్వేశుడు
తెలివగలదాకా తెగని మరుగులివి.
తెలిసినంతటమీద లేరు సంశయము' {2-136}

'జాతి పండాలము తేరు జన్మాంతరములను
పితలకర్మ గుండాల మెన్నడూ పోదు' {3-130}

అని ఆవేదనపడ్డాడు. ఆనాడే ఇంతగా ఆవేదనపడితే ఈనాడు జాత్యహంకారంతో జరిగిన ప్రపంచ యుద్ధాలను చూచి అన్నమయ్య ఎంతగా ఆవేదనపడేవాడో.

ఆచారాలపట్ల

ప్రతిమతానికి, కులానికి ఏవో కొన్ని ఆచారాలు ఉంటూనే ఉంటాయి. సామాన్య ప్రజలు అసలు భక్తికన్న ఈ ఆచారాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తూ ఉంటారు. అన్నమయ్య దృష్టిలో భక్తేముఖ్యంకాని ఆచారాలనేవి వృథా. అందుకే ఈ విధంగా పేర్కొన్నాడు.

" హరిభక్తిగలిగితే ఆన్నియు ముఖ్యముగాక
విరసో బారసులెల్ల వృథా వృథా "

పులులు గుహలనుంటె పెక్కుఋషులా ఆకా
మెలుగు గడ్డము వెంచు నింతలసే యోగ్యుడా
బలుము పక్షులాకాశాన తిరిగితే దేవతలా
వాలసి కోతి యడవి నుంటే వనవాసులా ॥

మూగలు మాటలాడవు మౌనవ్రతములా
కోకగట్టరు బాలులు కోరి దిగంబరులా "     (2-62)

అడవులలోకి వెళ్ళిగడ్డాలు పెంచుకొని ముకుమూసుకొని కూర్చున్నంతమాత్రాన ఋషులుకారని సంఘంలో నివసిస్తూనే అంతలో ఒడిదుడుకులకు ఎదురొడ్డి నిలిచి, హరిభక్తిని కలిగినవారే నిజమైన ఋషిపుంగవులని అన్నమయ్య తలంపు.

' మూగలు మాటలాడవు మౌనవ్రతములా '
కోక గట్టరు బాలులు కోరి దిగంబరులా ' అనువాక్యాలు జైన మతాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఎందుచేతనంటే జైనులలో శ్వేతాంబరులు, దిగంబరులు అను రెండు శాఖలున్నాయి. మౌనవ్రతాన్ని పాటించడం వారి ఆచారం.

ఇంకా అన్నమయ్య

' తనుకికేక నెకలి బుసుకులు, తడబడెనాచారంబులు '

" కాలవిశేషమో లోకముగతియో సన్మార్గంబుల
కీలుసడలె సౌజన్యము కిందయిపోయినది "     (1-63)

అని వాపోయాడు.

ఆచారాలను గూర్చి పెక్కు సంకీర్తనలలో అన్నమయ్య చేసిన వ్యాఖ్యలు ఒకటి రెండింటిని పరిశీలిస్తున్నాము.

'తెగుదెంపులేని భూమిలోఁ జిక్కి యాచార
మొగసి గొండులు దూగెనేఁడి యిరుకు' ~~1-56~~ (1-156)

'సతత సదాచార సరసకుఁ గాయసం
గతి దలపోసినఁ గలిగెనా
విహిత కర్మములు విడిచినవానికి
సదాచారము జరిగెనా' (1-347)

'సతత సదాచార సంపన్నుఁడైన వాఁడికదా
ప్రతిలేని మోక్షాన కరుదాఁడౌట' (1-423)

'సదాచారములెల్లా సర్వేశ్వరుని యాజ్ఞ' (1-431)

'నుమ్మిరిఁబాతకుఁడైన మూర్ఖు డెన్నియాచారాలు
సన్మతిఁ జేసినా సదయ యేల కలుగు' (1-476)

'ఏఁటి విచారము యొకటి యాచారము
మాటున చేవుఁ గింలేసి మాయలఁబొరలును' (3-560)

<u>విశ్వాసాలపట్ల</u>

అన్నమయ్య కాలంనాటికి సంఘంలో భూతాలపట్ల విశ్వాసమున్నట్లు

'భూతమ్మై యడవిలో బోకుండ దానుండక యీ
బూరి జన్మ[illegible] వోఁచెఁ బుట్టించిన పాణి' (1-299)

'భూతములు బోలె తలపున కితర సంస్మరణ
భీతిపుట్టించి యుప్పిరి భావమాయ" (1-209)

అను సంకీర్తనలవల్ల తెలుస్తోంది. భూతవైద్యులను పిలిపించి మంత్రాలు వేయించుకొని నయం చేసుకొనేవారు. కాని అన్నమయ్యకు భూతాలపట్ల విశ్వాసం లేదు. అతని దృష్టిలో భూతాలంటే మదం, మాయ. ప్రజల మూఢ విశ్వాసానికి చింతిస్తూ అన్నమయ్య ఈ విధంగా పేర్కొన్నాడు.

'నారాయణుఁడ నీ నామము మంత్రించివేసి ఈ
పారేటి యీ జంతువుల భ్రమను విడిపించవే'

మోహపు భూతము సోఁకి మగువలు బురుషులు
అదన విరిదలల్లె యంగమొలల్లె
పెదవి నెత్తురు వోర్చి వెనుగోళ్ళ జింపుకొంటా
కొదలు కుత్తికలనుఁ గూసేరు జీవులు

తమి తోడ మాయా భూతము సోఁకి బహుజాతి
యెముకలుఁ దోలు నరా లిరవు చేసి' ॥3-494॥

హిందూమతంలో మరణించినవారికి కర్మకాండ జరిపిన తరువాత ప్రతి సంవత్సరం ఆబ్దికం చేస్తారు. ఈ ఆబ్దికంలో అన్నాన్ని పిడచలుగా చేసి కాకులకు పెడతారు. పితృదేవతలు కాకుల రూపంలో వచ్చి ఈ ఆహారాన్ని తీసుకొంటాయని వారి విశ్వాసం. ఈ విధంగా పెట్టడంవల్ల ఆ సంవత్సరమంతా పితృదేవతలు పస్తులు లేకుండా ఉంటారని ఈ ఆహారం వారికి సంవత్సరంవరకు సరిపోతుందని వారి నమ్మకం. ఈ మూఢ విశ్వాసానికి అన్నమయ్య ఆవేదన చెంది ఈ విధంగా ప్రశ్నించాడు.

'నరులకు నరులే పరలోక క్రియలు
సిరిమోహాచారాలఁ జేతురుగాక
తరుపాషాణ పశుతతుల కెవ్వరు సేసే
దరయఁగ భ్రమగాక అవి పస్తులున్నవా' ॥2-126॥

ఇదే భావం వేమనలోకూడ కనిపిస్తుంది. వేమనకూడ మూఢవిశ్వాసాలను ఖండిస్తూ,

'పిండములనుచేసి పితరుల తలపోసి
కాకులకును బెట్టు గాడ్దెలార
పియ్యిదినెడి కాకి పితరుడెట్లాయెరా
విశ్వదాభిరామ వినురవేమ' [27] అంటాడు.

<u>చదువులపట్ల</u>

అన్నమయ్య తనకాలంనాటి సాంఘికదుస్థితికి మిక్కిలి ఆవేదన చెందాడు. మానవుడు తన మేధస్సును, నేర్చిన విద్యను లౌకిక విషయాలకే ఉపయోగించుకోవడం పరమాత్మనుగూర్చి తెలుసుకొనలేకపోవడంపట్ల ఎంతో విచారించాడు. అలాంటి వాళ్ళను ఉద్దేశించి

"నాటికి నాడే నా చదువు
మాటలాడుచును మరచేటి చదువు

వెనకయు నతని నెఱుగుటకేపో
వెనకవారు చదివిన చదువు
మనసున నతను మరచుటకేపో
పనివడి యిప్పటి వారిల చదువు

తెలిసి యితని నే తెలియుటకేపో
తొలుత కృతయుగాదుల చదువు
కలిగిన యీతని కాదనవేపో
కలియుగంబులో కలిగిన చదువు

---

27. వేమన శతకం.

పరమ వేంకటపతిఁ గనుటకే పో
దొరలగు విప్రాదుల చదువు
సిరులనితని మరచెడి కొరకే పో
విరసపు శూద్రుల వేదాల చదువు ‖1-91‖

కృత, త్రేత, ద్వాపరయుగాల్లోని మహాభక్తులంతా భగవంతుని తెలుసుకోవడం కోసమే చదివారు. కాని ఈ కలియుగంలోని ఈనాటి మానవుల చదువులు ధనాదిగర్వాలతో భగవంతుని మరచిపోవడంకోసమే అవుతోందని తనకాలంనాటికే ఇలా ఆవేదన పడ్డాడు. మరి అప్పటికి ఐదు శతాబ్దాలు దాటి నాస్తికత్వం, వితండవాదం, భోగలాలసత్వం, ప్రబలి పోతున్న ఈ కాలపు విద్యావంతుల్ని గమనించినట్లయితే అన్నమాచార్యులు ఇంకెంత ఆవేదనపడేవాడో అనే ఆలోచన రాకపోదు.

మానవుడు విద్యనార్జించిన పిమ్మట దాన్ని భుక్తికోసం వినియోగించుకోవడంకోసం నానాయత్నాలు చేస్తాడు. ఉద్యోగప్రాప్తిరాగానే తాను చదువుకొన్నందుకు ఉద్యోగ ఫలితం లభించిందని మురిసిపోతాడు. ఈ చదువులు, ఉద్యోగాలు మానవుని భవబంధాలనుంచి రక్షించవుకదా! ఆత్మశాంతి నివ్వవుకదా! అలాంటి ఫలితాన్ని ఇవ్వని చదువు ఎలా ఫలించినట్లు అవుతుందని అన్నమయ్య ఆవేదన. అందుకే అతడు తన సంకీర్తనల్లో,

“ఉన్నతిఁ జదువులెన్నివుండినా శ్రీ వేంకటేశు
సన్నుతించిన మంత్రమే సతమై ఫలించును” ‖2-260‖

“చదువుగలిగిన ఫలము సంశయముండగాని
సదమలజ్ఞాన నిశ్చయమింతలేదు
యిది యెరిగి తిరువేంకటేశ్వరుని గొలిచినను
బ్రతుకు గలుగును భవము పాపులకు లేదు” ‖1-340‖

“ఏమి ఏటి విజ్ఞానమేఁటి చదువు
గాఁటఁబడి వెడలుగతి గురుతుగనలేఁడు” ‖1-77‖

అని జ్ఞానబోధచేశాడు.

చదవాలనే కోరిక ఉంటే మహావిష్ణువు నామాన్నే నోరార చదవాలి. అలా చదవడమే సకల శాస్త్రసమ్మతం అవుతుంది అని

'చదువు గవలసినను శౌరినామము దిరుగఁ
జదువుటే సకల శాస్త్ర సమ్మతము' అని ॥ I-326॥

వక్కాణించాడు.

అరిషడ్వర్గాలను జయించి సంసార దూరుల్మైన తపస్వులంతటివారే కోపాన్ని అణచుకోలేరు. అలాంటిది సామాన్యుని సంగతి సంగతి చెప్పవలసిన పనిలేదు. చెడునడత కలిగినవాడు సారవంతమ్మైన చదువులను ఎన్నిసార్లు చదివినా కోపాన్ని మానలేడు అనే భావాన్ని

"సారమ్మైన చదువులు సారె సారె చదివినా
గోరపు దుష్టునికి కోపమేల మాను" ॥ I-476॥

అనే సంకీర్తనలో వ్యక్తంచేశాడు. ఇలాంటి భావాన్నే వేమనకూడా

'ఎంత చదువు చదివి ఎన్ని విన్ననుగాని
హీనుడవగుణంబు మానలేడు
బొగ్గుపాల కడుగపోవునా మలినంబు' [28] అని

విద్యావంతుల్మైనా అవ లక్షణాలను వదలుకోలేరని విమర్శించాడు.

అలాగే మనోనిగ్రహం లేనివానికి చదువులెందుకు? శాస్త్రాలెందుకు? ఎంత చదివినా మనో చంచలత్వం పోదుకదా. గుడ్డికుక్క సంతకుపోయి ఏదైనా దొరికితే తినాలని తిరిగితే దానికి దుష్కర్మ దెబ్బలేకాని ఆహారం దొరకదు. అలాగే జడుడ్మైన మానవుడు చదువుగా చదువుగా ఆశను పెంచుకొని భవబంధాల్లో చిక్కుకొని అలమటిస్తాడేకాని, ఆశలు వదలుకోలేడు. ప్రశాంతంగా బ్రతకలేడు. ఈ భావాన్ని అన్నమాచార్యులు దేశీయమ్మైన పదజాలంతో

---

28. వేమనశతకం.

"తనకేడ చదువులు తనకేడ శాస్త్రాలు
మనసు చంచలబుద్ధి మానినా

జడ్డు మానవుడు చదువ చదువ నాస
వడ్డివారుఁగాక వదలీనా
గుడ్డికుక్క సంతకుపోయి తిరిగిన
దుడ్డు వెట్టఁగాక దొరకీనా"          (1-198)

అనే కీర్తన వ్రాశాడు.

"చదువుట మేలు తా విచారించుకొరకే"[29] అన్నది అన్నమయ్య చదువుకు చెప్పిన వాక్యం. "ఎదిరికెప్పుడు చేయుహితమెల్ల తనదనుచు చదివి చెప్పని యట్టి చదువేల"[30] అన్న భావమే ఆ చదువుల్లో అతడు తలపోసినమేలు.

'పదిలమగు కులముగల ఫలము తా చదువుట - చదివిన ఫలం బర్థసారంబుగనుట - పొదలి శాస్త్రార్థంబు పొడగన్న ఫలము మతిదలక కిటు వెంకటేశుదాసుఁడౌటగాక"[31] అన్నది చదువులకు లక్ష్యం. అయితే ఈ లక్ష్యం తననాటి చదువుల్లో నెరవేరడంలేదని అన్నమయ్య వాపోయాడు. 'చదివెబో పాఠీసకలము యీ చదువుమీది చదువు చదువడాయెగాని'
(1-339)
అంటాడాయన. 'సిరులు చంచలములని, చేతలు అధ్రువములని, పరగు సంసారము బయులని, కలిమియు, లేమియు కడవగారాదని యేపిన పరహితమెంతయు తనదని"[32] చెప్పని చదువులు ఏమి చదువులని అతడు తిరస్కరిస్తాడు. చదువులలో సంస్కరణలను అభిలషిస్తున్ననేటి విద్యార్థులు, అధ్యయనంలో మార్పులు ప్రవేశపెట్టదలచుకొన్న విద్యాధికారులు, అన్నమయ్య చేసిన హితబోధను గమనిస్తేవారికి చాల ఉపయోగకరంగా ఉంటుంది.

---

29. అధ్యాత్మ సంకీర్తనలు సంపుటం 1 70వ కీర్తన తాళ్ళపాక అన్నమాచార్యులు
30. అధ్యాత్మ సంకీర్తనలు సంపుటం 302వ కీర్తన తాళ్ళపాక అన్నమాచార్యులు
31. అధ్యాత్మ సంకీర్తనలు సంపుటం 236వ కీర్తన తాళ్ళపాక అన్నమాచార్యులు
32. అధ్యాత్మ సంకీర్తనలు సంపుటం 1 - 339వ కీర్తన తాళ్ళపాక అన్నమాచార్యులు

తనకాలంనాటి సామాజిక అశాంతిపట్ల, అలజడిపట్ల, ఎన్నో విధాలుగా ఆవేదనపడ్డాడు అన్నమయ్య. 'బ్రాహ్మణులు బోయనాయకులకు భార్యలై అగ్నిహోత్ర అగ్నిప్రవేశంచేసినప్పుడుగాని, అన్నలు చెల్లెండ్రు ఆండ్రు మగలయినప్పుడుగాని, పవిత్రజీవితం గడుపుతూ అన్ని అనర్థాలకు కారణమయిన డబ్బును ఏవగించుకోవలసిన యతులు డాబుదర్పంతో ధనవంతులుగా చెలామణీ కావడాన్ని అసహ్యించుకొంటూ

'ఇన్నిరయునజేసితివి యికన్నైనా నీకు
కన్నీరు రాదుగా కలికాలమహిమ' [33]

అని ఆవేదన స్పష్టంచేశాడు.

డా. వేటూరి ఆనందమూర్తిగారు

"విజయనగరయుగమున క్రీ.శ. 1472 -74లో పెద్దకరువు వచ్చినది. ఆ కరువులో పలువురు బలిల్పోనటు తెలియుచున్నది. ఆ కాలమునే కా బోలును తాళ్ళపాకవారిట్లు వర్ణించినారు" [34] అని పేర్కొన్నారు.

'కడునజ్ఞానపు కరువు కాలమిదె
వెడల దొబ్బి మా వెరపు దీర్చవె'
పాపపు పసురము బందెలు మేయగ
పాపుల పుణ్యము పొలివోయ
ఇలఁగలియుగమను యెండలుగాయఁగ
చెలఁగి ధర్మమను - చెరువింకె
వడిగొని మనసిజ - వాయువు విసరఁగ
పొడవగు నెఱుకలు - పుటమెగసె (3-19)

---

33. తాళ్ళ పాక కవుల పదకవితలు - భాషా ప్రయోగ విశేషాలు పుట - 485.

34. తాళ్ళపాక కవుల పదకవితలు - భాషాప్రయోగ విశేషాలు - పుట. 531.

ఇందు కరువుకాలంలో అపురూపంగా పెంచుకొన్న పంటలను పశువులు మేసి ఏనడం, మండుటెండలు కాయడం, వడగాడ్పులు వీసరడం మొదలైన ప్రజల కష్టాలను పేర్కొని, 'వెడలదొబ్బి మావెరపు దీర్చవె' అని భగవంతుని ప్రార్థించినాడు.

కరువు దైవఘటన కాదు. చాలావరకు మానవుడు కల్పించినదే. ఆహారపదార్థాలను దాచుకోవడం, దోచుకోవడం, సక్రమంగా అన్ని ప్రాంతాలకు పంపిణీచేయకపోవడం కరువుకు కారణాలు. సకాలంలో వర్షాలు పడకపోవచ్చు. కాని పూర్వం దూరదృష్టికలరాజులు పన్నెండు సంవత్సరాలు వరుసగా వానలు పడకపోయినా సా నీటికి ఇబ్బంది కలుగకుండా ఉండేటట్లు జలాన్ని నిలువచేసి ఉంచేవారు. కాబట్టి ఇది పాలకుల నిర్వహణలోపమే అవుతుంది. నిరంతర యజ్ఞధూపధూమాలవలన దేవతలు సంతృప్తిచెందుతారు. పంచభూతాలు ప్రసన్న మవుతాయి. యజ్ఞరాహిత్యం, యవన అధిపత్యం దేశం ఎడారిగా మారడానికి మరొక కారణం. వీటికి పరిష్కారం ప్రభువు చూపించాలి. కాని పాలకుడే ప్రజలను, భక్తి సంస్థలను దోచుకుంటుంటే ఆ రాజ్యానికి ఇక భవిష్యత్తు ఎక్కడిది అని అన్నమయ్య ఆందోళన పడ్డాడు. అందుకే -

'చింతల చిగురేచిమ్ములట
ఇంతటిలో నీతిక నేలాగే
చకటి మన్మథసంవత్సరమున
చుక్కలరాజే సూరియుడై
యెకువ దినములు యెండగాయునట

యెక్కడిదింక బ్రతుకేలాగే' అని (12-170)

విలపించాడు.

ఇంకా ఆనాటి ప్రజల బ్రతుకు ఎంత దుర్భరంగా ఉండేదో ఆవేదనగా ఈ క్రింది సంకీర్తనలో పేర్కొన్నాడు.

కడిగడి గండమ్మె కాలము గడిపేవు
కడుగడుగ రొంపి కలియుగమా
బడలికె వాపవు పరమది చూపవు
గడిబెటియును నీవు కలియుగమా

కానిదె మెచ్చేవు కపటాలేయిచ్చేవు
కానీలే కానీలే కలియుగమా ॥1-118॥

'కడిగడి గండమ్మె' అనడంవల్ల పూట గడవడంకూడ ఆనాటి ప్రజలకు ఎంత కష్టంగా ఉండేదో తెలుస్తోంది.

సమాజంలో ఉన్న హెచ్చుతగ్గులపట్ల

సమాజంలో ఉన్న హెచ్చుతగ్గులు అన్నమయ్య దృష్టిని దాటిపోలేదు. వాటిని గూర్చికూడ తన ఆవేదనను సంకీర్తనలలో కనపరిచాడు.

"కొందరు సుఖులై కొదలేక మెలగగ
కొందరి దుఃఖపు కొరత యెవ్వరిది' ॥1-336॥

సమాజంలో కొందరు సుఖంగా ఉంటే మరికొందరు దుఃఖాన్ని పొందుతున్నారు. దీనికి కారణం ఆ ప్రజలేనా లేకపోతే సమాజమా? అని అన్నమయ్య ప్రశ్న.

సమాజంలో అందరిపుట్టుక ఒకే విధంగా ఉంది. అందరిలోను ఉన్న దేవుడొకడే. కాని కొందరు అధికులుగా, కొందరు అధములుగా, కొందరు యేలికలుగా, కొందరు వెట్టిబంట్లుగా చూడబడే ఈ హెచ్చు తగ్గులు అన్నమయ్యను కలచివేశాయి. అందుకే అన్నమయ్య -

అందరిలో దేవుఁడుండు అతి అందధికులు గొందరు
కొందరు హీనులై కుందుదురింతే
చెందివేసే పొలొకటే చేసి పంట నొకటే
పొందిగటి కొలుచుండి పొల్లుకడఁబడును"
పుట్టుగందర కొకటే భూమిలో యేలికలును
వెట్టిబంట్లుఁ గొందరై వెఁగుదురింతే" ॥3-14॥

అని ఆవేదన చెందాడు.

సమాజంలో స్త్రీ పురుషులిద్దరూ సమానమే. కేవలం లింగభేదం మాత్రమేగాని ఇద్దరు జీవులే. కాని సమాజం పురుషుడికి స్వతంత్రాన్ని ఇచ్చి స్త్రీకి పరతంత్రాన్ని ఇచ్చింది. దీనివల్ల సంసారంలో పురుషుడి ఆధిక్యం చెల్లుబడి అవుతూఉంటే స్త్రీకి హీనత్వం ప్రాప్తిస్తోంది. ఈ విషయం అన్నమయ్యను బాధించింది. అందుకే ఈ విధంగా ఆవేదనపడ్డాడు.

"పొలఁతులు జీవులే పురుషులు జీవులే
తలఁప భావ భేదములేకాని
బలిమి స్వతంత్రము బరతంత్ర మొకరికి
యెలమి నిందులోఁ జెల్లే హీనాధికములే" ॥2-78॥

<u>ప్రజల మనస్తత్త్వంపట్ల</u>

ప్రజల మనస్తత్త్వాన్ని బాగా పరిశీలించిన అన్నమయ్య 'సకలమైనవారికి సహజమిది. అకటా యెట్లుగల్పించి ఆడించేవు దేవుడా' ॥2-196॥ ఈ జీవులు ఒకరి చక్కదనాన్ని ఎంచడమేగాని తమ చక్కదనం తాము చూసుకోరు. ఊరోళ్ళ కబుర్లన్నీ ఏకరువు పెడతారు గాని తమ జన్మకథలు మాత్రంగుర్తుచేసుకోరు అంటూ ఇలా ఆవేదన పడ్డాడు.

"తనియ కోరుల చక్కఁదనమే చూచుఁగాని
తనభావము తనకుఁ దలఁపుగాదు
చొనిపియౌవ్వనసద్ములే చెప్పుగాని
పోనఁగ తనవయసు పోవుట తెలియదు
దారుణ పాషాణ బుద్ధులు దైవముపైఁ బెట్టుగాని
ఆ రతినే తన దేహమెంచుకోనఁడు
వూరిలోని మాటలెల్లా వుగ్గడించఁబోవుఁగాని
కారణపు తన జన్మకథలు దడవఁడు" ॥2-196॥

లోకంలో ఇంతమంది మానవులున్నారు. అందరి ఆకారాలు, అందరిలో ప్రవహించే రక్తం ఒకటే కాని వారి భావాలు, ఆలోచనలు వేరు. ఒకరిచేష్టలు మరొకరికి నచ్చవు. ఒకరిమాటలు మరొకరికి పొసగవు. మానవులలో ఉన్న ఈ వైరుధ్యాన్నిగూర్చి అన్నమయ్య

"వొకరు తలఁచినట్లు వొకరి తలఁపురాదు
పకన నందరికి బహుభావాలు
పొరుగువాని చేఁత ఆ పొరుగువాఁడు మెచ్చఁడు
నరుల కరుములు నానా విధాలు
కడఁగి దరిద్రుని మాట కలవానికింపుగాదు
బెడఁగుజీవుల పొందు పెక్కు రీతులు" ॥2-247॥

అని ఆవేదన పడ్డాడు.

మానవుని స్వభావం ఎటువంటిదంటే తనకు సంతోషం కలగంగానే అది తన గొప్పతనం వల్లవచ్చిందని మురిసిపోతాడు. దుఃఖం కలుగగానే దానికి కారణం దైవమని అతనిని నిందించడం మొదలెడతాడు. ఈ భావాన్నే అన్నమయ్య తన కీర్తనలో పలికించాడు.

" తనకే సంతసమ్మైతే తన భాగ్యము వొగడు
తనకుఁ జింతపుట్టితే దైవముదూరు
మనుజుని గుణమెల్లా మాపుదాఁకానిట్లానె " (3-77)

ఇటువంటి స్వభావం అన్నమయ్యకు నచ్చదు. సంతోషమ్మైనా, విషాదమ్మైనా, ఒకేవిధంగా, భగవంతుని నమ్ముకొని ఉండాలని అన్నమయ్య ఆకాంక్ష.

ధన సంపాదనకు పాపాలు చేసేటప్పుడు ఆదాయం ఎంత వస్తోంది, ఎలా వస్తోంది అన్న ఆలోచన తప్ప, చేస్తున్నవి పాపాలనే సంగతి గుర్తురాదు. చివరికి నరకం చేరిన తరువాత చేసిన పుణ్యం ఏమైనా ఉందా లేదా అని వెదుకులాట మొదలెడతాడు పాపి. అందుకే అన్నమయ్య ఆవేదనగా ఇలా అన్నాడు.

' విరివిఁ బాపాలు సేసే వేళ నాదాయములెంచు
నరకమందీ పుణ్యమునాఁడు వెదకు ' (3-77)

మనిషిలో ఉన్న ఆశ మనిషినే తనవశం చేసుకొని ఆడిస్తోంది. ఆశయం మంచిదైతే మంచిదేకాని దురాశ దుఃఖానికి చేటు అన్న సామెత ఉండనే ఉంది. ఈ ఆశకు లోబడిన మనుషులు తమలో ఉన్న వారిని కూడ లెక్కించని దశకు చేరుకొని హీనసుఖాలకోసం ఎటువంటి కష్టాలకైనా సిద్ధపడతారు. ఇటువంటివారిపట్ల అన్నమయ్య తన ఆవేదనను ఇలా వ్యక్తంచేశాడు.

" కోరి ముదిమిమానుపుకొనే యాసమందులంటా
వూరకే చేఁదులుదిన నొడఁబడును
ఆరూఢిమంత్ర సిద్ధుఁడ నయ్యేననే యాసలను
ఘోరపుఁ బాట్లకు గక్కున నొడఁబడును

యిట్టె యక్షిణిఁ బంపు సేయించుకొనే యాసలను
వొట్టి జీవహింసలకు నొడఁబడును
దిట్టతనమునఁ దానదృశ్యము సాధించేయాస
జట్టిగ భూతాలఁ బూజించఁగ నొడఁబడును.

చాపలపు సిరులకై శక్తిఁగొలిచే యాసను
వాపి సింతలకు నెల్లా నోడఁబడును
యేపున శ్రీ వెంకటేశుఁడేలి చేపట్టినదాఁకా
ఆఁపరానియాస నెందుకైనా నోడఁబడును" ॥2-213॥

మానవులు ముసలితనంలో హరినామస్మరణ చేస్తూ, భగవత్ సాన్నిధ్యంలో గడపడంమాని తిరిగి యవ్వనం సాధించడానికి చేదుమందులైనా తినడానికి సిద్ధపడడం, మంత్రసిద్ధికి ఎన్నిఘోరకృత్యాలకైనా వెనుదీయకుండా ఉండడం, యక్షిణిని వశపరచుకోడానికి జీవహింస చేయడం, అదృశ్యవిద్యను సాధించడానికి భూతాలను పూజించడం, సునాయాసంగా సంపదలను కూడబెట్టడానికి క్షుద్రశక్తులను ఆరాధించడం అన్నమయ్యను బాధించింది. వీరిని ఈ మార్గాలనుండి మళ్ళించగలిగినశక్తి, శ్రీ వేంకటేశ్వరునికి తప్ప వేరే ఎవ్వరికి లేదని భావించాడు. అందుకే "శ్రీ వేంకటేశ్వరుడేలిచేపట్టినదాఁకా ఆపరాని యాసనెందుకైనా నోడబడును' అని పేర్కొన్నాడు.

అశాశ్వతం అని తెలిసివాటికోసం పాకులాడే ప్రాణులపట్ల అన్నమయ్య ఈ విధంగా జాలిపడ్డాడు.

"గొందినున్న స్వర్గము గోరి పుణ్యము సేయును
యెందు తన ప్రాప్తఫలమెరఁగడు
సందడించి మరునాఁటి చవులకే కూడపెట్టు
పొంది మింగిన కళ్ళపులు సరవెంచడు

అపుడి దేహ సమ్బంధపాలికే మనసుపెట్టు
తప్పిపోయిన వారలఁ దగులఁడు
కప్పుకొనే కోకలకే కడఁగి చేతులు చాఁచు
చిప్పలఁ దొల్లి వెంచి వేసిన వెన్నో యెంచఁడు

యెదిటి గృహారామాలివే తన కాబాదను
చెదరి కలలోనివి ~~చేపట్టక~~ చేపట్టఁడు
వెదకు వైకుంఠపు విష్ణుమూర్తిఁగ నేమని
హృదయములో శ్రీ వేంకటేశుఁజూడ నెంచఁడు ॥3-206॥

ఈ విధంగా ఎదలోఁదున్న శ్రీనివాసుని చూడలేకపోవడం, మనుషులు చనిపోతున్నారని వింటున్నా మళ్ళీ ఆదేహ సంబంధాలకే మనసుపెట్టడం అన్నమయ్య దృష్టిలో నిజమ్మైన గుడ్డితనం, చెవుడు.

అందుకే —

" కనెగుడ్డను నదెవెని చెవుడును నిదె
ననిచి జగత్తు నడచునదిపో
వుదయాస్తమయము లోక దినమునసే
యెదుటనెవున్నవి యెంచినను
యిదివో జీవులు యెంచక తమతమ
బ్రదుకులు సతమని భ్రమసెదరు "          §3-185§

అని పేర్కొన్నాడు.

మానవుడు చపల స్వభావం కలవాడు. అతని మనసు కాలాన్నిబట్టి వయస్సునుబట్టి మారుతు ఉంటుంది. ఒకప్పుడు ఒకరిమీద ఉండే మమతానురాగాలు కొంతకాలం గడిచేసరికి వేరొకరిమీదికి మళ్ళుతాయి. ఇలాంటి చపల స్వభావానికి గురి అయిన మానవులపట్ల ఆవేదన చెంది అన్నమయ్య —

" తోడఁబుట్టిన మమత తొడఁగి కొన్నాళ్ళకు
వాడికె పుత్రులమీఁదవలెనుండదు

తల్లిమీఁదఁగల భక్తి తనకే కొన్నాళ్ళకు
యిల్లాలిమీఁదవలెనింత వుండదు
నేతితో శ్రీ వేంకటేశునిత్యసేవ కొన్నాళ్ళ
కతల సంసారమంత యితవుగాదు
ఇద్దరు దేహ సమ్మంధమిదివో మాయ
గద్దించి యాదవుండునో కడపటి తాను "          §2-92§

అని తెలిపాడు.

ఇందులో సోదరుడు, పుత్రుడు, తల్లి, భార్య చెప్పబడ్డారు. సోదర ప్రేమ పుత్ర ప్రేమగా, తల్లిమీదగల ప్రేమ, గౌరవం ఇల్లాలి మీది ప్రేమగా పరివర్తన చెందుతున్నాయి. భార్య, పుత్రులను ప్రేమించవద్దని అన్నమయ్య చెప్పలేదు. కాని ముందొచ్చిన చెవులకంటె వెనుకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్లు కాకుండా చూసుకోమని అన్నమయ్య మనవి. సోదరుడూ కావలసినవాడే, పుత్రుడు కావలసినవాడే. తల్లికావలసినదే, భార్య కావలసినదే, కాబట్టి అందరికీ సమానంగా తన ప్రేమామృతాలను పంచిపెట్టాలన్నది పురుషులకు అన్నమయ్య ఇచ్చే సందేశం. మొదట్లో ఉన్న దైవభక్తి, సంసారంలోపడ్డాక తగ్గిపోతుందని, మానవుడు అలాదేని ప్రభావానికి లొంగిపోకూడదని ఏ పరిస్థితుల్లోనైనా దృఢమైన చిత్తాన్ని కలిగి ఉండాలని, సంసారంలో ఉన్నా తనభక్తికి లోటు రానివ్వకుండా దానికివ్వవలసిన స్థానం ఇవ్వవచ్చునని అన్నమయ్య తలంపు.

లోకంలో చెప్పిన మాటవిననివారిని ఎవ్వరూ ఏమీచేయలేరు ఇక వారి కర్మ అని వదిలి వేయవలసిందే. ఇక్కడ అన్నమయ్య అదే పద్ధతి అనుసరిస్తున్నాడు.

“లేదు బ్రహ్మవిద్యామహా సుఖము/ తమ కేడు తమకర్మమేమిసేరగవద్దు

నానా విధుల బొరలి నరుడు దానై వివిధ
మైన కర్మములే అనుభవించి
లేని లంపటములకు లోనై దురితా
ధీనుడై క్రమ్మరఁ దిరిగి పొరలేకాని
చేరని పదార్థములే చేరఁగోరుటగాని
చేరువనే యామేలు సిద్ధింపదు” ||1-254||

కర్మ అని వదిలివేసి ఊరుకున్నా మనసులో బాధ ఎక్కడికి పోతుంది. అందుకే —

“తాడి మానెక్కేటివాని తడయక పట్టిపట్టి
తోడఁ దోడ నెందాఁకాఁ దోయవచ్చును
మన్నుదిని యేటిదాడ మానుమంటా మొత్తిమొత్తి
కన్నిగట్టి యెందాఁకఁగాయవచ్చును
హేయము దొక్కకుమన్న యేటి తినే ననేవాఁడు
చాయకు రాకున్న నేమి సేయవచ్చును” ||1-208||

అని వాపోయాడు.

'అన్నమయ్య కాలంనాటి పరిపాలనా నిర్వహణలో పంచాయతీ వ్యవస్థకు చాల ప్రాధాన్యం ఉంది. 'ఈ పంచాయతీ వ్యవస్థకు ~~చాల ప్రాధాన్యం~~ సభ్యులను ప్రజలే ఎన్నుకొనేవారు'[35] ఈ ఎన్నుకోబడినవారిలో అసమర్థులు అర్హతలేని వారు ఎవరైనా ఉన్నారేమో వారిని దృష్టిలో పెట్టుకొని, ప్రజలనుద్దేశించి అన్నమయ్య ఈ విధంగా ఆవేదనపడ్డాడు.

"పట్టపుదొరుండెడు గూర్చుండే బలు సింహాసనమున్నె
వెట్టి బంటు బెట్టేవారు వెట్టలేకారా
కొంచక సింహముండేటి గుహానుండవచ్చునా
పెంచి నక్కలకెల్ల బొక్కలేకాక" (2-17)

వ్యక్తులు పనిపాటులు లేకుండా కూర్చొని తమ చుట్టూ కొంతమందిని చేర్చుకొని గొప్పలు చెప్పటం అన్నమయ్యకు నచ్చదు. ~~అలా~~ ఆడవారిముందు వీరత్వం నటించే వారన్నా, గర్వంచూపేవారన్నా అన్నమయ్యకు తగని ఏసుగు. అందుకే అలాంటివారి నుద్దేశించి —

"తనగుట్టెల్లా నెరిగిన వారలముందట
తన యెమ్మెలు చెప్పుకొనుట రోత
వనితలముందట వదరుచు వదరుచు
కను గవ గానని గర్వము రోత" (1-26)

అని పేర్కొన్నాడు.

"కాంతలచుకొంటేను కామోదేకము పుట్టు
యింతలో కూడెనా యేడకేడ సూత్రము
చింతకాయలొక్కచూపితేనే నోరూరు
ఎంతకెంత దవ్వు ఏడకేడ సూత్రము" (2-234)

అని పురుష స్వభావాన్ని గూర్చి అన్నమయ్య ఆవేదన పడ్డాడు.

---

35. ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి - ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం. పుట.380. విజయనగరయుగమునుండి.

ఇంకా

దేహముదా నశ్వరమట దేహి చిరంతను డౌనట
దేహపు మోహపు నే తలు తేరుట లెన్న డొకో

కన్నుల బొటీన కాంక్షలు కష్టికటా దుర్దొధలు
కన్నులు మనసును దనియక గాసి బడిరి జనులు
తన్ని క నెరు గుట నెన్న డు తల పులు దొల గుట లెన్న డు
తిన్నని పరవశములచే దిరుగుట లెన్న డొకో

సిగ్గులు దొల గని యాశల జిక్కికదా దుర్మానపు
సిగ్గుల యొగ్గులచేతను చిక్కు వడిరి జనులు
సిగ్గులు దొల గుట యెన్న డు చిత్తములొనాటిన్నదు
తగ్గుల మొగ్గులనే తలు తలగుట లెన్న డొకో" {1-136}

దేహం అస్థిరమని తెలిసి కోరికలచేత కనులు పొరలు కప్పబడి, ఆశల వలలో చిక్కుకొని ఉన్న మానవుడు తన స్థితి తను ఎప్పుడు తెలుసుకొంటాడని అన్నమయ్య ఆవేదన.

వలెనంటే సంపదలు వట్టియములమట బెట్టు
అలసిపోనంటేను అండనేవుండు
తల చియిందరు నేతరి తీపుల జిక్కి
తల చరెందును బరతత్త్వమైన హరిని {3-160}

అని అనేక విధాల జనులను గూర్చి తన ఆవేదనను వెళ్ళబోసుకొన్నాడు.

4.2.2. సమాజాన్నిగూర్చి భగవంతునికి నివేదించుట్ల-

ముక్కుమూసుకొని ముని వృత్తిలో ఉన్నవారెందరో తమతోపాటు ఈ లోకాన్నికూడ ఉద్ధరించడానికి ప్రయత్నించినట్లు పురాణాలద్వారా మనకు తెలుస్తోంది. భక్తులకు ఆ భగవంతుడే సర్వం అయినప్పటికి అతనినుండి పుట్టిన ఈ ప్రపంచంకూడ అనురాగప్రదమే. 'సర్వం

విష్ణుమయం జగత్' అని గ్రహించిన ఋషితుల్యులు ఎరు. అలాంటివారికి పరమెంత ఇష్టమో ప్రత్యక్షంకూడ అంతే ఇష్టంకావడంలో వింతలేదు. లోకకల్యాణాన్ని కోరుకోవడం పర ఆశయం. ఈ లక్షణాలన్నీ అన్నమయ్యలో మనకు కనిపిస్తాయి. అన్నమయ్య భగవంతుడికి మేల్కొలుపు పాడుతూన్నా అది తనసుద్ధరించడానికేకాదు తనతోపాటు లోకాన్నంతా ఉద్ధరించడానికని

"పదిని జవులగావ మేలుకోవయ్యా
సదయ మకెల్లరక్ష నిద్రమేలుకోవయ్యా"

అని ఆస్వామికి విన్నవించుకొన్నాడు.

ఏయుగంలోనైనా ఏకాలంలోనైనా ముందు తరంవారే తరువాతివారికి మార్గదర్శకులవుతారు. వారిలో ఎలాంటిలోపాలువారి పతనానికి దారితీశాయో తెలుసుకొని తరువాతివారు జాగ్రత్తపడతారు. ~~కాని~~ ఈ కాని కొందరిపట్ల అలా జరగడంలేదని అన్నమయ్య ఆవేదనపడి తనస్వామికి ఇలా నివేదించుకొంటున్నాడు.

"వారివారికర్మములే వారి జుట్టుకొనఁగాను
యీరతి నీవే వారి యేటుక మాల్చితివి

హిరణ్యకశిపు పాటు యెఱఁగఁడా రావణుఁడు
ధరలో హరికిఁ బగ్గె తానూఁ బోలిసే/ విరసపు కంసుగతి వినఁడా దుర్యోధనుఁడు
సరుగఁ దానూఁ బగ్గె సమసినాఁడు

తెగిమురాసురు జాడ తెలియఁడా నరకుఁడు
మొగిసి పోటుకుఁబోయి మొక్క పోయను
నొగసి నోముకు దెసమూడరా దానవులెల్లా
మగడి మగిడి వోరి మడిసిరిగాక

బలిపోయిన తెరువు బాణుఁడు విచారించఁడా
బలిపోఁ దొడరి భంగపడెఁ గాక
- యెపుడు శ్రీ వేంకటేశా యెవ్వరినేమనవచ్చు
యేలిక నీవున్నవారా నెఱఁగరేకాక {2-308}

హిరణ్యకశిపుని పాట్లు తెలిసి రావణుడు తన నడవడి మార్చుకోలేదు. కంసుడికిపట్టిన దశిని విని దుర్యోధనుడు జడియలేదు. మురాసురుని గూర్చి నరకుడు, నిముకునిగూర్చి దానవులు, బలినిగూర్చి బాణుడు తెలిసినప్పటికి అవేపద్ధతులు అనుసరించి భంగపడ్డారు గాని తమ ప్రవర్తన మార్చుకోవడానికి ప్రయత్నించలేదు. వీని వరంతా ఒక ఎత్తు. వీరందరిగూర్చి ఎరిగిన ప్రస్తుతపాళ్ళైనా జాగ్రత్తపడవచ్చుకదా. కాని వీరుకూడ అదే మార్గం అవలంబిస్తున్నారు. అని ఆ సనాలంనాటి ప్రజలనుగూర్చి అన్నమయ్య ఆవేదనపడ్డాడు.

కలిమాయ ఎంతటివారినైన కలవరపెడుతుంది. కలిబాధలు తట్టుకోవడం పిక్కిలి దుర్భరం. ఇక ఆ కలి కనివిని ఎరుగనంతగా విజృంభిస్తే ఆ దేవుడు తప్ప మరెవ్వరూ కాపాడలేరు. అందుకే అన్నమయ్య -

'తతిగొని యీపాటుద్దైవమా విచారించవే.
కతలాయఁజెప్పనేడు కలికాలమహిమ' {11-133}

అని కథలుగా చెప్పుకోనేటంతగా కలికాలంలో ఘోరాలు జరుగుతున్నాయని తన భగవంతుడికి ఈ విధంగా నివేదించాడు.

“ అంగలార్చి కామినులయంగ భంగపుదోపు
లింగిలాన మింట సూర్యు డెట్టుచూచెనో
అరుదుగ గోహత్యలు సేయఁగ దూడలంగలార్చ
సరిఁదే ధర్మదేవతెట్లు సమ్మతించెనో
దేవాలయాలు నా నాదేశములెల్లాఁజొచ్చి
దేవగా నెట్లుండిరో దేవతలు

తావులేలే రాజులకు దయ గొంత పుట్టదాయ
కావరమెంఘనమాయ కలికాలమహిమ

నిరపరాధుల జంపి నెత్తురువోరిం చగాను
తెరలకెట్టుండిరో దిక్పాలులు
పరసవర్ణనులుండే విపరీతకాలమున
గరువాలు కపటా లెకలికాలమహిమ

పలుమారు నమ్మించి పాతకములు గొనగాను
ఇలదనులో ప్రాణాలెట్టుండెనో
నెలవై శ్రీ వెంకటేశ నీవే యెరుగుదువు

కలుషమే ఘనమాయ కలికాలమహిమ" (11-133)

ఇందులో అన్నమయ్య కలికాలంలో జరిగిన ఘోరకృత్యాలన్నీ పేర్కొన్నాడు. స్త్రీల మానభంగాలు, గోహత్యలు, దేవాలయాల దోపిడీలు, రాజుల నిర్దయ, బలిసిన కండకావరం, నిరపరాధుల హత్యలు, నమ్మకద్రోహాలు మొదలైనవన్నీ పేర్కొని వీటిని కర్మసాక్షి అయిన సూర్యుడెలా చూచాడో, ధర్మదేవత ఎలా అంగీకరించిందో, దేవతలు ఎందుకలా మిన్నకున్నారో, దిక్పాలులు ఎలా ఊరుకొన్నారో అని అన్నమయ్య బాధపడ్డాడు. తాను బాధపడి ఊరుకోకుండా 'నెలవై శ్రీ వెంకటేశ నీవే యెరుగుదువు' 'కలుషమే ఘనమాయ కలికాలమహిమ' అని ఆ శ్రీ వెంకటేశ్వరునికి నివేదించాడు.

అన్నమయ్య ఆవేదన ఎప్పుడూ సామాన్య ప్రజలకోసమే. వీరు ప్రకృతి బోనులో చిక్కి వారికివారే చక్కనివారం అనుకొంటారు. సంసారం అంటే వేడుక చూపిస్తారు. తమ బతుకే గొప్పదని మురిసి పోతారు. కాని అన్నిటికి హరిమూలమని ఎంచరు. అందుకే వారిని గూర్చి ఆక్రోశిస్తూ, తన దేవునికి ఇలా నివేదించాడు.

"అన్నింటికి మూలమని హరినెంచరు
పన్నిన మాయలో వారు బయలువాఁకేరు

ప్రకృతి బోనుల లోపల ( జిక్కిజీవులు
అకట చక్కని వారమనుకొనేరు
గుడిగ సకల పుణ్యపాపాల సంధి జన్మములవారు
వెకలి సంసారాలకే వేడుకపడేరు

కాముని యేట్ల దిగ( గారేటి దేహాలు
దోమటి తమ బదుకే దొడ్డదనేరు
పామిడి కోరికలకు బంట్లైనవారలు
గామిడి తనాల ( దామేకర్తలమనేరు

యితర లోకాలనెడి యే ( తప్పుమెట్ల ప్రాణులు
కతల మోక్షమార్గము గంటిమనేరు
తతినల మేల్మంగ పతి శ్రీ వేంకటేశ్వర
మతకాననున్నవారు మారుమలసేరు" ॥ 2-26 ॥

బ్రహ్మేంద్రుల్మైనా హరికి మ్రొక్కారు కాని, ఎప్పుడూ తామే బ్రహ్మం అనుకోలేదు, వ్యాసాదులుకూడ పురాణాలను పొగిడారు. ప్రపంచం అసత్యమని వారెప్పుడూ అనలేదు. చివరికి సనకాది యోగులుకూడ శౌరిని భజించారు. కాని నేదివారో తాము స్వతంత్రులుకారు. అలా అని ఆ భగవంతుడికి దాస్యం చేయడానికి వారికి మనసొప్పదు. కాని గర్వం చూడబోతే చాలా ఉంది. ఆన తనకాలంనాటి అహంకారులు, హరిభక్తిచేయనివారినిగూర్చి అన్నమయ్య తనదేవునికిు ఇలా నివేదించుకొన్నాడు.

"తాము స్వతంత్రులుగారు దాసోహము' ననలేరు
పామరపు దేహాలకు పట్టెందు గర్వము.

పరగు బ్రహ్మేదులు బ్రహ్మమే తామనలేరు
హరికే మొరపెట్టేరు ఆపద్మతేను
ధరలో మనుజులింతే తామే దయివమనేరు
వొర్రె( దాము చచ్చిపుట్టే వొడెర( గరు

పండిన వ్యాసాదులు ప్రపంచముకల్లనరు
కొండలుగా బురాణాల గొనియాడరు
అండనే శిరిపెమ్మె అంతరి ఫుడిగితా
ముండుండె లేదనుకొన రొప్పదన్నామానరు

సనకాదియోగులు శౌరిభక్తి నేసేరు దు
ర్జనులు భక్తివొల్లరు జ్ఞానులమంటా
ననుపయి శ్రీ వేంకటేశనెనుఁ జేరి మొక్కుతానే
అనిశము నిరాకారమనేరు యీ ద్రోహులు {3-40}

జీవుని ~~స్వభావము~~ స్వభావాన్ని, భగవంతుని కర్తవ్యాన్ని అన్నమయ్య స్వామికి ఇలా నివేదించాడు.

"దేవుఁడవు నీవు జీవులు నీ బంట్లు
చేపటరి నీ సేఁతే శేఖరమై నిలిచె
చేరనేరమి సేసేది జీవునికి స్వభావము
నేరిచి రక్షించేది నీ స్వభావము
ధారుణి లోపల పరిపూర్ణెంచ జోటేది
మేరమీరి నీ మహిమే మిక్కుటమై నిలిచె

మత్తుఁడై వుండే దేమనుజుని స్వభావము
సత్తైపు జ్ఞానమిచేది నీ స్వభావము
వొత్తి గుణావ గుణాలు వోరయఁగ జోటేది
సత్తుగా నీకరుణే సతమయి నిలిచె
మలసి శ్రీ వేంకటేశ మనసు సోదించనేది
బలిమి బలిమిని నీ స్వతంత్రమే నిలిచె" {3-515}

### 4.1.3 సమాజం కొరకు భగవంతుని ప్రార్థించుట:

అన్నమయ్య ఈలోకాన్ని మరిచి తన భక్తి ఏదో తనదంటూ తలవంచుకొని నడిచే వ్యక్తికాదు. అతను లోకంలో ఉన్న వ్యక్తుల బాహ్య అంతర ప్రవృత్తులను గమనిస్తూనే ఉంటాడు. తనకు అవసరమనిపించినపుడు ఆ లోకులను విమర్శిస్తాడు. అనువైన ఉపాయమేదైనా ఉంటేచెప్పి ఉద్ధరించాలని ప్రయత్నిస్తాడు. అందుకోసం ఆ లోకులకు బదులుగా తనే భగవంతుడ్ని ప్రార్థిస్తాడు. లోకకంటకులైనవారి విజృంభణ అణగాలని, లోక విరుద్ధమైన ఆచారవ్యవహారాలు ఆపుగంటాలని, లోకానికి ఉపకరించే సద్ధర్మం అంతటా వ్యాపించాలని అన్నమయ్యఆశయం. అందుకోసం అతడు తహతహపడి మరీ ప్రయత్నిస్తాడు.

అన్నమయ్య జీవుల బలహీనతలను భగవంతుడికి తెలిపి బలహీనతలు తొలగడానికిగల కారణాలనుకూడ తానే వివరించి ఆ జీవులను రక్షించమని షిగా అది తనకే ఉపకారమవుతుందని సమాజంతరపున ఆ భగవంతుని ఇలా ప్రార్థిస్తున్నాడు.

"దైవమా నీ వెరవే పట్టితివి తప్పక పున్నమి జీవులకు
భావించి కాదన దొబ్బిద కొనఁగ బిహోదులకైనను వసమా
యెక్కడ సిద్ధించు బ్రహ్మచర్యము యెదుటనే కాంతల జూచిన వేళను
పకుఁగా మనోవ్యభిచారంబునఁ జలియించంగాక
కలుగునే తపము బహుపదార్థములు గకుఁన నంగళ్లను జూచి
కోలఁపి ఎవ్వాఁ గడు తరితీపులతో కోరుచు నోరూరుంగాక
యెంతె నెలకొను ఖేద నెమ్మది తలంపు యిహలోకపు సౌఖ్యముచూచి
భారపులంపటములు మెండుగిలించి పనులకుఁ బరికొలుపుఁగాక
శ్రీ వేంకటనాయక నీవే గారవించి రక్షింపుము నీకది/కడునుపకారంబౌఁగాక" (2-190)

ఎదుట కాంతలను చూస్తున్నపుడు మనో వ్యభిచారం కాక బ్రహ్మచర్యం సిద్ధించాలని కోరుకోవడం అసాధ్యం. అదేవిధంగా చాలపదార్థాలతో ఉన్న అంగడిని చూచినపుడు వాటిని

రినాలని కోరిక కలిగి పోరాడం సహజం. బాధలలబరువు మనసైనే బాధిస్తుంటే వాటిని ప్రక్కకు నెట్టి భగవద్ధ్యానంలో లనం కాపడంకూడ మనిషికి సాధ్యంకానిపనే. అందుకే అన్నమయ్య ఇవన్నీ దైవపరిరపణలే. వీటిని దాటాలనుకోడం బ్రహ్మకైనా సాధ్యంకాదు అని పేర్కొన్నాడు. అంతేకాక 'శ్రీ వేంకటనాయక నీవే గారవించి రక్షింపుము నకిడ కడు నుపకారంబొ(గాక' అని సమాజం తరపున ఆ వేంకటేశ్వరుని ప్రార్థించాడు.

అలాగ

'పొద్దువోడమటయును పోరి(గూ(గుటయొకాని'
అన్నము భుజించదియు నా(కలిగినదెకాని
జన్మము మో(చేదియు సరిముసినదకాని'
విచారమొన్నడు లేదు వీరిడి పవులకును
విచారింపరు బదుకు బ్రహ్మనాటనుండియు' అని

విచారింపి వారి పక్షం వహించి తనే 'అలమేల్మంగనాయక శ్రీ వేంకటేశ రమల నీవేలికవు రక్షింపుమి(కను' అని వేడుకొన్నాడు. (2-271)

ఈ జనులంతా పురాణాలు ఉపదేశాలు వింటూ ఉంటారు. వాటివల్ల తమకు ముందరివారు అనుభవించిన ఆహ పాపపుణ్యాలు స్వర్గనరకాల వివరాలన్నీ తెలుసుకొంటారు. కాని వాళ్ళే మాయకు లోనవుతారు. ఆచారాలు పాటిస్తారు. దానాలు తీర్థయాత్రలు చేస్తారు. కాని సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరుడు సమీపంలో ఉండగానే ఎక్కడో దూరంగా ఉను అడవులలోకి పోయి, తపంచేసి అలసిపోతారు. కాబట్టి ఈ పురాణాలు, ఉపదేశాలు, దానాలు, తీర్థయాత్రలఫలం

"పామరులకెంతైనా ఫలియించనేరదు శ్రీ మాధవ నీవు
దయసేసితే నీడేరును' అని ఆ భగవంతునే (3-214)

ప్రార్థించాడు.

అలాగే

"పంచభూతములపోఁకి భ్రమసి యజ్ఞానులై
పొంచి పాత పాయములు పన్నుఁబాసుకొంటాసు
అంచెల ఎడెపురసమందు నిందు గురియుచు
యెంచి ధనము పిశాచాలైనారి జీవులు (3-494)

తలపోసి తలపోసి ధ్యానముసేతురు నిన్ను
యెలమి నింతని నిశ్చయించలేరు
పలుమారు నీ గుణాలు పొగడేనుచుంతురు
కలఁడి పెట్టుము మా గురువు తెలుప లేరు
నక్కి నక్కి చేతులెత్తి నీకు మొక్కుదురుగాని
మక్కువ నీ మహిమ నమ్మఁగలేరు.
ఎవ్వరి నేరములు జెప్పనిందునేది
రమణసేయక జీవుల రక్షించవయ్యా" (2-287)

అని

"తన జన్మ విధులను దలఁచుకొన్నొక వేళ
వానర మనుషుడై ఎక్కొక వేళ
ఇట్టి జీవులకింక నేది వాటి
దట్టమై దేవుఁడ నీవే దయ జూతుగాకా" (2-97)

అని పలువిధాలుగా సమాజంకోసం భగవంతుని ప్రార్థించాడు.

4.2.4 <u>సమాజానికి ఉద్బోధకావించటం:-</u>

ఉద్బోధకావించడం అంటే ఉత్తమమైన మాటలను చెప్పడం. మహాత్ములంతా ఈ మార్గాన్నే అనుసరిస్తారు. సహజంగా పుట్టుకతోనే వచ్చిన జ్ఞానంవల్ల వారు తరిస్తారు. కాని వారు తరించడంకాదు వారికి కావలసింది ఇతరులను తరింపచేయడం. అత అందుకే చిన్న చిన్న సామెతలను, తేలికైన ఉపమానాలను వాడి సామాన్య జనులను భక్తి, జ్ఞాన మార్గాలవైపుకు మళ్ళించడానికి ప్రయత్నిస్తారు. "సంగీతంలో నాదమే బ్రహ్మం. సంగీతంలో చేసే ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ప్రాణాయామ సాధనలోని కుంభకరేచకాదులతో సమానం. కాబట్టి స్వరసాధనకూడ శరీరంలో ఉన్న నాడీ చక్రాలను ఉద్బోధించడానికి పనికివస్తుంది. నాద లయలను కలిపి గానం చేసినపుడు పరమాత్మలో లీనం కావడం, సాధ్యం అని విజ్ఞులందరు అంగీకరించిన సత్యం" [36] ఈ సత్యమే, సాధకులు దార్శనికులు 'సంకీర్తన' తమ సాధనంగా గ్రహించడానికి కారణమయింది. సాధకులు తాము సంకీర్తన ఆలపించి తన్మయులై తరించడమేకాక తమకు వీలైనంతవరకు లోకులనుకూడ తమవంక త్రిప్పుకొని సామూహికంగా, బృందగానాలు, కీర్తన గోష్ఠులు, భజనకూటాలు వెలయించి సంకీర్తనచేయిస్తారు. ఈ విధంగా ధార్మిక ప్రవృత్తులు ప్రచారంలోకి తీసుకొని వస్తారు. అన్నమాచార్యుడుకూడ ఈ కోవలోనివాడవడంచేత అతనికికూడ సంకీర్తనే పరతారణోపాయంగా, ఇహపరసాధనంగా కనిపించింది. దినానికి ఒకటి చొప్పున ముప్పదిరెండువేల సంకీర్తనలు అదే పనిగా రచించి, అటు ఆ వేంకటేశ్వరునికి ఇటు లోకంవారికి వినిపించి అతడు ధన్యుడయ్యాడు.

అన్నమయ్య ప్రజలకు తన బోధలు సులభంగా అర్థంకావడానికి అతితేలికైన ఉపమానాలు సామెతలు వాడాడు. అరిషడ్వర్గాలు అంటే కామం, క్రోధం, మదం, లోభం, మోహం, మాత్సర్యం అనేవి. ఈ ఆరు ఎటువంటివో అతి తేలిక ఉపమానాలతో

---

36. అన్నమాచార్య సాహితీ కౌముది - డా. ముట్నూరి సంగమేశం. పుట - 68.

"మహాలతనమువంటిది మతి దగులు గామము
అలరి ముట్టువంటిది అంటు క్రోధము
కేలినొదిగించు నెంగిలివంటిది లోభము
చుట్టి మదతము వంటిది చొక్కించుమోహము
పట్టి మాంసము వంటిది వయోమదము
పుట్టిన భ్రమవంటిది పొదిగిన మత్సరము" {2-211}

అని వివరించి వాటిని విడిచిపెట్టమని ప్రజలనుబోధించాడు.

అసూయ, దురాశ, ఇతరతా విషయాసక్తి, బంధం ఎఱుక పాపకర్మబుద్ధి, ధనాలను గూర్చి

"ఒడలి లోపలి రోగమెనర బరితాపంబు
కడుపులోపల లోపలిపుండు కడలేని యాస
తడిపాత్ర మెడగో త తల పు విషయాసక్తి
గుడిమీ ది తరువు కులకులము { అలుగులము? } ప్రాణులకు

నడలోపలింమెండ నెలకొన్న బంధంబు
గోడమీ సున్నంబు కొదలేనియెఱుక
పాడూరిలో బ్రదుకు పాపకర్మపుబుద్ధి
తాడుమీ తపసు తమ ధనము ప్రాణులకు {1-104}

అని వివరించాడు. ఇందులో అన్నమయ్య, ఇతరులమీ అసూయతో దుఃఖపడడాన్ని ఒంటిలో ఉన్న రోగంతో పోల్చాడు. ఒంట్లో రోగం ఉంటే మనిషి ఏవిధంగా ఉత్సాహంగా ఆనందంగా ఉండలేడో అదే విధంగా బాధపడుతున్నపుడు అతనికి ఉత్సాహం, ఆనత ఆనందం కరవవుతాయి. మనిషికి కలిగే ఆశ అనేది కడుపులో పుండువంటిది. పుండు ఏవిధంగా బాధిస్తుందో ఆశ అదే విధంగా బాధిస్తుంది. ఇతర విషయాలమీదగల ఆసక్తి తడిగుడ్డతో గొంతుకోయడం వంటిది. కులాభిమానం గుడిమీద చెట్టులాంటిది. గుడిమీద చెట్టు మొలుస్తే, గుడికే ప్రమాదం. గోడలు బీటలువారి గుడి కూలిపోయే ప్రమాదం ఉంది. అదే విధంగా కులాభిమానం మనుషుల్లో చీలికలు తెచ్చి వారి పతనానికి దారి తీస్తుంది.

నేలలో ఎండ తన అచ్ఛాదమాపలదు బంధంకూడ అంటువంటిదే. ఇది శాశ్వతమైనదికాదు. గగనమంతటా నున్నం పీవిధంగా పనికిరాకుండాపోతుంది. తెలిసీతెలియనిజ్ఞానంకూడ అంతే. పాపకర్మలుఘోరమైనటువంటి పాడూరిలో బ్రతుకులాంటిది. తాడుమీద తపస్సులాలా ప్రమాదకరమైనది. పడిపోతామేమో అనే భయంతప్ప భగవంతునిమీద ధ్యానం నిలవదు. ధనవ్యామోహంకూడ ఇటువంటి తాడుమీద తపస్సులాంటిది. ధనంకసం పాకులాడడం, ధనం పోతుందేమో అని భయపడడం తప్ప ఆ ధనాన్ని తనకు ప్రసాదించిన భగవంతుని మరచిపోతాడు ప్రాణి.

సంసారబంధంలో లోతుగా దిగడం అంటూ జరిగితే అందులో నుండి తప్పించుకొని రావడం చాలాకష్టం. అందుకే సంసారబంధంలో ఇరుక్కుపోవద్దని ఆ శ్రీ వెంకటపతిని ధ్యానించమని ప్రజలకు ఈ విధంగా ఉద్బోధించాడు.

"ఏ యుగమందు నెంతగాలంబైన
పామరపు భోగమాపదలందిదరయ

కొండవంటిదియాస్య గోరవంటిది తగులు
బెండువంటిది లను పెద్దరికము
పుండువంటిది మేను, పిలిచినను మేడి
పండు వంటిది సరసభావమింతయును

కంచువంటిది మనసు కలిగినందింతయును
మంచువంటిది, రతి భ్రాంతివంటిది
మించువంటిది రూపు, మెలింతయును ముట్టు
వెనుపంటిది, దనిప్రియమేమి బ్రాంతి

తాఁకవలసిది జన్మ, మఱి వలసిది చింత
పాఁకువంటిది కర్మ బంధమెల్ల
యేఁకటను దిరువేంకటేశుఁదలఁచినక ర్క
సౌఖ్యములున్న గనివలసిదరయ" (1-112)

ఎంతకాలమైనా ఈ హీనమైన భోగాలు అనుభవించాలి వచ్చు సుఖాన్ని ఇవ్వవు. ఎల్లప్పుడూ ఆ తిరువేంకటేశ్వరుని తలచి కలిగే సౌఖ్యాలున్నగని అని అన్నమయ్యభావం.

సాధారణంగా సమాజంలో మనిషి ఓటీకూలి ఉంటుంది. ఇదే ప్రమాణంగా తీసుకొని చేసే కర్మయెంత ఉంటుందో భగవంతుని చేతనూ అంత ఉంటుందట ఉంటుందని

" తనకర్మమెంతచే తనమునంతే
కొనకొన్న పనియుం కోరికంతే
తలంపులో హరినెంత దలఁచె నేఁడేవాని
కలిమియు సుఖమును గలదంతే
తులఁదూఁచేఁ యెంత తూఁకమునంతే
సలిసన్ను పండెంత నిష్పటినంతే" (1-213)

అని బోధించాడు.

" ఎంతవిభవము గలిగెనంతయును నాపదని
చింతించినదిగదా చెడని జీవనము

ఘనముఁగోపంబుఁ దనుఁజంపెటి పగతులని
తెలిసినదియదిగదా తెలివి
తలకొన్న పరనింద తనపాలి మృత్యువని
తొలఁగినది యదిగదా తుదగన్నఫలము

మోహము విషయము లేటన మెడనున్న వురులుగా
యెఱిఁగినది యేడిగదా యెరుక
పసివోనియాసదనుఁ బట్టువోసుఖాతపసి
మెఱిచినదయదిగదా విజ్ఞానమహిమ

యెనలేని తిరువేంకటేశుఁడే దైవమని
వినఁగలిగినదిగదా వివేకి
అనయంబునతన సేవానందపరులయి
మనఁగలిగినదిగదా మనుజులకు మనికి" ॥1-181॥

ఇందు ఏవినిజమైన తెలివి, ఎఱుక, విజ్ఞానమో అన్నమయ్య వివరించి ఎంత సంపద కలిగితే అంత ఆపద వస్తుందని ఆలోచించేదే నిజమైన జీవితం అని తెలియజెప్పాడు. చివరగా 'అనయంబునతని సేవానంతపరులయి మనఁ గలిగినదిగదా మనుజులకు మనికి' అని శ్రీ వేంకటేశుని సేవే ఆనందంగా భావించాలని ప్రజలకు ఉద్బోధించాడు.

ఎదలో ఉన్న పరమాత్ముని వదలి ఎక్కడెక్కడో వెదకడమెందుకు అన్న విషయాన్ని

"వెన్నపట్టుక నేయి వెదకనేల" ॥1-202॥
"మొదలుండఁగొనలకు మోచి నీళ్ళుపోయనేల"
చెంతనిండు చెరువుండ చెలమలేల" ॥1-466॥

అన్న సామెతల సహాయ్యతో ప్రజలకు ఉద్బోధించాడు.

'కడలుడిపి నీరాడఁగాఁ దలఁచు వారలకు
కడలేని మనసునకుఁ గడమయెక్కడిది.
దాహమణఁగిన వెనుక తత్త్వమెఱిఁగెద నన్న
దాహమేలణఁగు తా తత్త్వమే మెఱుఁగు' ॥1-226॥

కడలి అలలకు, మనసులోని కోరికలకు అంతంలేదు. అలలు నిలిచిన తర్వాత స్నానం చేయదలచటం, మనసు నిలకడపొందిన తర్వాత భగవంతుని తత్త్వం తెలుసుకొన దలచడం రెండూ అసాధ్యాలే! అలాంటివారి బ్రతుకు వెగటు. కాబట్టి 'మహినుద్యోగిగావలె మనుజుడైనవాఁడు సహజీవలెనుండేమి సాధింపలేడు' అని అన్నమయ్య ఉద్బోధించాడు. [2-212]

అన్నమయ్య హరిభక్తిలేనివారిని ఉద్దేశించి -

"వొడ్డుపుణ్యములుసేసి వడలేని సంపదలు
ఒడ్డగింపుకొని రాసులగు గురుతు
జన్మలేని హరిపథ దవిలేకుండిననిట్టే
గొడ్డేరే గొడ్డేరే గొడ్డేరే నుండీ" [1-219]

అలాగే

"ఆఁకలిచెడినవాని అన్నము కంచములోన
వోఁకిలింపుపసేలనొలికినట్లు
తేఁకువైన హరిభక్తి తెరువుగాననివాని
వేఁకపు సిరులు కొంపవెళ్ళఁబోలోలోనె" [1-240]

అని హరిభక్తి లేకపోతే వారి బ్రతుకు 'గొడ్డేరు' లా అయిపోతుందని, ఇంట్లో సిరులుండవని కాబట్టి హరిభక్తి కలిగి ఉండమని బోధించాడు.

"హరి పుట్టించిన దేహి హరినే కొలువక
నరులఁగొలుచుట అన్యాయమయ్యా
గరిమనేరు గుడిచి కాలువఁబోగడఁబోతే
యెర వెరవేకాక యితవయ్యీనా

దేవుఁడిచ్చినట్టిబుద్ధి దేవునివైపుఁ బెట్టక
భావమింద్రియాలకియ్య పాపమయ్యా
చేపట్టి యొకరి సొమ్ము చేసించి యొకరివెంట
వావల బరువు లిడుటందమయ్యానా.  (3-67)

హరిచేత పుట్టింపబడిన దేహి హరిని కొలువకుండా ఇతరులను కొలవడం పేరువేత లాభంపొందుతూ కాలువను పోగొట్టినట్లు ఉంటుందని అన్నమయ్య భావన. దేవుడిచ్చిన బుద్ధిని పశువులు ఇంద్రియాలమీద పెట్టడం అతనికి ఆవేదన కలిగించింది. అందుకే 'అది పాపమయ్యా' అని ఎలుగెత్తిచాటాడు.

ప్రజలు సిరులకు ప్రాధాన్యం ఇచ్చి వాటికోసం వెంపర్లాడటం, ధనసంపాదనకు ఎలాంటి పాట్లు పడడానికైనా సిద్ధపడడం అన్నమయ్యకు విసుగు కలిగించింది. అందుకే -

"ఏఁటికిఁ దలఁకెద రిందరును
గాఁటపు సిరులివి కానరో ప్రజలు

ఎండల పొరలక యేచిన చలిలో
నుండక చలిలో నుడుకక
అంటనున్న హరి నాత్మఁదలఁచిన
పండిన పసిఁడే ~~ఉత్తకలు~~ బళుకరో ప్రజలు

అడవుల నలయక ఆకు నలముఁదిని
కడుపులు గాలఁగ గరఁగక
బడిబడి లక్ష్మిపతికి దాసులై
పొడవగు పదవులఁ బొందరో ప్రజలు

వొక్కటి కాళ్ళపుండ్లు రేఁగఁగ
దిక్కుల నంతటఁ దిరుగక
గక్కన తిరువేంకటగిరి పతిఁగని
వొక్క మనసుతో నుండరో ప్రజలు"  (1-101)

హరిని ఆత్మలో తలచుకొండే అదిపంచిన పనిదే. అక్కడివరికి చానుకొండే పోడవగు పదవులు నాటింతట అపేక్షిస్తాయి. ఒక సిరులకోసం వెదుకులాట ఎందుకు తిరువేంకటగిరి పతిగని ఒక్కమనసులో ఉంటే చాలని ప్రజలనుద్దేశించి ఉద్బోధచేశాడు.

ఉన్నది ఒక్కడే హరి. అతనే మోక్షానికికర్త. పూర్వం వారుకూడ అతనిని ఏ విధంగానే కొలిచారు. కాని బహుధా అనేకనుంచి దేవతలు, అనేక లోకాలు, అనేక వ్రతాలు వ్యాప్తిలోకి వస్తున్నాయి. కాని నిజానికి ఈ దేవతలందరికి మూలం అయినవాడు హరే. జ్ఞాని అయినవాడయితే ఈ విషయాన్ని చక్కగా గ్రహిస్తాడని అన్నమయ్య తలంపు. కాని సామాన్యులకు తేలికగా అర్థం కావడానికి, దేవతలందరికి మూలం హరి ఒక్కడే అని చాటి చెప్పడానికి

“ వొకఁడు దప్పికి దాఁపువొక్కఁడు కడపనిందు ~~వొకడే దులాడు నడుగొకటి~~
నొక్కఁడేఁదులాడు నడుగొకటియందే ” (2-186)

అని వివరించాడు.

“ శ్రీపతి యితఁడుండగాఁ జిక్కినవారి నమ్ముట
తపని మోసాలనోఁది తేనె నాకుటనుండే ” (3-169)

అన్నది అన్నమయ్య ప్రజలకిచ్చిన సందేశం.

గతజలసేతుబంధనం వ్యర్థం. అట్లే కాంతాకనకాదుల సాంగత్యానికి వశమై అందువల్లకలిగే దుష్ఫలితాలు అనుభవానికి వచ్చిన తరువాత విచారించడంవల్ల లాభంలేదు. కాబట్టి విజ్ఞానవంతులయినవారు ముందే మేలకువగలిగి భోగ్యవస్తువులతో సంగమాన్ని తొలగించుకోవాలని అన్నమయ్య ఇలా ఉద్బోధచేశాడు.

“ ముందే తొలగివలె - వోసపోక సంగమెల్ల
కందువఁ బోయిన నీళ్ళు - కట్టగట్టవచ్చునా ?

ఆనలము(బొడగంటే - నందనున్న సిదుపలు
పనిలేకున్నానందు( - బడకుండేనా?
పోసి(గి చెలుల(గంటే - పురుషులచూపులెల్లా
ననిశమునందు మే(ద - నంట( బారకుండునా?

గాలపుదెబ్బల(గంటే - కమ్మనటిలో మేలు
జాలనా పటల(జిక్కి - చావకుండనా?
అలరి బంగారుగంటే - నందరి మనసులూను
పోలిమె నాపస (జిక్కి - పుంగుడుగాకుండునా"? (10-66)

విషయధ్యానంవల్ల సంగమం, సగమంవల్ల కామం, కామంవల్ల క్రోధం, క్రోధంవల్ల సమ్మోహం, సమ్మోహంవల్ల స్మృతి విభ్రమం, స్మృతిభ్రంశంవల్ల బుద్ధినాశం సంభవించి చివరకు జీవుడు అధోగతిపాలవుతాడని భగవద్గీత చెప్తోంది.

"ధ్యాయతో విషయాన్ పుంసస్సంగస్తేషూపజాయతే !
సంగాత్సంజాయతేకామః కామాత్క్రోధోఽభిజాయతే"

'క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మృతి విభ్రమః
స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ ప్రణశ్యతి" (భగవద్గీత 2-62, 63)

ఎలాంటి విచారాలు మనసులో పెట్టుకోకుండా అన్నిటికి ఆదేవుడే దిక్కు అని తలచి బ్రతకమని, చివరగా అన్నమయ్య సమాజానికి ఇలా ఉద్బోధించాడు.

"ఉన్న విచారములేలవోహో సంసారులాల
యిన్నిటికిత(డే రక్షయిదే మీకు మనరో

తప్పక బిడ్డలఁగన్న తండ్రిఁ గొలిచి మీరు
యెప్పుడును సంపతి గల్గి యుండేరయా
అప్పున లక్ష్మీనారాయణులఁ దలఁచి మీరు
చొక్కి మీరు దంపతులు సుఖ సుఖమున నుండరో

భవరోగ వైద్యుని పాదములు సేవించి
భువిరోగములఁ బాసి పొదలరో
ఇటు తనిలిపది దిక్కులు తానైనవానిఁ
గవిసి వేగమే దిక్కుగలిగి బ్రదుకరో" ॥1-441॥

అన్నింటికి ఆ పరమాత్ముడే దిక్కు అని భారాన్నంతటినీ దైవంమీద వేసినవానికి ఇక వేరే చింతలేమీ ఉండవని అన్నమాచార్యులవారి నమ్మకం. అందుకే ఆ పరాత్పరుని కొలిచి సుఖంగా ఉండమనీ, రోగాలు బాసి బ్రదకమని ప్రజలను కోరాడు.

ఈ అధ్యాయంలో అన్నమాచార్యులు వ్యక్తిగతంగా, సమాజపరంగా చేసిన ఆత్మనివేదన పరిశీలింపబడింది. తరువాతి అధ్యాయంలో అన్నమాచార్యుల అధ్యాత్మ సంకీర్తనల్లో 'ఆత్మనివేదనా పద్ధతులు' అనే అంశం చర్చింపబడుతుంది.

---

# అన్నమయ్య అధ్యాత్మ సంకీర్తనల్లో —— ఆత్మనివేదనా పద్ధతులు

## 5. అన్నమాచార్యుల ఆధ్యాత్మ సంకీర్తనల్లో ఆత్మనివేదనా పద్ధతులు

ప్రతికవి తనకంటూ ఒక పద్ధతిని ఏర్పరచుకొని రచనకు ఉపక్రమిస్తాడు. ఆవిధంగా రచించినప్పుడే అతని స్వతంత్రత, విజ్ఞాన సంపత్తి, అందులో ప్రతిబింబిస్తాయి. తన నేర్పును, నూతనత్వాన్ని సమ్మిళితంచేసి ఆ పద్ధతిని తీర్చిదిద్దినపుడు ఆ రచన ఇతరుల మనసుకు ఆహ్లాద కారణమవుతుంది.

'ఆత్మ' అనే శబ్దానికి జీవుడు, ప్రకృతి, పరమాత్మ అనే మూడు అర్థాలున్నాయని మనం మూడవ అధ్యాయంలో తెలుసుకొన్నాము. అన్నమయ్య తన రచనలో ఆత్మనివేదనకు అనేక పద్ధతులు అవలంబించాడు. అవి 1. జీవుడా 2. మనసా 3. కర్మమా 4. బంధమా 5. దేహమా 6. కాపురమా 7. వివేకమా ~~8. అంధమా~~ 8. చిత్తమా 9. తగులు 10. పాడి 11. తుమ్మెదా 12. చిలుకా 13. ఆదిమూలమా 14. దైవమా 15. విన్నపం. 16. మానసపూజ 17. మధుర భక్తి 18. పరిహరింప తగిన వానిని అందలమెక్కించడం 19. భగవంతునిపై ఆత్మవిశ్వాసం 20. దృఢత్వం 21. నమ్మి 22. దీనత్వం.

### 1. జీవుడా:-

అన్నమయ్య కొన్ని సమయాలలో ఈ 'ఆత్మ' శబ్దానికి 'జీవుడు' అంటే 'తాను' అను అర్థాన్ని గ్రహించి 'ఆత్మకు నివేదనం' అంటే తనకుతాను చెప్పుకొన్నాడు. తనకుతాను చెప్పుకొంటూనే పరమాత్మను వేడుకొమ్మని జీవుని ఉద్బోధించాడు. ఆత్మనివేదనలో ఇది ఒక పద్ధతి. సాధారణంగా లోకంలో అవకాశవాదులైనవారు ఇతరులు ఆచరించడానికే కొన్ని పద్ధతులను చెప్తారుకాని వాటిని తాము అనుసరించరు. మహాత్ములయినవారు ఇతరులకు చెప్పడానికి ముందు తమకుతామే నీతులు బోధించుకొని వాటిని అనుసరించి ఇతరులకు మార్గ దర్శకులవుతారు.

ఈ విషయాన్నే డా॰ పొన్నా లీలావతమ్మగారు –

'ఎదుటివారికి చెప్పడంకన్నా ముందుగా తనకుతాను చెప్పుకోవడం ఉత్తమపద్ధతి' [1] అని పేర్కొన్నారు.

కీర్తన

'యెఱుఁగుమీ జీవుఁడా యింద్రియాలు నీవుగావు
గుఱియైన మాయలలోనఁ గూడించేవింతే
మఱవకు జీవుఁడా మనసు చుట్టముగాదు
తెఱఁగొప్పు ఆసలనే తిప్పేదింతే

తెలుసుకో జీవుఁడా దేహమును నమ్మరాదు
వలసితేమందు కొవ్వు వన్నెవంటిది
తలఁచుకో జీవుఁడా ధనముదనదిగాదు
పలు అంపటములవేఁ బరపెడిదింతే

నమ్మకుండు జీవుడా సంసారమొక జాడగాదు
చిమ్మటి పొద్దొక జాడ పెనటువింతే
యిమ్ముల శ్రీ వేంకటేశ డితని మూలమేయింత
నెమ్మిఁదానేగతియంటే నిత్యమువునింతే (1-500)

ఇందు ఇంద్రియాలు, మనసు, దేహము, ధనము, సంసారాలను నమ్మరాదని శ్రీ వేంకటేశ్వరుడేగతి అని నమ్మమని తనకు తాను నివేదించుకొన్నాడు.

"ఏలికె తింటరికి యీ దేహభావమే
వేలు అన్నియునువెతిపించరాదా జీవుఁడ

---

1. అన్నమయ్య సంకీర్తనల్లో జానపదగేయ పోకడలు – పుట.57.

వెలిఁబడ్డ యింద్రియాళి వెలయలోనికిఁ బిల్చి
కొలువులు సేయించుకోవరాదా
కలఁచెడి లోలోని కామాది శత్రువుల
తెలక నీకడ్డ పెట్టించరాదా జీవుఁడ [3-217]

తనలోని జీవుని సంబోధించి 'దేహం అనే భూమిలో ఉండే అన్ని అవయవాలకు నీవు ఏలికవు కాబట్టి వెలుపల ఉండి అనేక అనర్థాలకు లోనయ్యే ఆ ఇంద్రియాలను లోపలికి పిలిచి కొలువు చేయించుకోకూడదా లోపలఉండి బాధించే కామం మొదలైన శత్రువులను తలెత్తకుండా చేయకూడదా అని హెచ్చరించాడు. ఇక్కడ అన్నమయ్య అంతరాత్మ పరిశీలన, ఇంద్రియనిగ్రహం అలవరచుకోవలసిందని ప్రతివ్యక్తికి తన మనసుమీద తనకు అధికారం ఉండాలని సూచిస్తున్నాడు.

"కటకటా జీవుఁడా కాలముదొలకరాఁగ
పటపటనే పొద్దు జరపేవుగా

సమతనన్నియును జదివి కడపటను
కుమతివై అందరిఁ గొలిచేవుగా
తమిగొని మేనెంతయును గంగకు బోయి
తమకించి నాతినీరు దాగేవుగా
యెలమిఁ దిరువేంకటేశు గొలువలేక
పొలము రాజులవెంటఁ బోయేవుగా
చిలుకకువలె జెప్పినట్టు గానలేక
పలుమారునే తోఁకాడేవుగా" [1-350]

అని గంగానది చెంతవరకూ వెళ్ళి ఆ నీరు త్రాగడంమాని నాతినీరు త్రాగినట్లు, అన్నివిద్యలూ చదివి చివరికి అందరిని కొలవడానికి సిద్ధపడ్డావు. శ్రీ వేంకటేశ్వరుని కొలవడంమాని పొలాలకోసం రాజులవెంట పోయావు చిలకకు చెప్పినట్లుచెప్పినా ఏం లాభమని తనకు తాను ఆవేదనగా చెప్పుకొన్నాడు.

2. మనసు:-

వైరాగ్యసాధనకు కావలసిన ప్రధానగుణం మనసులో ఉన్న చంచలబుద్ధిని అరికట్టడం. ఇంద్రియాలన్నీ చపలాలే. అందులో మనసు అనే ఇంద్రియం అన్నిటినీ మించింది. ముందు మనసు వశమయితేగాని మిగిలిన ఇంద్రియాలను లొంగదీయడం కుదరదు. ఎంత కళ్ళు మూసుకొని, చేతులు కట్టుకొని కూర్చున్నా మనసు మాత్రం ఏవో విషయాలను తలచుకొంటూ ఏకాగ్రతకు అంతరాయం కలిగిస్తూనే ఉంటుంది. ఇందువల్లే ఆచార్యులయిన వారందరూ మనసును జయించాలని ఉద్బోధచేశారు.

భక్తులైనవారుకూడ అప్పుడప్పుడు ఇలాంటి చపలత్వానికి లొంగి, పట్టుతప్పి, పతన స్థితిలో అల్లాడి, ఎవరికి చెప్పుకోవాలో తెలియక చివరికి ఆ మనసునే అనేక విధాల సంబోధించి, వేడి, వేసారుతూ ఉంటూఉంటూ ఉంటారు. అన్నమయ్యకూడ ఇదేపద్ధతిని అవలంబించాడు. అతను సంసారంలో ఉన్నప్పటికి అతనికి భగవంతునిమీద అనురక్తి ఉంది. కాని సంసారంమీద వ్యామోహం పూర్తిగా పోలేదు. ఒకవైపు వ్యామోహం మరొకవైపు భగవంతునిమీది అనురక్తి కలగడంతో అతడు ఎటువైపు మొగ్గాలో తేల్చుకోలేక, ఊగిసలాడి చిత్తశాంతిని కోల్పోయాడు. చివరికి తన దీనంతటికి కారణమైన తన మనసుకు తానే అనేకవిధాలుగా బోధించుకున్నాడు.

కీర్తన

" పారకు మోహో మనసాసంతము చెడునకు మా మనసా
పారిన మేటి వడగయ్యెదవు చేరువవాఁడే చెప్పె మనసా

చింతింపకు మోసపు వైరివే చిక్కుపడకు పోపో మనసా
కంటువారకము వరుస ద్రోహములు కావడికుండలు వో మనసా
యెంతే మేలు గడే కాలము యెప్పుడు నుండదు వో మనసా
సంతరించుకో వాసిని మనసున సంతోషముగా వో మనసా ।।పార ।।

యెన్నికలే తలపోయకు మాయామరకుండుమీ వో మనసా
కన్న విన్నవారిలో నెపుడు కాకుపడకు మీ వో మనసా
పున్నమ వెసలు పుడమిలో బదుకులు పోయినవేవి వో మనసా
మిన్నే నేలనిమున్నదివములో మీఁదుమాడకు మీవోమనసా ॥పార॥

తన్నుల సంగాతము సేయకు మేకళవళించకుమీ వో మనసా
వన్నెల మాటలు చెవులఁబెట్టక వాసి విడువకుమీవో మనసా
మున్నిటి సరలు బ్రహ్మాదులకైనను ముక్తిసాధనము వో మనసా
వెన్నుని వేంకటగిరి పతిఁదలఁచుము వేసారకుమీ వో మనసా ॥పార॥ ॥1-188॥

ఇందులో తన మనసు విషయ సుఖాలవల్ల కష్టాలు, నష్టాలేతప్ప సుఖం ఉండదని తెలిసికూడ మరల వాటివైపే పరుగులు తీస్తోందని ఆవేదనపడి, అలాంటి మనస్సుకు, 'వేంకటగిరిపతిదలచి' వేసారకుండా ఉండమని అన్నమయ్య బోధించుకొన్నాడు.

3. <u>కర్మమా</u> -

తన కర్మను ఉద్దేశించి 'ఇంకా ఎన్నాళ్ళు బాధలుపెడతావు హరిదాసుడైనవారిని ఆదరించాలికాని ఈ విధంగా నొప్పించడం న్యాయంకాదని -

"ఎన్నిబాధల బెట్టేయే చెదవు నేవింక నెంతకాలమున్నాక గర్మమా
మన్నించు మనుచు నేమఱఁగు చొచ్చితిమి మామాటాలకించవో కర్మమా
పుట్టితేని దురితములపాలు సేయక నన్ను బాలించవైతి వోకర్మమా
తతిగొక వాత్మపతితాపంబులోడుతను తగులేలపెచిలో కర్మమా

అసలసేయుడి తాళ్ళవంటగుట్టుకవిధికి నమగించితిమిగదె కర్మమా
వాసివిడిచితిరయు నీవారమైతిమి మమ్ము మన్నెపెడసేకువో కర్మమా
తిరువేంకటా చలాధిపుని మాయచేత దెసల దిరిగిన యట్టి కర్మమా
హరిదాసులగువారి నాదరించవుగాక అంత నొప్పింతువా కర్మమా" ॥1-284॥

అని నివేదించుకొన్నాడు.

4 • బంధము:-

ఎంతటివారైనా బంధానికి వశులుకాక తప్పదు. జడభరతుడంతటివాడు ఈ బంధం ఉరులలో చిక్కుకొన్నాడు. అందుకే అన్నమయ్య ఐహిక వస్తువులరూపంలో, భార్యాబిడ్డలరూపంలో వెంటతగిలే బంధాన్ని ఉద్దేశించి 'ఇన్నాళ్ళు బంటుగా నన్ను ఏలుకొంటూనే ఉన్నావు ఇకనైనా నన్ను విడిచిపెట్టరాదా అంటూ

" పాయపు మదముల బంధమా నను
చేయని యిక గృపసేయగదో

ధనధాన్యముల్నే తమలంపటమ్నే
పనిగొంటి వినను బంధమా
సతుల్నే సుతుల్నే చలమ్నే కులమ్నే
పతిమ్నేతి పిపోబంధమా

పంత్నేపా డ్నే బలుసంపదల్నే
బంటుగ వేతికిబంధమా
కటిమిదివో వేంకటగిరిన్నే మా
వెంటరాక తెగి విడువగదో" [1-238]

5 • దేహము:-

దినాదికాలయానిక్కి, రోగికారుపిదారే పంచభూతాలకూడిక అయిన తన దేహానికి అన్నమయ్య ఈ విధంగా నివేదించాడు

" తెలియరాదుమాయ దేహమా నమ్మి
పలు వికారాల వెడ్డి పనిత్తాన్ను దేహమా
తొలికించి పాపపుణ్యాల దేహమా
బయపుగల దాక బదుకవో దేహమా" [1-416]

6. కాపురమా:-

'కలలోనే సుఖం, కలుషమే చవి, అయిన కాపురాన్ని' ఉద్దేశించి అన్నమయ్య -

"కరుణించు మిఁకన్నైన కాఁపురమా
కరికరిఁ బెట్టకుమీ కాఁపురమా

గంట వేఁటలో తగులు కాఁపురమా
కంటవత్తివెట్టికాచే కాఁపురమా
గంటు గిందుగాఁ బొరలే కాఁపురమా
కంటిమి శ్రీపతి కపటకాఁపురమా

కావిరి వెళ్ళి వేరాయి కాఁపురమా
కావలసినట్లయ్యె కాఁపురమా
శ్రీ వేంకటేశ్వరుఁడు చేరి నిన్ను నన్ను నొక్క
త్రోవశము సేసెఁగదో కాపురమా [కరు] [2-34]

అని వేడుకొన్నాడు.

7. వివేకమా:-

వివేకం అంటే తెలివి, మంచి, చెడు, మాయ, మోసం మొదలైనవాటిని తెలుసుకొనే జ్ఞానం మనుష్యునికి ఈ వివేకంవల్లనే ఏర్పడుతుంది. ఒక విధమైన సంస్కారాన్ని నేర్పి మానవుని పరిపూర్ణమైన వ్యక్తిత్వంగల వ్యక్తిగా తీర్చిదిద్దేది ఈ వివేకమే. అందుకే అన్నమయ్య మాయలో మోహాంతోను మోహంలోపడి మరచిపోవద్దని తనవివేకాన్ని ఈ విధంగా హెచ్చరించుకొన్నాడు.

"మాయలో మోహమున మరచితె విదేహరి
నేఁటికి వింటే వివేకమా [పల్లవి]

అంతటికి నొడయుఁడు అఖిలజీవులలోన
నంతరాత్మ శ్రీహరియట
యింతటిలో నీకు హిత బంధువులెవరి
వింతవారెవ్వరు నీకు వివేకమా (మాయ) (11-1-46)

## 8. చిత్తమా:-

ఈ ప్రతిమనిషి లోకాన్ని చూస్తాడు. మాట్లాడతాడు. ఎన్నో చేతలు చేస్తాడు. కాని అన్నమయ్య దృష్టిలో అవేవి సార్థకమైనవికావు. చూపుతో శ్రీహరిని చూడాలని, మాటలతో శ్రీహరినామం జపించాలని, చేతలతో శ్రీ వేంకటేశుని సేవచేయాలని అన్నమయ్య తలంపు. అందుకే అన్నమయ్య తన చిత్తాన్ని

"చూపులెన్నైనాఁగలవు సూర్యమండలందాఁకా
చూపులు శ్రీహరి రూపు చూడదొరకదు గాని

మాటలెన్నైనా గలవు మరిగితే లోకమందు
మాటలు శ్రీహరి నామము మరపఁగవలె

చేఁతలెన్నైనాఁగలవు సేసేమంటే భూమి
చేఁతల శ్రీ వేంకటేశ సేవసేయవలెను
వెదకవో చిత్తమా వివేకించి నీవు
అదనఁదడియ్య సేవ అంతకంటే మేలు" (3-415)

అని ప్రబోధించుకొన్నాడు

## 9. తగులు

జీవి పుట్టగానే ఆ జీవికి పాపపుణ్యాలు అంటుకొంటాయి, పెరిగే దేహానికి అన్నం అవసరమవుతుంది. ఈ రెండిటిలో జీవి చిక్కుకోగానే కర్మకూడ వచ్చి తగుల్కొంటుంది. సంసారికాగానే ముందు మమతలు

తరువాత బిడ్డలువచ్చి తగుల్కొంటారు. తరువాత మనసు క్రమక్రమంగా మాయకు అలవాటు పడుతుంది. ఇవాసంతా ఈ తగులుతోనే గడిచిపోతే ఇక విశ్రాంతి ఎక్కడిదని అన్నమయ్య ఈ సంకీర్తనలో పేర్కొన్నాడు.

"ఎక్కడి విరతి మాకు నిహమెల్లాఁదగులు
మక్కళించి మక్కళించి మాయకింతాఁదగులు

పుట్టినప్పుడే పాపపుణ్యములు దగులు
అట్టె యాదేహమున కన్నమూఁదగులు
గట్టిగా నీ రెండూ నైతే కర్మమూఁదగులు
యెట్టనుమఁ బోరాదు మాయకింతాఁదగులు (ఎక్క)

మనికి సంసారియైతే మమతలు దగులు
పెనగఁగఁ బెనగఁగా బిడ్డలాఁదగులు
అనుష్టి యాలంపటాన కాసలెల్లాఁదగులు
మనసొకటొకటై మాయ కింతాఁదగులు (ఎక్క) (3-366)

10. పాడు:- (పాడుట)

"పావనము గావో చిత్త బ్రదుకవో తిన్నఁగా
వేవేలకితని చింత వేమారుమఁజాడి

హరినామములే పాడి అతని పట్టపురాణి
ఇరవై మించిన యట్టి యిందిరఁబాడి
పరిసిరువంకలాను శంఖచక్రములఁబాడి
వరదకటి హస్తాలు వరుసతోఁబాడి (పావ)

ఆదిపురుషుని యాడి అట్టి భూమిపతిఁబాడి
పాదములఁబాడి నాభి పద్మముఁబాడి
మోదపు బయ్యొండాలు మోపువుదరముఁబాడి
అట్టె అదరాన గంబుకంఠమంతెతోఁ బాడి (పావ)

శ్రీ వేంకటేశు(బాడి శిరసు తులసి(బాడి
శ్రీవత్సము తోడురము( జెల(గి పాడి
లావుల మకర కుండలాల కర్ణములు పాడి
అవధరించి యితని సర్వాంగములు( బాడి (పాప) (2-359)

ఇందు 'పాడి' అనేపదం పదేపదే చెప్పబడింది. శ్రీ బి.వి. సీతాపతిరావుగారు "దేవతాస్తోత్రం కేశాది పాదాంతంగా చేయడం సాంప్రదాయం. ఈ సాంప్రదాయం మనకు 'శ్రీ లలితా సహస్రనామస్తోత్రంలో' కనిపిస్తుందని'[2] తెలియజేశారు. అన్నమయ్య ఈ పద్ధతినే తన సంకీర్తనలో అనుసరించాడు. ఈ కీర్తన మంగళహారతి ఇచ్చే పద్ధతిని తెలియజేస్తోంది. ముందు పైనుంచి ప్రారంభించి కిందివరకూ వచ్చి మధ్యలో ఆగి మరలా పైకి హారతి త్రిప్పుతాము. ఇందు సర్వాంగాలను ఈ రీతిగా స్మరించి పాడమని అన్నమయ్య తనలోని జీవునికి తన నాలుకకు బోధించుకొన్నాడు.

11. తుమ్మెదా:-

డా. సర్వోత్తమరావుగారు

"తుమ్మెదకు షట్పదమని పేరు. ఈ పేరు ఎలావచ్చిందంటే - తుమ్మెదకు ఆరు కాళ్ళుండడంవల్ల. మనిషి మనసులోకూడ కామక్రోధాది అరిషడ్వర్గాలుంటాయి. తుమ్మెదలు ఏవిధంగా రకరకాలయిన పువ్వులమీద, మాలినాలమీద వాలుతూ ఉంటాయో అదేవిధంగా జీవుడు లోకంలోని షెషె అత ఆకర్షణలకు లోబడి చెడుగుణాలు అలవరచుకొని పతితుడవుతూ ఉంటాడు. ఈ సామ్యంవల్లే తత్త్వకవులు మనసును తుమ్మెదతో పోలుస్తారు"[3] అని ఆయన తెలియజేశారు.

అన్నమయ్య తాను వ్రాసిన తుమ్మెద పదంలో మనసునేకాక శ్రీ వేంకటేశ్వరునికూడ తుమ్మెదా అనే సంబోధించాడు. ఈ విధంగా సంబోధించి జీవాత్మ, పరమాత్మలకు ఐక్యం చెప్పాడు.

---

2. అన్నమాచార్యుల అమృతవర్షిణి - పుట. 157.
3. వ్యక్తిగతంగా అడిగినప్పుడు తెలిపిన విషయం.

"తొల్లింటివలెగావు తుమ్మెదా ఇంక
వొల్లవుగా మమ్మునో తుమ్మెదా ॥పల్లవి॥

తొరంపు రచనల తుమ్మెదా కడు
దూరేవు గొందులే తుమ్మెదా
దూరినా నెరగవు తుమ్మెదా మమ్ము
వోరగా చూడకు వో తుమ్మెదా

తొలిప్రాయపు మిండ తుమ్మెదా కడు
తొలిచేవు చేగ లే తుమ్మెదా
తొలకరి మెరుగువే తుమ్మెదా ఇంక
ఉలికేవు మముగని వో తుమ్మెదా

దొరవు వేంకటగిరి తుమ్మెదా మా
కురుమేల చెనకేవు తుమ్మెదా
దొరకె నీ వేదనవులు తుమ్మెదా ఇంక
ఒరులెరింగిరిగదవో తుమ్మెదా" ॥౧-౩॥

ఇందు అన్నమయ్య 'పల్లవి'లో తుమ్మెదా నేము మునుపటిలా లేము ఇంకనైనా మమ్ముల్ని కాపాడవా అని శ్రీ వేంకటేశుని పరంగా తుమ్మెదని సంబోధించి ప్రార్థించాడు.

'తొరంపురచనల' అనే తరువాతి చరణంలో తన మనస్సుని ఉద్దేశించి తుమ్మెదా అని సంబోధించి చెప్పుకొన్నాడు.

తొలి తొలకరి మెరుగున్నైన ఓ తుమ్మెదా మమ్ముల్ని చూచి ఉలికేవు. వేంకటగిరికి దొరవైన ఓ తుమ్మెదా మా కురుమేల చెనకేవు అని భగవంతుని ఉద్దేశించి 'తొలిప్రాయపుమిండ తుమ్మెదా' అని తనను తాను సంబోధించుకొని 'దొరకె వేదనవులు తుమ్మెదా ఇంక ఒరులెరింగిరిగదా'

అంటూ తనకుతాను హెచ్చరించుకొని మా భక్తిరక్తి అన్నీ బట్టబయలయినాయి ఇక నిన్ను చేపట్టకపోతే మాతేంకాను అని శ్రీ వేంకటేశునికి మొర పెట్టుకొన్నాడు.

ఒకవై

ఒకవైపు తన మనసుకు ఒకవైపు భగవంతునికి ఒకే కీర్తనలో నివేదించడం ఒక నూతన పద్ధతి. ఈ పద్ధతిని అన్నమయ్య తన ఆత్మనివేదనలో సాధించాడు.

~~12. చిలుకా:-~~

12. చిలుకా:-

తుమ్మెద పదంలోలాగే చిలుకపదంలోకూడ అన్నమయ్య జీవాత్మ, పరమాత్మలను ఇద్దరినీ 'చిలుకా' అనే సంబోధించి నివేదన చేశాడు. అన్నమయ్య ఆత్మ పంజరంలో కర్మపు సంకెళ్ళచే బంధింపబడి కాలంచేత వేదద్రైతి రాత్రి, పగలు, అనే భేదం లేకుండా చదువులు నేర్చుకొంటూ దేహం చాటున దాగి, పంచభూతాలకు, అరిషడ్వర్గాలకు బెదరిపోతూ ఆహారవాంఛను వదలక మమతలతోరణాలలో చిక్కుకొన్న తన జీవాత్మను ఉద్దేశించి

"జీవాత్మునై యుండు చిలుకా నీ
పోవలికి పరమాత్ముఁడై యుండు చిలుకా

అనుమ పంజరములోన నయమున నుండి నా
చేతనే పెరిగిన చిలుకా
జాతిగా గరుపు సంకెళ్ళఁబడి కాలఁ
చేతఁ జేద్ది తివే చిలుకా ॥జీవా॥

ఖ్యాతిగాఁ జదువులు పగలు రేలును నా
చేత నేర్చినట్టి చిలుకా
రీతిగా దేహంపు రెక్కల చాటున నుండి
పోటు కోరుచ లేని చిలుకా ॥జీవా॥

బెదరి అయిదుగురికిని భీతిఁ బొందుడుఁగడు
బెదరఁగఁ జూతువే చిలుకా
అదయులయ్యిన శత్రులారుగురికిఁగాక
అడిచి పడుదువే నీవు చిలుకా

వదలకిటు యాపోర వాంఛనటు పదిపేలు
వదరులు వదరేటి చిలుకా
తుదలేని మమతలు తోరమ్ము సేసినా
తోఁ గూడి మెలగిన చిలుకా [[జీవా]]

అని

నీవన నెవ్వరు నేనన నెవ్వరు
నీవే నేన్నెయుండుఁ జిలుకా
శ్రీ వేంకటాద్రిపై చిత్తములోనుండి
సేవించుకొని గట్టి చిలుకా

దైవమానుషములు తలతపించి యెపుడునా
తలఁపున ఁజాయని చిలుకా
యేవియును నిజముగా చివియేఁటికనినాకు
నెఱిగించినటువంటి చిలుకా [[జీవా]] [[1-౭౦]]

అని పరమాత్మను ఉద్దేశించి నీవు నేను వేరుకాదు, వేంకటగిరిమీద, నా చిత్తంలోను ఉండేది నీవే. దైవత్వాన్ని, మానుష భావాన్ని తలపింపచేస్తూ ఎప్పుడూ నువ్వు నా ఆలోచనలోనే ఉంటావు. ఈ లోకంలో ఉన్న అశాశ్వతాలన్న మనోహరంతల్నాన్ని కలిగించేవికావని నీవాలుకావని నేను నీవల్ల తెలుసుకొన్నాను. అని చెప్పుకొన్నాడు. ఈ విధంగా జీవాత్మ, పరమాత్మలు రెండింటికి ఐక్యం సాధించాడు.

13. ఆదిమూలమా:-

అన్నమయ్య తన వేంకటేశ్వరుని "ఆదిమూలమా" అని సంబోధించి తాను అనేకలంపటాలలో చిక్కి నానాపాట్లుపడి అలసిపోయానని, సంసారభ్రాంతి ఆవరించిందని, ఆశల ప్రవాహంలో ఎక్కడికో కొట్టుకొనిపోతున్నానని, దుష్కృతికాలంటే భయంగా ఉందని నివేదించాడు.

'విభుఁడ వింతటికి వెరవుతో నను గావు
అభయహస్తముతోడ ఆదిమూలమా'

రంటదెప్పటింద్రియాలరవ్వతి గావవే
అంటిన శ్రీ వేంకటాద్రి ఆదిమూలమా
గెంటక ముమ్మాటికిని నీకేశర
ణంటిఁ గావవే వో ఆదిమూలమా ‖విభు‖ ‖2-66‖

అని వేడుకొన్నాడు.

14. దైవమా:-

అన్నమయ్య తన దైవాన్ని ఉద్దేశించి భారమంతా అతనిమీదే వేసి తాను కేవలం రాతిబొమ్మనని, తిప్పగానే తిరిగే కీలుబొమ్మనని, ఆడిస్తే ఆడే తోలుబొమ్మనని చెప్పుకొంటూ

" ఏమీ నెఱఁగని నాకేడపుణ్యము
తామసుండ ( బొమ్మముందరనున్న దైవమా దైవమా ‖పల్లవి‖

పాతకపు చేతులనే పట్టి నన్నుఁ బాపేందు
ఘాతకుఁడ నాకు నెక్కడిపుణ్యము
చేతనము ( బోదేపేయు చిత్తము నీదికాన
రాతిబొమ్మ ( బొమ్మ భారము నీది దైవమా ‖ఏమీ‖

పూసిన యెంగిలివోర నొసఁగు నిన్నుఁ బొగడు
హేయ జంతువునకు నాకేఁటిపుణ్యము
తేనెపూసి నోటఁ దిప్పఁగానే తిరిగేటి
మాని బొమ్మఁ బుమ్మి నామతిలోని దైవమా ॥ఏమి॥

జాలిఁబడి సంసార జలధిలో మునిఁగేటి
కూళఁడ నాకేటి తేఁకువ పుణ్యము
పాలువోసి పెంచిన నాపాలి వేంకటేశనే
తోలుబొమ్మఁ బుమ్మి కాతువుగాని దైవమా ॥ఏమి॥ ॥1-286॥

ఎన్నో పాపాలుచేసిన చేతులతో పూజించి, ఎంగిలి నోటితో నిన్ను పొగిడి, ఎప్పుడూ సంసార సాగరంలో ఈదులాడే నాకు పుణ్యం ఎలావస్తుంది స్వామీ అని భగవంతునికి మొరపెట్టుకొంటూ పశ్చాత్తాప పడుతున్నాడు.

15. విన్నపం:-

ఎదుటివారికి విన్నవించేది విన్నపం.

అన్నమాచార్యుని రెండవకుమారుడైన పెద తిరుమలాచార్యులు "తిరువేంగళనాథునిమీదను అంకితముగాను తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపముచేసిన అధ్యాత్మ సంకీర్తనలు"[4] అని పేర్కొన్నాడు.

దీన్నిబట్టి అన్ని సంకీర్తనలు విన్నపంచేసినవే అని తెలుస్తోంది. కాని అన్నమయ్య కొన్నిటిని ప్రత్యేకించి 'విన్నపాలు' అని పేర్కొన్నాడు. ఇది ఒక ప్రత్యేకమైన ఆత్మనివేదనా పద్ధతి.

" విచారించు వారి నా విన్నపమవధరించు
విచారమే నాదిగాని పనులెల్లా నీవే ॥పల్లవి॥

---

4. అధ్యాత్మ సంకీర్తనలు - సంపుటం-2 - పుట1.

తనువు నాదెందుఁ గాని తనువులోనింద్రియములు
అనిశము నా చెప్పినట్టు సేయవు
మనసు నాదెందు గాని మర్మము నాయిచ్చరాదు
పనివడిదూరునాది పరులదే భోగము ||పిహా||

కర్మము నాదెందు గాని కర్మములో ఫలమెల్ల
అర్మిలి నాజన్మముల అధీనమె
ధర్మపు శ్రీ వేంకటేశదయానిధివి నీవు
నిర్మితము నీదింతే నేరుపు నీమాయది ||2-1||

ఇందులో అన్నమయ్య శ్రీ వేంకటేశ్వరునికి 'ఈ శరీరంనాదే అయినా ఇందలి అవయవాలు అసలు నామాట వినవు. మనసునాదే అయినా నాకు తెలియకుండానే ఎన్నో విషయాలు ఇందులో దాగి ఉంటాయి. అలా దాచాలని కోరిక నాకెన్నడూ లేదు. కాని ఇవి నాకు తెలియకుండానే ఇదంతా జరుగుతోంది. చేతలన్నీ నావే, కాని ఆచేతల ఫలం నా తరువాతి జన్మల అధీనం. నన్ను నిర్మించేది నీవే అయినా ఈ నేర్పంతా నీమాయది. కాబట్టి నన్నుగూర్చి ఆలోచించు నేను విన్నవించేది శ్రద్ధగా విను' అని నివేదించాడు.

"ఎన్నడు విజ్ఞాన మిక నాకు
విన్నపమిదె శ్రీ వేంకటనాథా ||పల్లవి||

పాసినపాయవు బంధములు
ఆశ స్పృహయున్నాళ్ళు
కోసిన తొలగవు కోరికలు
గాసిలి చిత్తము కలిగినన్నాళ్ళు"[5] ||ఎన్న||.

అని ఆశ, స్పృహ, చపలచిత్తం కలిగి ఉన్నంతవరకు ఈ బంధాలు, కోరికలు తొలగవు కాబట్టి ఎప్పటికి నాకు విజ్ఞానాన్ని కలుగజేస్తావని అన్నమయ్య శ్రీ వేంకటనాథునికి విన్నవించు కొంటున్నాడు.

---

* 5. అన్నమాచార్య ప్రాజెక్టు విడుదలచేసిన తత్వనిధి సారం కాసెట్

ఇలాంటివే మరికొన్ని విన్నపాలు

“ నిరుహేతుక దయానిధివి నీవు
కరుణించునీకు నొక్కటి విన్నపము (పల్లవి)

దేవా నీ మహిమ తెలియనెవ్వరివశ
యీవల నీవే గతెను చింతేకాక
భావించలేరు నిన్ను బ్రహ్మాదులు సహితము
నీవెడ నేనెడ నేనొక జంతువను (నిరు)

చిత్తాపహారి నా దిక్కువేకొని యవలోకించవే
యిత్తల సంసార వార్ధి యీఁదుచున్నాఁడ
హత్తిచూచే వారేకాని అడ్డగించేవారు లేరు
పొత్తుల వాధర్మము పుణ్యము నీచేతిది (నిరు)

అవధారు శ్రీ వేంకటాధీశ నా జన్మము
కవిసి యింద్రియముల గట్టు వడ్డాఁడ
జవళి నీపాదములే శరణము చొచ్చినాఁడ
తవిలి నీతి నే చిత్తమింతే తరవాత నీఁకను (నిరు) (2-106)

“ నమో నారాయణ నా విన్నపమిదివో సమానుఁడఁగాను నీకు సర్వేశ రక్షించవే ” (3-199)

## 16. మానసపూజ :-

పూలతో పూజించి, స్తోత్రాలతో చేసేది బాహ్యమైన చేతలతో కూడిన పూజ. ఈ పూజ అందరూ చేస్తారు. కాని మనసుతో చేసేది మనః మానసపూజ. ఇది మర్మం ఎరిగిన మహాత్ములు, యోగులు మాత్రమే చేయగలుగుతారు.

శంకరులు 'శివమానసిక పూజా స్తోత్రం'లోని

'ఆత్మా త్వం గిరిజామతిః పరిచరాః ప్రాణాః శరీరం గృహం
పూజాతే విషయోపభోగరచనా నిద్రాసమాధి స్థితిః
సంచారః పదయోః ప్రదక్షిణ విధిః స్తోత్రాణి సర్వాగిరో
యద్యత్కర్మకరోమి తత్తదఖిలం శంభో తవారాధనం'

అను శ్లోకంలో నా ఆత్మ నీవు, నా మతి పార్వతి, నా పంచప్రాణాలు పరిచారకులు, నా శరీరం గృహం. నాకే యే విషయాలలో ఆసక్తి కలదో అవన్నీ నీకు పలుపూజలు. సమాధి స్థితిని చేరినది నేను నిద్రించినపుడు. నా పాదాలు భూమిని సంచరించినదంతా నీకు ప్రదక్షిణమైతే నా పలికిన పలుకులన్నీ నీ స్తోత్రములే. నేనెపుడు యెక్కడ ఏయే కర్మలొనరిస్తే అవన్నీ నీకు నే చేసే ఆరాధనలే. అని తెలిపారు. ఇలాంటి భావాన్నే అన్నమయ్య తన సంకీర్తనలో వ్యక్తం చేశాడు.

"నిత్యపూజలివివో నేరిచిననోహో
ప్రత్యక్షమైనట్టి పరమాత్మునికి

తనువేగుడియట తలయే శిఖరమట
పెనుహృదయమే హరి పీఠమట
కను గొన చూపులే ఘనదీపములట
తనలోపలి యంతర్యామికిని ॥ నిత్య॥

పలుకే మంత్రమట పాదైన నాలికే
కలకలమనుపెడి ఘంటయట
నలువైన రుచులే నైవేద్యములట
తలఁపులోపల నున్న దైవమునకు ॥నిత్య॥

గమనచేష్టలే యంగరంగ గతియట
తమిగల జీవుఁడే దాసుఁడట
అమరిన పూర్ణులే య్యాపట్టములట
క్రమముతో శ్రీ వేంకటరాయనికిని (నిత్య) (2-82)

ఇందులో అన్నమయ్య తనకు సాక్షాత్కరిస్తున్న వేంకటేశ్వరునికి తను చేసే నిత్యపూజలను పేర్కొన్నాడు. నాదేహమే శ్రీవారి ఆలయం, నా శిరస్సు గుడి శిఖరం. నా హృదయమే శ్రీహరికి పీఠం. నా చూపులే ఆయనకు దీపాలు. 'నా పలుకే మంత్రం'[6] నా నాల్క కలకలరవాలుచేసే పిడి ఘంట. నా తలపులో ఉన్న స్వామికి నలుమైన రుచులే నైవేద్యాలు. నా నడకలే ప్రదక్షిణాలు. నాలోని పంచ ప్రాణాత్మకమైన జీవుడే ఆ హరికి దాసుడు. నా ఉచ్ఛ్వాస నిశ్వాస క్రియలన్నీ ఆ పరమాత్మునికి వింజామరలు అని తన జీవన జీవక్రియా సర్వస్వం శ్రీ వేంకటేశ్వరునకు నిత్యమానసిక పూజగా సమర్పించి

'ఇంతకంటే నేమిసేసేదే మా మానసపూజ' అని పేర్కొన్నాడు. (2-272)

## 17. మధురభక్తి:-

వైష్ణవ సాంప్రదాయంలో ఆళ్వారు, స్వామిని భర్తగా భావించి తమను స్త్రీగా (భార్యగా) భావించుకొని ఆత్మ సమర్పణ చేస్తారు. కొన్ని సమయాల్లో స్వామిని భార్యగా భావించి తమను భర్తగా భావించుకోవడంకూడ కనిపిస్తుంది. అన్నమయ్య తన ఆత్మనివేదనలో ఈ పద్ధతిని కూడ అనుసరించాడు.

"కామించితి నాత్మ నిన్ను గలసి భోగించుటకు (2-215)
"భోగము నేను నీకు భోగివి నీవు" (2-274)

అని మధురభక్తిభావంతో తనను స్త్రీగా భావించుకొని ఆత్మనివేదన చేశాడు.

6. 'అన్ని మంత్రములు నిందే - ఆవహించెను.
వెన్నతో నాకుగలిగె వేంకటేశుమంత్రము' అని అన్నమాచార్యులే వేరొక కీర్తనలో
పేర్కొన్నాడు. చూ. అమృతవర్షిణి. ఇ.వి. సీతాపతిరావు - పుట. 148

"తల్లియై పోషించు తండ్రియై రక్షించు
వల్లపు బంధువుఁడై వొడలరము
యెల్లవె దాతై ఇచ్చు మెలుఁతయై యాదరించు
యెల్ల పెద్ద బంధువుఁడు యీతఁడే పో విష్ణుఁడు" [2-417]

అను సంకీర్తనలో 'మెలుఁతయై యాదరించు' అని విష్ణుని భార్యగా భావించాడు.

18. పరిహరింప తగిన వానిని అందలమెక్కించడం:-

ధనవాంఛ, భయ దుఃఖాలు, పాపాలు, భవరోగాలు మొదలైనవి మనిషి విడిచిపెట్టవలసినవి. భగవంతునిపైగల ఏకాగ్రతను ఇవి చెదరగొడతాయి. మనిషిలో ఉన్న ప్రశాంతతను అపహరిస్తాయి. అయినప్పటికి అన్నమయ్య వీటిని అందలమెక్కించి ఇవే నాకు ప్రథమ గురువులని పేర్కొన్నాడు. ఇది ఒకరకమైన ఆత్మనివేదనా పద్ధతి. అవి తనకు ప్రథమ గురువులు ఎలా అయింది ఈ విధంగా వివరించాడు.

"అవియు నాకుఁ బ్రథమాచార్యులు
తలిపెలయా నెపము మిముఁదలఁపించుఁగాన [పల్లవి]

ధనవాంఛ మతిలోన దగిలినప్పటి వేళ
దనుజారి మీమీఁద దలఁపు గలుగు
పెనగి భయ దుఃఖములఁ బొరలినప్పటివేళ
పనివూని మీమీఁద భక్తి గలుగు [అవి]

వెలఁగి పాపములు మించిన వేళ హరిమీ
నలువు నామోచ్చారణంబు గలుగు
బలిమి భవరోగముల బడలినప్పటి వేళ
పలుమారు మీ సంప్రార్థనలు గలుగు [అవి] [2-416]

ఇటువంటి భావం కలదే వతొ మరొక కీర్తన ఇందులో పేర్కొన్నవ అసురులను, అధర్మాన్ని అందలమెక్కించాడు.

" ఊరకున్నతే నిన్నుఁగాన నొకక కారణానఁగాని
పూరి జీవులము, నీవు పురుషోత్తముఁడవు ॥పల్లవి॥

అసురలు భువిఁబుట్టుటది యుపకారమే
అసురలు బాధింతు రమరులను
వొసఁగ వారికిఁ గాను వూనుకవచ్చి నీవు
వసుధ జనించితేను వడి నిన్నుఁగందుము ॥ఊర॥

అడరి ధర్మము చెడి యధర్మమైనా మేలు
వెడఁగు మునులు విన్నవింతురు నీకు
తడవి ధర్మము నిల్పు ధరణిఁ బుట్టుదు నీవు
బడి నిన్ను సేవించి బ్రదుకుదుమపుడే ॥ఊర॥

పూర్వం త్రేతాయుగం, ద్వాపరయుగాల్లో రాక్షసులు అధికమైనప్పుడు, అధర్మం ప్రబలినప్పుడు దేవతలు మునులు మొదలైనవారు వైకుంఠానికేగి స్వామికి మొరపెట్టుకోగా అతడు అవతారాలెత్తి, మానవ రూపంలో భూమిమీద అవతరించిన విషయం అన్నమయ్య రామాయణ భాగవతాలనుండి గ్రహించాడు. అందుకే ఇప్పుడుకూడ అలాంటి పరిస్థితులు అంటే రాక్షసులు ఎక్కువవడం, అధర్మం అంతటా వ్యాపించడం జరిగితే దేవతలు, మునులు మొరపెట్టుకొంటారు కనుక స్వయంగా భగవానుడే గీతలో ధర్మసంస్థాపనకోసం యుగయుగాల్లోను జన్మిస్తానని చెప్పడంవల్ల ఇప్పుడుకూడ భగవంతుడు మానవరూపంతో భూమిమీద జన్మిస్తే తామంతా సేవించి తరిస్తాము అనే ఆశాభావాన్ని అన్నమయ్య ఈ కీర్తనలో వ్యక్తం చేశాడు.

19. ఆత్మవిశ్వాసం:-

ఇక్కడ 'ఆత్మ' అనేది పరమాత్మ అనే అర్థంలో ఉపయోగించబడింది.

అన్నమయ్యకు భగవంతునిపైనున్న విశ్వాసం పాటిలేనిది. అందుకే తన మదిలో ఉన్న సంశయాలను, వ్యధలను అన్నిటిని విడిచిపెట్టి నిన్నే నమ్మి విశ్వాసం నీపై నిలుపుకొన్నానని ఈ కీర్తనలో స్వామికి నివేదించాడు.

“శ్రీ

"నిన్ను నమ్మి విశ్వాసము నీవే నిలుపుకొని
వున్నవాఁడ నిఁక వేరే ఉపాయమేమిటికి ॥పల్లవి॥

గతియై రక్షింతువో కాక రక్షింపవో యని
మతిలోని సంశయము మఱి విడిచి
యితరులచే ముందర నిఁక నెట్లౌదునో యని
వెతతోడఁ దలఁచేటి వెఱపెల్లా విడిచి ॥నిన్ను॥

తిరమైన నీమహిమ తెలిసే వాఁడననే
గరువము తోడి వుద్యోగము విడిచి
వెరవున నీరూపు వెదకి కాన లేననే
గరిమ నలపు నాస్తికత్వమును విడిచి ॥నిన్ను॥

ధ్రువమైన నాచేఁతకు తోడు దెచ్చుకొనేననే
ఆవల నన్యుల మీఁది యాసవిడిచి
వివరించల మేల్మంగ విభుఁడ శ్రీ వేంకటేశ
తవిలితి నా పుణ్యమంతయు నీకు విడిచి ॥నన్ను॥ ॥2-202॥

ఇతరులవల్ల ఏమి జరుగుతుందో అనే భయాన్ని నీవు రక్షిస్తావో లేదో అనే సత సంశయాన్ని, నీమహిమ తెలుసుననే గర్వంలో కనీసం నే చేయవలసిన ప్రయత్నాన్ని, నీరూపు వెదకి చూడలేననే నాస్తిక భావాన్ని, నేను చేసే పనికి ఇతరులను తోడు తెచ్చుకోవాలనే ఆశను అన్నింటిని విడిచిపెట్టి పూర్తిగా అభారమంతా నీపై మోపుతున్నానని అన్నమయ్య ఈ కీర్తనలో తనదేవునికి నివేదించాడు. దీన్నిబట్టి అతని ఆత్మ విశ్వాసం యెంతటిదో వ్యక్తమవుతోంది.

20. "ఎట్టయినా జేసుకో ఇఁక నీత నీచిత్తము నన్ను
పట్టిచ్చె మాగురుఁడు నీపాదాలు విడువను" ॥3-95॥

అని దృఢంగా

21. " నాలో నున్నాడవు నన్నుఁ గావ (క్రు) వేకుఁ బోదు
యీలీల (బట్టు చెరవిడిచిన వానివలె " [3-338]

అని చనువుతో

22. " సొమ్ముగలవాఁడు తన సొమ్ము చెడనిచ్చునా
కమ్మి నీసొమ్మును నేను కాపాడవే హరి " [3-437]

అని దీనంగా

ఆ భగవంతునికి తన ఆత్మనివేదన చేసుకొన్నాడు.

ఈ అధ్యాయంలో అనేక పద్యాలలో ఆ న్నమయ్య ఆత్మనివేదన చేశాడు. భగవత భగవంతుని అనేక విధాలుగా సంబోధించి చెప్పినా, తనకు తాను ఎన్నో విధాలుగా చెప్పుకొన్నా అతనికి తనివి తీరదు. అతడు సర్వాత్మనా ఆ భగవంతునికి అర్పితమైన భక్తుడు. 'భోగము నేను భోగివి నీవు' అని తనను తాను ఆస్వామికి నైవేద్యం పెట్టుకొన్నవాడు.

---

# సింహావలోకనం

## సింహావలోకనం

శ్రీనాథుని శృంగార నైషధంలో రాజహంస తన మాటలను వినడానికి అమృతభోజనులైన అమరులేయోగ్యులని

" మధురాక్షరములైన మా మాటలు వినంగ
నమృతాంధసులె యోగ్యులనుపమాంగి" !

అని సగర్వంగా చెప్పుకొంటే తాళ్ళపాకవారి పరమహంస తన సంకీర్తనామృత నివేదనకు తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరునే పాత్రుడిగా వరించాడు.

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారన్నట్లు,

" అన్నమయ్య సర్వాత్మనా వేంకటేశ్వరునకు అర్పణం చేసుకొన్నవాడు. శ్రీ వేంకటేశ్వరునేకు/ పరతత్త్వమనే నిశ్చంచలమైన గట్టి నమ్మిక ఎవరిపుణ్యానవో ఇతనికి లభించింది. ఆమూర్తినే అధిభౌతికమైన, ఆధ్యాత్మికమైన సర్వప్రపంచంలోను అంతర్యామిగా, బహిర్యామిగా భావించి, పూజించి, ప్రేమించి/ముచ్చి/కలహించి, పాథేయపడి ప్రార్థించి, పొగడి, తెగడి, అనుభవించి, ఏకీభవించి జీవితంలోని అంతరంగ బహిరంగ పరమాణువులన్నిట అతని బ్రతుకే బ్రతికినవాడు. ఆ అనుభవాలన్నీ మానసికంగా, కాయికంగా, మాత్రమేకాక వాచికంగా కూడ అనుభవించినవాడు. ఆవాచికానుభవాలే ఆయన పదకవితలు." [1]

అన్నమయ్య తన సంకీర్తనలను శృంగార, ఆధ్యాత్మిక అని రెండు విధాలుగా విభజించాడు. ఇందులో ఆధ్యాత్మిక సంకీర్తనలను మాత్రమే నా పరిశోధనలకు స్వీకరించి ఆ సంకీర్తనల్లో అన్నమయ్య చేసిన ఆత్మనివేదనను 'ఆవేదన', ఆవేదనానివేదన', అనే అర్థాల్లో పరిశీలించడం జరిగింది.

---

1. సంగ్రహ ఆంధ్ర విజ్ఞానకోశము." మొదటి సంపుటము.

ఈ ఆత్మనివేదన పరిశీలించడానికిముందు శృంగారశృంగారపద్యకన్నా పదకవుల్లో ఆత్మనివేదన ఎక్కువగా ఉండడానికి ఏవిధంగా అవకాశా లు ఉన్నాయనేది మొదటి అధ్యాయంలో వివరించడం జరిగింది.

అన్నమయ్య బాల్యానికి సంబంధించిన నూతన విషయాలు లభించడంతో అన్నమాచార్య అన్నమయ్య జీవితచరిత్రను రెండవ అధ్యాయంగా సంక్షిప్తంగా వివరించడం జరిగింది.

ఇక మూడవ అధ్యాయం ఆత్మనివేదన నిర్వచనం, అభిప్రాయాల వివరణ. నాలుగు, ఐదు అధ్యాయాల్లో అన్నమయ్య వ్యక్తిగతంగా, సమాజంపట్ల పడిన ఆవేదన, ఆవేదనను నివేదించడం, అందుకు ఉపయోగించిన పద్ధతులు వివరించబడ్డాయి.

నాలుగు, ఐదు అధ్యాయాలలోఉన్న ఆత్మనివేదనా సారాన్ని పరిశీలించినప్పుడు అన్నమయ్య దృష్టిని అతని ~~అభిప్రాయాను~~ అభిప్రాయాలను, ఈ విధంగా సమీక్షించవచ్చు.

అన్నమయ్య రచనలో సత్యాసత్య వివేకదర్శ ఎంతో కనిపిస్తుంది. అతడు ఒక సమయంలో తటస్థుడుగా నిలిచి ప్రపంచాన్ని విమర్శిస్తాడు. వేరొకసారి జీవుని అజ్ఞతకు చింతిస్తాడు. ఇంకొక పర్యాయం గొంతెత్తి పామరులకు భక్తిమార్గం ఉపదేశిస్తాడు. మరొకప్పుడు ప్రాయమాలిన తన మనోబుద్ధులను పరామర్శించి తనకుతానే ఉపదేశించుకొంటాడు. ఎంతచెప్పినా వినని తన మనస్సును చూచి ఇదికూడ దైవికమే అని నిశ్చయించుకొంటాడు.

కుల, జాతి, మత, భేదాలను గూర్చి అన్నమయ్య వెలిబుచ్చిన అభిప్రాయాలు ఏనాటికీ మరువలేనివి. భూమిమీద జాతికి విలువ ఇచ్చినప్పటికి శ్రీహరి దృష్టిలో మానవులంతా సమానమే అంటూ ధర్మమూలమైన పరతత్త్వ జ్ఞానం కలిగి విష్ణునామాన్ని స్మరిస్తే జాతి భేదాలకు స్థానముండదని అన్నమయ్య అభిప్రాయము. లోకంలో ఉన్నది ఒక్కటే కులం. అదే భగవత్కులం. ఈ భగవంతుని కులానికి ఉండవలసిన గుణాలు సత్యం, భూతదయ, ధర్మతత్పరత, పరహితం, హరిభక్తి అని చాటాడు. దీన్నిబట్టి అన్నమయ్య విశాల దృక్పథం వ్యక్తమవుతుంది.

అన్నమయ్య కర్మ సిద్ధాంతం విచిత్రమయింది. కర్మాన్ని సంబోధిస్తూ, 'మన్నింపవమని నేమఱుగు చొచ్చితిమి మామాట ఆలకించమని' వేడుకొన్నాడు. మతిహీనులయిన వారికి సన్మార్గం చూపమని కర్మాన్ని అతడు ప్రార్థించాడు. శ్రీ వేంకటేశుని మాయలచేత దిక్కులు తిరిగిన కర్మ హరిదాసులను గౌరవించుమనే ఆశాభావాన్ని అతడు వ్యక్తంచేశాడు.

మానవుడు నశించడాన్ని గూర్చి వివరిస్తూ, అది శరీరానికి మాత్రంపరిమితమయిందని జీవునికి కాదని అంటూ జీవుడు నిత్యుడని, శరీరాలు జీవుని అధీనాలని ఉద్ఘాటించాడు. జీవుడు అనేక జన్మలు పొందుతూ సుఖదుఃఖాలు కలుగజేస్తాడు కాబట్టి మనది కాని ఆజీవుని మొదలేని ఏని మమకారాలు పెంచుకోవడం మంచిదికాదని అన్నమయ్య అభిప్రాయం.

'భగవత్ సృష్టి అంతా ద్వంద్వాత్మకం, ఏకసూత్రప్రతిపాదితం. ఈ ద్వంద్వభావం లోకంలో అంతటా కనిపిస్తోంది. యజమాని - సేవకుడు, భర్త - భార్య, ఆడ - మగ, తండ్రి - కొడుకు గురువు - శిష్యుడు, భక్తుడు - భగవంతుడు, మంచి-చెడు, వెలుతురు-చీకటి ఈ విధంగా ఈ ద్వంద్వత భావించబడుతోంది. భగవంతుని భావనలో ద్వంద్వంతో విరుద్ధభావ ప్రతిపాదనలేదు. ఈ వైరుధ్యం అంతా మానవుడు కల్పించుకొన్నదే అని అన్నమయ్య నమ్మకం.

జీవితం అన్నది అనుభవాత్మకం కావాలి. ఆ అనుభవం తనదే కావచ్చు. ఇతరులదే కావచ్చు. ఇతరులదైనా తనదిగా చెప్పడంలో కవి రాణిస్తాడని అన్నమయ్య తలంపు. తన తలపును సంకీర్తనల్లో నిజం చేశాడు.

అన్నమయ్య మహాభక్తులకోవకు చెందినప్పటికీ కేవలం స్తోత్రప్రాయమైన భక్తిపాటలు పాడినవాడుకాదు. సంగీతవేత్త అయినప్పటికి నాద ప్రధానమయిన రచనలే సాగించిన వాడుకాదు. మహాకవి అయినప్పటికి కావ్యాలే అల్లినవాడుకాదు. రాశిలో, వాసిలో మిన్న అయిన భావప్రధానమయిన పదరచనలు చేసినవాడు. ఆంధ్రవాఙ్మయచరిత్రలో పదకవితకు ఒక విశిష్టమయిన స్థానాన్ని కల్పించినవాడు.

శ్రీ తిరుమలరామచంద్రగారు -

"పదకవితకేకాక వ్యావహారిక భాషాప్రచారానికికూడ అన్నమయ్య ఆచార్యుడని"[2] తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు -

"అన్నమయ్య వాడిన భాష వినుటకింపయిన పశ్చిమాంధ్రభాష అని, శ్రీనాథుని భాషను అన్నమయ్య 'ఒరవడిగాపెట్టుకొన్నాడని, జనుల జీవితపుటంచులవరకు పోయి అతడు పదాలను వెదకి తెచ్చుకొన్నాడని తనపూర్వ కవులలో ఉన్న అపూర్వమయిన భావాలను, భాషలోని మెలకువలను కూడగట్టుకొని అతడాంధ్ర సారస్వత సరస్సుంగా నిలిచాడని" అన్నమయ్యను ప్రశంసించారు."[3]

ఈ విధంగా ప్రశంసింపబడిన అన్నమయ్య సంకీర్తనాసాహిత్యం సాగరంలాంటిది. ఏటివేటిలో ఈతకొట్టలేని దాననయిన నేను ఈ సంకీర్తనా సాహిత్యం అనే సముద్రంలో స్వేచ్ఛగా విహరించి దాని సౌందర్య గాంభీర్యాలను పరిశీలించడానికి ప్రయత్నించాను. మిత్రులు, సహృదయులు, రచయితలు, వివిధ సాహిత్య సంస్థలు చేయూతనివ్వగా నాశక్త్యనుసారం సంకీర్తనాచార్యుని అధ్యాత్మ సంకీర్తనల్లో ఆత్మనివేదనగూర్చి పరిశోధించాను. ఈ పరిశీలనం పండిత పామరులకు సమానంగా ఆదర పాత్రంకాగలదని ఆశిస్తున్నాను.

ఈ సంకీర్తనల్లో అన్నమయ్య వాడింది ప్రధానంగా అప్పటి పొత్తపినాడు అయిన నేటికడప జిల్లా రాజంపేట తాలూకాలోని మాండలిక భాష. అందువల్ల ఐదువందల ఏండ్లకు పూర్వం అన్నమయ్య వాడిన జాను తెనుగు శబ్దాలన్నింటికీ అర్థనిర్ణయం చేయడానికి వేరొక ప్రత్యేకమయిన ప్రయత్నం అవసరం. ఇంకా ఈ అధ్యాత్మ సంకీర్తనలను పరిశీలించినపుడు ఈ తత్త్వానికి సంబంధించిన అనేక సంకీర్తనలు కనిపిస్తాయి. వాటన్నింటినీ క్రోడీకరించి అన్నమయ్య తాత్త్వికత మీదను భక్తితత్త్వంమీదను పరిశోధన చేయడానికి తరువాతి పరిశోధకులకు ఎంతైనా అవకాశం ఉతి ఉంది.

---

2. సాహితీసుగతుని స్వాగతం.

3. సంవేదన జనవరి 1969.

# ఉపయుక్తగ్రంథ - వ్యాస సూచిక

## ఉపయుక్త గ్రంథాలు:-


1. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి (పరిష్కర్త) — అధ్యాత్మ సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు - సంపుటము -10 తి.తి. దేవస్థాన ప్రచురణ - తిరుపతి -1952.

2. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి (పరిష్కర్త) — అధ్యాత్మ సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు - సంపుటము -11. తి. తి. దేవస్థాన ప్రచురణ - తిరుపతి - 1955

3. ఆనందమూర్తి, వేటూరి — తాళ్ళపాక కవుల పద కవితలు - భాషాప్రయోగ విశేషాలు - మొదటి ముద్రణ. ప్రభాకర ప్రచురణలు, హైదరాబాద్ - 1976

4. ఆనందమూర్తి, వేటూరి — తాళ్ళపాక కవుల కృతులు - వివిధ సాహిత్యప్రక్రియలు - మొదటి ముద్రణ - ప్రభాకర ప్రచురణలు, హైదరాబాద్ - 1974.

5. కొండమాచార్యులు, ముదివర్తి — అమృతసారము, మొదటి ముద్రణ తి. తి. దేవస్థాన ప్రచురణ - 1986

6. గంగప్ప. ఎస్ — తెలుగులో పదకవిత మొదటి ముద్రణ శశీ ప్రచురణలు, గుంటూరు - 1983.

7. చిన్నన్న తాళ్ళపాక — అన్నమాచార్య జీవిత చరిత్ర తి. తి. దే ప్రచురణ - తిరుపతి 1982

8. నారాయణ రెడ్డి. సి. — ఆధునిక కవిత్వం సాంప్రదాయాలు - ప్రయోగాలు.

9. నన్నయ్య — శ్రీమదాంధ్ర మహాభారతము బాల సరస్వతీ బుక్ డిపో, మద్రాసు 1977.

19. శంకరాచార్యులు — శంకర గ్రంథ రత్నావళి.

20. శివప్రసాద్, ముదిగొండ — శ్రీపదార్చన (నవల) — ప్రథమ ముద్రణ — రమేష్ ప్రింటర్స్ — హైదరాబాద్ — 1987.

21. శ్రీనివాసులుశెట్టి. కె — తాళ్ళపాక అన్నమయ్య పాటలు — తి.తి. దేవస్థాన ప్రచురణ — తిరుపతి — 1976.

22. శ్రీనివాసులుశెట్టి. కె (కూర్పు) — అన్నమాచార్యుల సంకీర్తనలు — తి.తి. దేవస్థాన ప్రచురణ — తిరుపతి — 1985.

23. శ్రీనివాసులు శెట్టి. కె — అన్నమాచార్యులు — తి. తి. దేవస్థాన ప్రచురణ — తిరుపతి — 1985.

24. సంగమేశం, ముట్నూరి — అన్నమాచార్య సాహితీకౌముది — మొదటి ముద్రణ — తి.తి. దేవస్థాన ప్రచురణ — తిరుపతి — 1981.

25. సీతాపతిరావు, ఐ.వి — అన్నమాచార్యుల అమృతవర్షిణి — మొదటి ముద్రణ — రమేష్ ప్రింటర్స్ — హైదరాబాద్ — 1987.

## వ్యాసాలు


1. అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి. — అన్నమాచార్యుని కవిత – తి.తి. దేవస్థాన స్వర్ణోత్సవ సంచిక – ఏప్రిల్ – 1984.

2. ఆనందమూర్తి, వేటూరి — సంకీర్తన సాహిత్యము – అన్నమాచార్యులు 579వ అన్నమయ్య – జయంత్యుత్సవ సంచిక – అభినయ ఆర్ట్సు అకాడమి.

3. రామలక్ష్మి ఆరుద్ర. కె — తెలుగుపాట – అన్నమయ్య బాట సప్తగిరి – జనవరి 1982.

4. లీలావతమ్మ. పోన్నా — తెలుగు సాహిత్యంలో పదకవితా వికాసం – స్రవంతి సాహిత్యమాస పత్రిక – మే – 1985.

5. లీలావతమ్మ. పోన్నా — అన్నమయ్య సంకీర్తనల్లో ఆవృత్తి పదాల వరుసలు – నవ్యభారతి సాహిత్య మాసపత్రిక – మార్చి – 1982.

6. వేంకట రాజమన్నార్. పాకాల — సర్వతోముఖ ప్రతిభాశాలి అన్నమయ్య – తి.తి. దేవస్థాన స్వర్ణోత్సవ సంచిక – ఏప్రిల్ – 1984.

7. వేంకట సుబ్రహ్మణ్యం, మైనంపాటి — అన్నమయ్య చిన్నికృష్ణ శతకం – సప్తగిరి – ఏప్రిల్ – 1988.

8. వేంకట సుబ్రహ్మణ్యం, మైనంపాటి — అన్నమయ్య చెన్నకేశవ శతకం – సప్తగిరి – మార్చి – 1984.

9. వేంకట సుబ్రహ్మణ్యం, మైనంపాటి — అన్నమయ్య చెన్నకేశవ శతకం — సప్తగిరి ఏప్రిల్ — 1984.

10. శ్రీనివాస పెరుమాళ్ళు, మొవ్వా — షణ్ముతాలు — తి.తి. దేవస్థాన స్వర్ణోత్సవ సంచిక — ఏప్రిల్ — 1984.

11. సర్వోత్తమ రావు. కె — అన్నమయ్య ఆవేదన — సప్తగిరి — మే — 1986.

12. సర్వోత్తమ రావు. కె — సంకీర్తనలలో సామాన్య మానవుడు — 579వ అన్నమయ్య — జయంత్యుత్సవ సంచిక — అభినయ ఆర్ట్స్ అకాడమీ.